# భవిష్యత్ ప్రజాపాలన

మా వార్త రేపటి భవిష్యత్‌కు నిదర్శనం

తెలుగు దినపత్రిక

bhavishyatprajapalana.in / epaper.bhavishyatprajapalana.in

ASN NEWS

ఎడిటర్ : చిట్ల విజయ్‌కుమార్ రెడ్డి  తెలంగాణ - రంగారెడ్డి  సంపుటి : 01  సంచిక : 35  శుక్రవారం , మార్చి 06 , 2026 ,  పేజీలు - 8 + 8  వెల : 1 /-


## గోదావరి పుష్కరాల కోసం తెలంగాణ

# కేబినెట్ సబ్ కమిటీ

**కమిటీ చైర్మన్‌గా మంత్రి శ్రీధర్ బాబు.. కన్వీనర్‌గా దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి**

**గోదావరి పుష్కరాల నిర్వహణపై 9 మందితో కూడిన కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు**

**2027 జూలై 23 నుంచి ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలు**

**ప్రధాన ఆలయాలు, ఘాట్ల వద్ద శాశ్వత ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ ఆదేశం**

**కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు, ప్యాకేజీ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న ప్రభుత్వం**

**హైదరాబాద్,మార్చి5**

తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా జరగనున్న గోదావరి పుష్కరాలకు (2027) ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు ప్రారంభించింది. 'దక్షిణ కుంభమేళా'గా పిలిచే ఈ



మహా క్రతువు నిర్వహణ, ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది మంది సభ్యులతో కూడిన కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చైర్మన్‌గా వ్యవహరిస్తారు.కమిటీ సభ్యులుగా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడమిగతా2లో...



## రెండు రాజ్యసభ స్థానాలకు

# కాంగ్రెస్ నామినేషన్

**అభిషేక్ సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి నామినేషన్ పత్రాల దాఖలు**

సీఎం రేవంత్ రెడ్డికి సన్నిహితుడైన నరేందర్ రెడ్డికి దక్కిన అవకాశం

అసెంబ్లీలో కాంగ్రెస్‌కు పూర్తి బలం.. ఏకగ్రీవ ఎన్నిక లాంఛనమే

ఈ నెల 16న ఎన్నికలు.. నామినేషన్లకు నేడే చివరి రోజు



**హైదరాబాద్,మార్చి5**

తెలంగాణ నుంచి ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ, సీఎం రేవంత్ రెడ్డి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఇవాళ నామినేషన్లు దాఖలు చేశారు. శాసనసభా వ్యవహారాల మంత్రి డి. శ్రీధర్ బాబు నాయకత్వంలో వీరు తెలంగాణ అసెంబ్లీలో రిటర్నింగ్ అధికారి ఉపేందర్ రెడ్డికి తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలు హాజరయ్యారు.మిగతాది 2లో...



# ముగిసిన నితీశ్ శకం

**రాజ్యసభకు నామినేషన్ వేసిన నితీశ్ కుమార్**

**బీహార్ సీఎం పదవిని చేపట్టబోతున్న బీజేపీ!**

**సీఎం రేసులో సామ్రాట్ , నిత్యానంద , దిలీప్ జైశ్వాల్**

**పాట్నా :**

బీహార్ రాజకీయాల్లో సుదీర్ఘ కాలం పాటు ముఖ్యమంత్రిగా చక్రం తిప్పిన నితీశ్ కుమార్, రాష్ట్ర రాజకీయాల నుంచి తప్పుకుని జాతీయ రాజకీయాల వైపు అడుగులు వేయడం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేసిన నేపథ్యంలో ఆయన త్వరలోనే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయనున్నారు. మిగతా2లో...

# తెలంగాణలో భానుడి భగభగ...

**హైదరాబాద్,మార్చి5**

తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. భానుడి భగభగతో పగటిపూట ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. మార్చి మొదటి వారంలోనే ఎండలు తీవ్రస్థాయికి చేరుకుంటున్నాయి. గురువారం ములుగు జిల్లా మంగపేటలోమిగతా2లో...



**ములుగులో 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు**

**పెరుగుతున్న పగటిపూట ఉష్ణోగ్రతలు**

**ఆదిలాబాద్, ఖమ్మం, జగిత్యాలలో అత్యధిక ఉష్ణోగ్రతలు**

**వృద్ధులు, పిల్లలు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచన**

# మూసీ పేరుతో దోపిడీ

**బీఆర్ఎస్ హయాంలో ఐదున్నర కిలోమీటర్ల పొడవున సుందరీకరణ పనులు చేశామన్న కేటీఆర్**

**ప్రజల ఆస్తులకు నష్టం చేయకుండా అభివృద్ధి చేయవచ్చని నిరూపించామన్న కేటీఆర్**

**సుందరీకరణ పనులు తమకు అప్పగిస్తే రూ.16 వేల కోట్లకే చేసి చూపిస్తామని సవాల్**

**హైదరాబాద్,మార్చి5 :**

విధ్వంసం చేయకుండా, ఎవరి ఇళ్లు కూల్చకుండా కూడా అభివృద్ధి, సుందరీకరణ పనులు చేయవచ్చని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మిగతా2లో...



# తెలుగు రాష్ట్రాల్లో టెన్త్ పరీక్షలకు రెడీ

**తెలంగాణలో 14 నుంచి, ఎపిలో 16 నుంచి పరీక్షలు**

**వాట్సాప్ ద్వారా హాల్‌టిక్కెట్లు డౌన్‌లోడ్‌కు అవకాశం**

**హైదరాబాద్,మార్చి5 :**

తెలుగు రాష్ట్రాల్లో పదో తరగతి పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు విడుదలయ్యాయి. తెలంగాణలో మార్చి14 నుంచి.. ఏపీలో16 నుంచి టెన్త్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఈ పరీక్షలకు ఇంకా కొన్ని రోజులు మాత్రమే గడువు ఉంది. దీంతో ఆయా రాష్ట్రాల ఎస్-ఎస్‌సీ బోర్డులు మిగతా2లో...



# చర్చలు, దౌత్యంతోనే సమస్యలకు పరిష్కారం


**ఫిన్లాండ్ అధ్యక్షుడు స్టబ్‌తో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు**

**ఉగ్రవాద నిర్మూలనే ఇరువురి ఉమ్మడి లక్ష్యం అని ప్రకటన**

**వలసలు, మొబిలిటీపై భారత్, ఫిన్లాండ్ కీలక ఒప్పందం**

**విద్యా రంగంలో పరస్పర సహకారానికి నిర్ణయం**

ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో భారత్ మరోసారి శాంతి మంత్రం జపించింది. కేవలం సైనిక చర్యలతో ఏ సమస్యా పరిష్కారం కాదని, చర్చలు, దౌత్యమే సరైన మార్గమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. గురువారం నాడు ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్‌తో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. అనంతరం ఇరువురు నేతలు సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు.మిగతా2లో...



## కుటుంబ నియంత్రణ నుంచి

# జనాభా పెరుగదల లక్ష్యం

**దేశంలో తగ్గుతున్న ఫర్టిలిటీ రేటు**

**రాష్ట్రంలో ఏటా 6.70 లక్షల జననాలు నమోదు**

**2047 నాటికి జనాభాలో 23 శాతం మంది వృద్ధులు**


**ఫెర్టిలిటీ సమస్యలతో బాధపడేవారికి ప్రభుత్వం ప్రోత్సాహం**

**పాపులేషన్ పాలసీపై చర్చ జరగాలి**

**అసెంబ్లీలో డ్రాఫ్ట్ ప్రవేశ పెట్టిన సిఎం చంద్రబాబు**

**అమరావతి,మార్చి5 :**

జపాన్, దక్షిణ కొరియా, ఇటలీ లాంటి దేశాల్లో ఫెర్టిలిటీ రేట్ తగ్గుతోందని.. భారత్‌తో పాటు ఏపీ లాంటి రాష్ట్రాల్లోనూ ఈ తరహా పరిస్థితే నెలకొందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో టోటల్ ఫెర్టిలిటీ రేట్ 1.5గా ఉందని.. 1993లో ఇది 3.0గా నమోదైందని సీఎం వివరించారు. టీఎఫ్ఆర్ వేగంగా తగ్గితే పని చేసే వయస్సులో ఉన్నవారి సంఖ్య గణనీయంగా తగ్గి, ఆర్థిక వృద్ధి మందగిస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వం జోక్యం చేసుకోకపోతే ఆర్థిక వ్యవస్థకు నష్టం మిగతా2లో...



# ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ

**కడియం విచారణ పూర్తి...**

**దానం విచారణ 7కు వాయిదా**



**హైదరాబాద్,మార్చి5 :**

పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ కొనసాగుతోంది. గురువారం కడియం శ్రీహరిని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారించారు. కొన్ని గంటలపాటు సాగిన ఈ విచారణ ముగిసింది. మిగతా2లో...

# తెలంగాణలో భానుడి భగభగ...

**(మొదటి పేజి తరువాయి)**

అత్యధికంగా 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఆదిలాబాద్, ఖమ్మం, జగిత్యాలలో 38.9 డిగ్రీలు, మంచిర్యాలలో 38.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. వృద్ధులు, పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ములుగు, ఆదిలాబాద్, జగిత్యాల, ఖమ్మం, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, కుమురంభీమ్, నాగర్ కర్నూలు, నిజామాబాద్ తదితర జిల్లాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్, సిద్దిపేట తదితర జిల్లాల్లో 37 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

# ముగిసిన నితీశ్ శకం



**(మొదటి పేజి తరువాయి)**

ఈ నేపథ్యంలో, బీహార్ తదుపరి ముఖ్యమంత్రి ఎవరనే చర్చ పెద్ద ఎత్తున జరుగుతోంది.

ప్రస్తుత అంచనాల ప్రకారం, కొత్త ప్రభుత్వంలో బీజేపీ ముఖ్యమంత్రి పదవిని దక్కించుకోనుంది. ఈ రేసులో ప్రధానంగా ముగ్గురు నేతల పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. వారు ఎవరంటే...?

సామ్రాట్ చౌదరి: ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రిగా ఉన్న సామ్రాట్ చౌదరి సీఎం రేసులో అందరికంటే ముందున్నారు. ఓబీసీ (కుష్వాహా) సామాజికవర్గానికి చెందిన ఆయనకు పార్టీలో, ప్రభుత్వంలో పట్టు ఉండటం ప్లస్ పాయింట్.నిత్యానంద రాయ్: కేంద్ర మంత్రిగా ఉన్న నిత్యానంద రాయ్ పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. యాదవ సామాజికవర్గానికి చెందిన ఈయనను సీఎంగా చేయడం ద్వారా, ఆర్జేడీ (తేజస్వి యాదవ్) ఓటు బ్యాంకుకు గండి కొట్టాలని బీజేపీ భావిస్తోంది. అమిత్ షాతో నిత్యానంద రాయ్ కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి.దిలీప్ జైశ్వాల్: బీహార్ మంత్రి దిలీప్ జైశ్వాల్ పేరు కూడా పరిశీలనలో ఉంది. వైశ్య సామాజికవర్గానికి చెందిన ఈయనకు పార్టీ అధిష్ఠానం వద్ద మంచి గుర్తింపు ఉంది.

# తెలుగు రాష్ట్రాల్లో టెన్త్ పరీక్షలకు రెడీ

**(మొదటి పేజి తరువాయి)**

పరీక్షల హాల్‌టికెట్లను గురువారం విడుదల చేశాయి. వివిధ విభాగాలకు చెందిన విద్యార్థుల హాల్ టికెట్లను వెబ్‌సైట్‌లలో వేర్వేరుగా అందుబాటులో అధికారులు ఉంచారు. తెలంగాణలో విద్యార్థులు తమ హాల్‌టికెట్లను బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ అధికారిక వెబ్‌సైట్ , ఏపీ విద్యార్థులు వాట్సాప్‌లో హాల్ టికెట్లు పొందవచ్చు. ఇక ఏపీ విద్యార్థులు మనమిత్ర (వాట్సాప్ నంబర్ 9552300009) లేదా లీప్ యాప్ ద్వారా.. అలాగే తెలంగాణ విద్యార్థులు వాట్సప్ నంబర్ (8096958096) ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అలా కుదరకుంటే.. సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల వద్ద నుంచి కూడా ఈ పరీక్ష హాల్ టికెట్లను విద్యార్థులు పొందవచ్చు. తెలంగాణ అభ్యర్థులు 8096958096 వాట్సప్ నంబర్‌కు హాయ్ అని సందేశం చేయగానే మీ ఫోన్‌కి వెల్‌కమ్‌టూ మీ సేవ అని వస్తుంది. చాట్‌లో టైప్ చేసి మెసేజ్ చేయండి. మీ మొబైల్‌కు ఒక లింక్ వస్తుంది. ఆ లింక్‌ను ఓపెన్ చేసి జిల్లా, పాఠశాల పేరును ఎంచుకోండి.

విద్యార్థి పేరు, పుట్టిన తేదీ నమోదు చేస్తే హాల్‌టికెట్ మీ ఫోన్‌లోనే వస్తుంది. ఈ హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసి భద్రపరుచుకోండి. ఏపీలో వాట్సప్‌లో డౌన్‌లోడ్ ఇలా.. మీ ఫోన్‌లో 552300009 నంబర్‌కు హాయ్ అని మెసేజ్ పంపాలి. సర్వీస్ సెలక్షన్ అనే ఆప్షన్ వస్తుంది. ఎడ్యుకేషన్ సర్వీసెస్‌ను ఎంచుకోండి.అక్కడ ఎస్ఎస్సీ హాల్‌టికెట్ అనే ఆప్షన్‌ను సెలక్ట్ చేసుకోవాలి. అప్లికేషన్ నంబర్/ చైల్డ్ ఐడీతోపాటు పుట్టిన తేదీ వివరాలను ఎంటర్ చేయాలి. రెగ్యులర్/ప్రైవేట్/ ఓఎస్ఎస్-సీ రెగ్యులర్/ఒకేషనల్‌లలో మీకు సంబంధించిన కేటగిరీని ఎంచుకొని కన్‌ఫర్మ్ చేయాలి. ఆ తర్వాత కొన్ని నిమిషాలకు హాల్‌టికెట్ మీ వాట్సప్ నంబర్‌కే వస్తుంది. ఈ హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసి భద్రపరుచుకోవాలని సూచించారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ

**(మొదటి పేజి తరువాయి)**

మరో ఎమ్మెల్యే దానం నాగేందర్ విచారణ పూర్తి కాలేదు. ఆయన విచారణను శనివారానికి అంటే.. మార్చి 7వ తేదీకి వాయిదా వేశారు. ఈ కేసులో శనివారం మధ్యాహ్నం 2.30 గంటలకు విచారణకు హాజరు కావాలని ఇరు వర్గాలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ రావు సూచించారు. దీంతో ఈ పిటిషన్లను స్పీకర్ శనివారం విచారించనున్నారు. పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొన్న పలువురి ఎమ్మెల్యేల విచారణ ఇప్పటికే పూర్తయింది. వారందరికి స్పీకర్ గడ్డం ప్రసాద్ క్లీన్ చీట్ ఇచ్చిన విషయం విదితమే. ఈ కేసులో ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను విచారించాల్సి ఉంది. ఆయన విచారణ కూడా పూర్తయితే.. ఈ ఫిరాయింపుల వ్యవహారం ఒక కొలిక్కి వస్తుంది.

# లిక్కర్ కేసు కొట్టేయడంతో స్వామికి మొక్కు

### తిరుమలకు కాలినడకన చేరుకున్న కవిత

### త్వరలోనే రాజకీయ పార్టీ ఏర్పాటు

### తెలంగాణ ఫస్ట్ నినాదంతో ముందుకు వెళతామని ప్రకటన

**తిరుపతి,మార్చి5:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తిరుమలకు కాలినడకన వెళ్లి శ్రీవారిని దర్శనం చేసుకునేందుకు తిరుపతి చేరుకున్నారు. తిరుపతిలోని అలిపిరి వద్ద నుంచి కాలినడకన తిరుమల బయల్దేరిన ఆమె.. ముందుగా మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.. గత నాలుగేళ్లుగా చేయని తప్పుకు తాను మానసిక వేదన అనుభవించానని కవిత తెలిపారు. అయితే దేవుడి దయతో తనపై ఉన్న కేసును కోర్టు పూర్తిగా కొట్టివేసిందని చెప్పారు. ఆ కేసు నుంచి విముక్తి లభిస్తే కాలినడకన తిరుమలకు వచ్చి స్వామివారిని దర్శించుకుంటానని మొక్కుకున్నానని, ఆ మొక్కును తీర్చుకోవడానికి ఇప్పుడు తిరుమలకు వచ్చానని వెల్లడించారు. అదే సమయంలో తెలంగాణ రాజకీయాల్లో కీలక ప్రకటన చేశారు. మరో రెండు నెలల్లో తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఈ పార్టీని స్థాపించనున్నట్లు చెప్పారు. కుల, మత, వర్గ భేదాలు లేకుండా ప్రజలకు సేవ చేసే పార్టీగా దీనిని తీర్చిదిద్దుతామని కవిత తెలిపారు. తెలంగాణ ఫస్ట్ అనే నినాదంతో ప్రజల సమస్యలను మైక్రో లెవెల్‌లో పరిష్కరించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పాత్రను బీఆర్ఎస్ సరిగా నిర్వహించలేకపోయాయని ఆమె విమర్శించారు. మరోవైపు.. ఆంధ్రప్రదేశ్ ప్రజలపై తమకు ఎలాంటి ద్వేషం లేదని, రాజకీయ ఆధిపత్యాన్ని మాత్రమే వ్యతిరేకించామని కవిత స్పష్టం చేశారు. అలాగే హైడ్రా చర్యలపై కూడా ఆమె విమర్శలు గుప్పించారు. హైడ్రా పేదలను ఇబ్బంది పెట్టి పెద్దల కోసం పనిచేస్తోందని ఆరోపించారు. తాను ఎప్పుడూ పేదల పక్షాన నిలబడి పోరాడతానని కవిత అన్నారు. అలాగే తనకు న్యాయం చేసిన న్యాయవ్యవస్థకు కృతజ్ఞతలు తెలిపారు.



---

# చర్చలు, దౌత్యంతోనే సమస్యలకు పరిష్కారం

**(మొదటి పేజి తరువాయి)**

ఈ సందర్భంగా పశ్చిమాసియా, ఉక్రెయిన్‌లలో నెలకొన్న ఘర్షణలను ముగించేందుకు జరిగే ప్రతి ప్రయత్నానికి భారత్ మద్దతు ఇస్తుందని మోదీ హామీ ఇచ్చారు. చట్టం, న్యాయం, ప్రజాస్వామ్య విలువలపై భారత్, ఫిన్లాండ్‌లకు ఒకే రకమైన అభిప్రాయం ఉందని ఆయన తెలిపారు.

ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు అత్యవసరమని ఇరువురు నేతలు ఏకాభిప్రాయానికి వచ్చారు. ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లోనూ నిర్మూలించడమే తమ ఉమ్మడి లక్ష్యమని మోదీ పేర్కొన్నారు. ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ 'ఐరన్‌మ్యాన్ ట్రయాథ్లాన్' పూర్తి చేయడాన్ని ప్రస్తావిస్తూ మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "మీరు ఐరన్‌మ్యాన్ ట్రయాథ్లాన్ పూర్తి చేశారు.. మీలాంటి శక్తివంతమైన నాయకత్వంతో భారత్, ఫిన్లాండ్ కూడా ఇన్నోవేషన్, డిజిటల్, సస్టైనబిలిటీ అనే కొత్త 'ట్రయాథ్లాన్'ను సాధిస్తాయని నాకు నమ్మకం ఉంది" అని మోదీ చమత్కరించారు. **కొత్త శకంలో భారత్-యూరప్ బంధం**

ప్రస్తుతం ప్రపంచం అస్థిరత, అనిశ్చితి మధ్య ఉందని, ఉక్రెయిన్ నుంచి పశ్చిమాసియా వరకు అనేక ప్రాంతాల్లో ఘర్షణలు కొనసాగుతున్నాయని మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రపంచంలోని రెండు పెద్ద దౌత్య శక్తులైన భారత్, యూరప్ మధ్య సంబంధాలు స్వర్ణయుగంలోకి ప్రవేశిస్తున్నాయని ఆయన అభివర్ణించారు. 2026 ప్రారంభంలో కుదిరిన చారిత్రాత్మక 'ఇండియా-యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం' గురించి ప్రధాని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ ఒప్పందం ద్వారా భారత్, ఫిన్లాండ్ మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతిక సహకారం మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**కీలక ఒప్పందాలపై సంతకాలు**

ఇరు దేశాల మధ్య ఆవిష్కరణల వ్యవస్థను అనుసంధానించేందుకు సమగ్ర 'మైగ్రేషన్ అండ్ మొబిలిటీ' (వలసలు మరియు రాకపోకల) ఒప్పందంపై సంతకాలు చేసినట్లు ప్రధాని ప్రకటించారు. భారతీయ విద్యార్థులకు, ప్రతిభావంతులకు ఫిన్లాండ్ ఇప్పుడు ఒక ప్రాధాన్య గమ్యస్థానంగా మారుతోందన్నారు. ఈ ఒప్పందం వల్ల ఇరు దేశాల మధ్య పరిశోధనలు, స్టార్టప్ సహకారం మరింత బలపడుతుందని తెలిపారు. విద్యా రంగంలో ఫిన్లాండ్ ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడిన మోదీ.. ఉపాధ్యాయ శిక్షణ, స్కూల్-టు-స్కూల్ భాగస్వామ్యం, భవిష్యత్ విద్యా విధానాలపై సహకారాన్ని విస్తరించుకోవడానికి అంగీకరించినట్లు వెల్లడించారు. నార్డిక్ ప్రాంతంలో ఫిన్లాండ్ భారత్‌కు ముఖ్యమైన భాగస్వామి అని, ఆర్కిటిక్, ధృవ ప్రాంతాల పరిశోధనల్లోనూ తమ సహకారం కొనసాగుతుందని మోదీ స్పష్టం చేశారు.

# రెండు రాజ్యసభ స్థానాలకు కాంగ్రెస్ నామినేషన్

**(మొదటి పేజి తరువాయి)**

అంతకుముందు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ఈ ఇద్దరి పేర్లను అధికారికంగా ప్రకటించింది. జాతీయ స్థాయిలో పార్టీకి న్యాయపరమైన అంశాల్లో కీలకంగా వ్యవహరిస్తున్న సుప్రీంకోర్టు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీకి కాంగ్రెస్ అధిష్ఠానం మరోసారి అవకాశం కల్పించింది. ఆయన వాగ్ధాటి, పార్లమెంటులో చురుకైన పాత్ర పార్టీకి ఆస్తిగా భావిస్తోంది. ఇక, రెండో అభ్యర్థిగా పలువురు సీనియర్ నేతల పేర్లు ప్రచారంలో ఉన్నప్పటికీ, అధిష్ఠానం మాత్రం సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు, ఆయన సలహాదారుగా ఉన్న వేం నరేందర్ రెడ్డి వైపు మొగ్గు చూపింది.

ప్రస్తుతం సిట్టింగ్ సభ్యులుగా ఉన్న అభిషేక్ మను సింఘ్వీ, కేఆర్ సురేశ్ రెడ్డిల పదవీకాలం ఏప్రిల్ 9తో ముగియనుండటంతో ఈ ఎన్నికలు అనివార్యమయ్యాయి. 2024లో కాంగ్రెస్‌లో చేరిన కె. కేశవరావు రాజీనామాతో ఖాళీ అయిన స్థానానికి సింఘ్వీ ఎన్నికైన విషయం తెలిసిందే. ఇక, కేఆర్ సురేశ్ రెడ్డి ప్రస్తుతం బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేతగా ఉన్నారు.

ఈ నెల 16న రాజ్యసభ ఎన్నికల పోలింగ్ జరగనుండగా, నామినేషన్ల దాఖలుకు ఇవాళే చివరి రోజు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపకపోవడంతో కాంగ్రెస్ అభ్యర్థులు ఇద్దరూ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. 119 మంది సభ్యులున్న తెలంగాణ అసెంబ్లీలో రెండు స్థానాలను గెలుచుకోవడానికి అవసరమైన సంఖ్యాబలం అధికార కాంగ్రెస్ పార్టీకి ఉంది. కాంగ్రెస్‌కు 66 మంది ఎమ్మెల్యేలు ఉండగా, మిత్రపక్షం సీపీఐకి ఒక సభ్యుడు ఉన్నారు. కాంగ్రెస్‌కు మిత్రపక్షంగా భావించే ఎంఐఎంకు ఏడుగురు ఎమ్మెల్యేలు ఉన్నారు. మరోవైపు బీఆర్ఎస్‌కు అధికారికంగా 37 మంది సభ్యులు ఉన్నప్పటికీ, వారిలో దాదాపు 10 మంది 2024లోనే కాంగ్రెస్‌కు మద్దతు పలికారు. బీజేపీకి 8 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ సంఖ్యాబలం దృష్ట్యా కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు లాంఛనప్రాయమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# గోదావరి పుష్కరాల కోసం తెలంగాణ కేబినెట్ సబ్ కమిటీ

**(మొదటి పేజి తరువాయి)**

, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పి.సుదర్శన్ రెడ్డిలను నియమించారు. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి ఈ కమిటీకి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. అవసరాన్ని బట్టి గోదావరి తీర ప్రాంతాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ప్రత్యేక ఆహ్వానితులుగా సమావేశాలకు పిలవనున్నారు. త్వరలోనే కమిటీ సమావేశమై సిఫార్సులను అందజేయనుంది.

2027 జూలై 23న గోదావరి పుష్కరాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈసారి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ కోరాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో సుమారు 560 కిలోమీటర్ల మేర గోదావరి ప్రవహిస్తుండటంతో దాదాపు 74 ఘాట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఉన్నాయి. ముఖ్యంగా బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలం ఆలయాల వద్ద రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో అక్కడ ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం సూచించారు.

పుష్కరాల ఏర్పాట్లు తాత్కాలికంగా కాకుండా, శాశ్వత ప్రాతిపదికన ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ఆలయాల అభివృద్ధి, పర్మనెంట్ పుష్కర ఘాట్లు, రోడ్లు, వసతి సముదాయాలు నిర్మించాలని ఆదేశించారు. రోజుకు రెండు లక్షల మంది భక్తులు వచ్చినా ఇబ్బంది లేకుండా ట్రాఫిక్, పార్కింగ్, మంచినీటి సౌకర్యాలు కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# మూసీ పేరుతో కాంగ్రెస్ దోపిడీ

**(మొదటి పేజి తరువాయి)**

. బీఆర్ఎస్ పాలనలో వికాసం, కాంగ్రెస్ పాలనలో విధ్వంసం కొనసాగుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క ఇటుకను పేర్చనోడికి కూల్చే హక్కులేదని మండిపడ్డారు. నాగోల్ మూసీ పరీవాహక ప్రాంతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సుందరీకరణ పనులను గురువారం బీఆర్ఎస్ నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నాడు మూసీలోని మురుగు నీరుని శుద్ధి చేయాలని బీఆర్ఎస్ ముందుకెళ్లింది. దేశంలోనే అతిపెద్దది అయిన నాగోల్ ఎస్టీపీని రూ. 4వేలకోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాం. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇండ్లు కూల్చకండా, భూములు కోల్పోకుండా మూసీని అభివృద్ధి చేశామన్నారు. 2023 డిసెంబర్ వరకు 85 శాతం ఎస్టీపీ నిర్మాణం పూర్తయింది. 15 బ్రిడ్జీలు కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసింది. మిగతా పెండింగ్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. బంగారుపల్లెంలో పెట్టి కేసీఆర్ తెలంగాణను అప్పగించారు. కాంగ్రెస్ స్వార్థం కోసం రూ. 16 వేల కోట్ల అయ్యే ప్రాజెక్ట్ వ్యయం పది రెట్లు పెంచి 1.50లక్షల కోట్ల భారీ స్కాంకు తెరతీశారని



ఆరోపించారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకం సృష్టిస్తున్నది. రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి ఇల్లు ఎఫ్‌టీఎల్ జోన్‌లో ఉంది అది కూలగొట్టే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. ప్రజలను రోడ్డున పడేసి ఏం సాధిస్తారన్నారు. సీఎం రేవంత్, మంత్రులు ఇలా అందరి ఇళ్లు బఫర్ జోన్‌లో ఉన్నాయి. మహబూబ్‌నగర్‌లో దివ్యాంగులు ఇళ్లు కూల్చారు.

ఖమ్మంలో పేదల గుడిసెలను బుల్డోజర్లతో నేలమట్టం చేశారు. ఇవన్నీ రాహుల్ గాంధీకి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలను బయపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్‌కు రూ.16 వేల కోట్లతో మూసీని సుందరీకరించడం చేతకాకపోతే మేము చేసి చూపిస్తామని సవాల్ విసిరారు. రాష్ట్రంలో హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు హద్దే లేదని కేటీఆర్ విమర్శించారు. పేదల ఇళ్లు కూల్చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.1.50 లక్షల కోట్లతో మూసీ సుందరీకరణ పనులు చేస్తామని సీఎం రేవంత్ చెబుతున్నారు. రూ.16వేల కోట్లతోనే ఆ పనులను చేయొచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించింది హామీల అమలు కోసమేనని గుర్తు చేశారు. రెండున్నరేళ్లలో ఒక్క ఇల్లు నిర్మించినట్లు చూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకొంటా. మూసీ సుందరీకరణ పనుల బాధ్యత మాకు అప్పగిస్తే రూ.16వేల కోట్లకే చేసి చూపిస్తాం. ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా అభివృద్ధి చేస్తాం అని కేటీఆర్ అన్నారు. కెటిఆర్ వెంట మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎల్‌బి నగర్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి తదితరులు ఉన్నారు.

# కుటుంబ నియంత్రణ నుంచి జనాభా పెరుగదల లక్ష్యం

**(మొదటి పేజి తరువాయి)**

వాటిల్లే అవకాశం ఉందని చెప్పారు. ఏపీ శాసనసభలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఏపీకి అత్యంత కీలకమైన పాలసీని శాసనసభలో ప్రకటించారు. ఇప్పటి వరకు ఫ్యామిలీ ప్లానింగ్‌కు ప్రాధాన్యం ఇచ్చామని.. ఇకపై పాపులేషన్ కేర్ వైపు దృష్టి సారించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం డ్రాఫ్ట్ పాలసీని శాసనసభలో ప్రవేశపెట్టి ప్రజల ముందు ఉంచుతున్నామని వివరించారు. దీనిపై నెలరోజుల పాటు విస్తృత చర్చ జరగాలని కోరుతున్నామని సీఎం తెలిపారు. 2023 లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఏటా 6.70 లక్షల జననాలు నమోదవుతున్నాయని తెలిపారు. ఇలాగే కొనసాగితే 2047 నాటికి జనాభాలో 23 శాతం మంది వృద్ధులు ఉంటారని అన్నారు. మహిళల లేబర్ ఫోర్సు పార్టిసిపేషన్ రేట్ ప్రస్తుతం 31 శాతంగానే ఉంటుందని.. ఇది 59 శాతానికి చేరితే రాష్ట్ర జీఎస్‌డీపీ 15 శాతం పెరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. పాపులేషన్ మేనేజ్‌మెంట్ కోసం ఐదు అంచెల లైఫ్ సైకిల్ విధానాన్ని అమలు చేయాల్సి ఉందన్నారు. మాతృత్వం, శక్తి, క్షేమం, నైపుణ్యం, సంజీవని లాంటివి ఐదు పిల్లర్లుగా పనిచేస్తాయన్నారు. మహిళల గర్భధారణ నుంచి వృద్ధాప్యం వరకు ప్రతి దశలో ప్రభుత్వం సహకారం అందిస్తోందన్నారు. పిల్లలు లేక ఫెర్టిలిటీ సమస్యలతో బాధపడేవారిని ప్రభుత్వం ఆదుకుంటుందని.. మాతృత్వ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటు చేసి, సబ్సిడీపై పీపీపీ మోడల్‌లో ఐవీఎఫ్(ఎ÷ఎఈ) సేవలు అందించాలని యోచిస్తున్నామని అన్నారు. సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించడం ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. ప్రస్తుతం 8.8 శాతంగా ఉన్న టీనేజి గర్భధారణలను 3 శాతం కంటే తక్కువకు తగ్గించే చర్యలు చేపడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. 10 మంది చిన్నారులు ఉన్న చోట చైల్డ్ కేర్ సెంటర్లు, పింక్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నట్లు సీఎం తెలిపారు. మహిళల రక్షణ కోసం షీ క్యాబ్స్ అందుబాటులోకి తీసుకురావాలని యోచిస్తున్నామన్నారు. విశాఖపట్నంలో రూ.172 కోట్లతో వర్కింగ్ ఉమెన్ హాస్టల్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. మహిళా ఉద్యోగులు ఎక్కువగా పనిచేసే ప్రాంతాల్లో కొత్త వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. మూడో సంతానం, ఆపై జననాలకు తల్లులకు 12 నెలల పేరెంటల్ లీవ్, తండ్రులకు 2 నెలల పెటర్నల్ లీవ్ ఇవ్వాలని ఆలోచిస్తున్నామని అన్నారు. త్వరలో 'తల్లిదండ్రుల సమాన బాధ్యత' పేరుతో కుటుంబ బాధ్యతలు పంచుకోవడంపై అవగాహన క్యాంపెయిన్ నిర్వహిస్తామని సీఎం తెలిపారు. 2047 నాటికి ఏపీలో వృద్ధుల జనాభా 23 శాతం ఉంటుందని అంచనా వేస్తూ, ప్రతి జిల్లాలో వృద్ధుల సంరక్షణకు ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు సీఎం. 175 సీహెచ్‌సీలలో రెండు వారాలకు ఒకసారి ప్రత్యేక క్లినిక్ నిర్వహిస్తామని తెలిపారు. సిల్వర్ స్కిల్స్ రిజిస్ట్రీ ద్వారా 50,000 రిటైర్డ్ ప్రొఫెషనల్స్‌ను మెంటరింగ్‌లో భాగం చేస్తామన్నారు. రిటైర్మెంట్‌కు ముందే ఉద్యోగులకు 15 రోజుల వెల్‌నెస్ లీవ్, రూ.50,000 ఆరోగ్య నిధి అందిస్తామని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# రాజ్యసభ అభ్యర్థులుగా అభిషేక్ మనుసింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి నామినేషన్ దాఖలు




**హైదరాబాద్ :** రాష్ట్రం నుంచి రాజ్యసభ అభ్యర్థులుగా అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు నేతృత్వంలో అసెంబ్లీ ప్రాంగణానికి చేరుకున్న మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి ఎన్నికల అధికారి ఉపేందర్‌రెడ్డికి నామపత్రాలు అందించారు. నామినేషన్ వేస్తున్న అభ్యర్థులకు మద్దతుగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు పెద్ద ఎత్తున అసెంబ్లీ ప్రాంగణానికి చేరుకున్నారు. రాష్ట్రంలో ఖాళీ అయిన రెండు స్థానాలకు కాంగ్రెస్ అధిష్ఠానం మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డికి అవకాశం కల్పించింది.16 మంది ప్రయత్నం : రాష్ట్రం నుంచి ఖాళీ అయిన రెండు రాజ్యసభ స్థానాల భర్తీ కోసం కాంగ్రెస్ పార్టీ సుదీర్ఘ కసరత్తు చేసింది. భారీ సంఖ్య లో ఆశావహులు రంగంలోకి దిగడంతో వారి వివరాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేసిన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఏఐసీసీకి నివేదించారు. ఆశావహుల రాజకీయ ప్రస్థానం, పార్టీ పట్ల విధేయత చేసిన సేవలు, సామాజిక సమీకరణ తదితర అంశాలను అధిష్ఠానానికి ఇచ్చిన నివేదికలో పొందుపరచినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మొత్తం 16 మంది వివిధ సామాజిక వర్గాలకు చెందిన నాయకులు రాజ్యసభ స్థానాల కోసం ప్రయత్నించారు. రెడ్డి, బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన సీనియర్ నేతలు తమ వంతు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. సీనియర్ నాయకుడు వి.హనుమంతరావు, మాజీ మంత్రి చిన్నారెడ్డి వంటి నేతలు నేరుగా అధిష్ఠానాన్ని కలిసి తమకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అయితే చివరికి అధిష్ఠానం నిర్ణయంలో రెండు ప్రధాన ప్రమాణాలు ప్రాధాన్యతలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. జాతీయ, రాష్ట్ర అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముందుకెళ్లినట్లు సమాచారం.తెలంగాణ రాజ్యసభ అభ్యర్థులుగా సింఘ్వీ, వేం నరేంద్రరెడ్డిదాదాపు అరగంటపాటు చర్చలు : జాతీయ స్థాయిలో పార్లమెంటులో బలమైన వాదనలు వినిపించే నేత అవసరమని భావించిన అధిష్ఠానం ఏఐసీసీ కోటా కింద అభిషేక్ మను సింఘ్వీని తిరిగి రాజ్యసభకు పంపాలని నిర్ణయించింది. న్యాయవాది, రాజ్యాంగ నిపుణుడిగా ఆయనకు ఉన్న అనుభవం దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇక రెండో స్థానాన్ని రాష్ట్ర నాయకత్వానికి వదిలేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయాన్ని తెలుసుకుని తుది నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ నెల రెండో తేదీన వికారాబాద్ పర్యటనకు వచ్చిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్?లతో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ దాదాపు అరగంటపాటు చర్చలు జరిపారు. అప్పుడే అభ్యర్థుల ఆ చర్చల్లో వేం నరేంద్ర రెడ్డి పేరు బలంగా వినిపించింది. తరువాత నిన్న మరోసారి ఫోన్ ద్వారా రాష్ట్ర ఇంఛార్జి మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లతో కేసీ వేణుగోపాల్ అభిప్రాయాలు సేకరించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వేం నరేంద్ర రెడ్డి అభ్యర్థిత్వంపై ఎలాంటి అభ్యంతరాలు లేవని స్పష్టత వచ్చిన తర్వాతే తుది నిర్ణయం తీసుకున్నారు.ఆయన పాత్ర వెలకట్టలేనిదని : సీఎం రేవంత్ రెడ్డితో కలిసి 2017లో కాంగ్రెస్ పార్టీలో చేరిన వేం నరేంద్ర రెడ్డి అంచెలంచెలుగా ఎదుగుతూ రాష్ట్ర రాజకీయాల్లో కీలక స్థానాన్ని సంపాదించుకున్నారు. పార్లమెంటు ఎన్నికలు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉపఎన్నిక జూబ్లీహిల్స్ ఉపఎన్నిక, పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల సమయంలో తెర వెనుక వ్యూహరచనలో ఆయన పాత్ర వెలకట్టలేనిదని రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది. అంతేకాదు ప్రభుత్వం, పార్టీ మధ్య అనుసంధాన కర్తగా కూడా కీలకంగా వ్యవహరించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వివాదాస్పద అంశాల్లో సైతం జోక్యం చేసుకుని సమన్వయం చేస్తూ ముందుకు వెళ్లగల నాయకుడిగా ఆయనకు ఉన్న ఇమేజ్ కూడా అధిష్ఠానం దృష్టిలో ఉన్నట్లు సమాచారం. ఈ అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని జాతీయ స్థాయిలో సింఘ్వీ, రాష్ట్ర స్థాయిలో వేం నరేంద్ర రెడ్డిని ఎంపిక చేసినట్లు కాంగ్రెస్ వర్గాలు స్పష్టం చేశాయి.

## నా భార్య గర్భిణి సార్ అని వేడుకున్నా మెడలు పట్టుకొని బయటకు వెళ్లగొట్టారు : మూసీ బాధితుడు



**హైదరాబాద్ :** కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న పనులతో గత రెండు సంవత్సరాల నుంచి మాకు నిద్రపట్టడం లేదంటూ మూసీ బాధితుడు ఆందోళన వ్యక్తం చేశాడు. గత కేసీఆర్ ప్రభుత్వంలో మూసీ సుందరీకరణలో భాగంగా నిర్మించిన నాగోల్ బ్రిడ్జి వద్ద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, సుధీర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, కాలేరు వెంకటేష్, ఎమ్మెల్సీ వాణి దేవి ఇతర నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా సదరు మూసీ బాధితుడు మాట్లాడుతూ.. నాకు తెలిసినప్పుడు నా భార్య 9 నెలల గర్భిణీ. అప్పటి నుంచి నాకు సరిగా నిద్రపట్టడం లేదు. అప్పుడు కూడా నా భార్య ప్రెగ్నెంట్. ఇప్పుడు కాదు.. మా ఇల్లు మేం కష్టపడి కట్టుకున్నం అంటే లేదు.. మీరిక్కడ ఉంటరా.. బయటకు వెళ్లిపోతరా.. మీ ఇల్లు కూల్చేస్తమన్నారు. ప్రెగ్నెంట్ అని చెప్పిన కూడా మమ్మల్ని రూమ్‌ల్లో పెట్టి తాళం వేసి బయటకు రాకుండా చేసి.. మీరు లోపే ఉండండి.. లేదంటే మూసీ పేరు మీద మీ ఇల్లు కూలగొట్టేస్తమని అన్నరు. అప్పుడు సుధీర్ అన్న మా దగ్గరకు వచ్చి మాకు భరోసా ఇచ్చిండు. మమ్మల్ని ఆదుకుంటా అని చెప్పిండు అంటూ కన్నీరు పెట్టుకున్నాడు.నా భార్య గర్భిణి సార్ అని వేడుకున్నా కూడా ఇల్లు కూల్చేస్తామని అన్నారు. అధికారులు నన్ను మెడలు పట్టుకొని బయటకు వెళ్లగొట్టారు. సొంత ఇల్లును కూల్చేస్తామని అంటే గర్భిణీ అయిన నా భార్యను కిరాయి ఇంట్లో పెట్టిన. అన్ని అనుమతులు ఉన్నా కూడా నా ఇంటిని కూల్చేస్తామని అన్నారు. అందుకే పెట్రోల్ పోసుకున్నానంటూ కేటీఆర్ దగ్గర మూసీ బాధితుడు కన్నీటి పర్యంతమయ్యాడు.

## హైదరాబాద్‌లో భారీగా కల్తీ నెయ్యి పట్టివేత నిందితుడు అరెస్టు



**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో కల్తీనెయ్యి కలకలం రేపింది. కల్తీ నెయ్యి విలువ సుమారు రూ.18 లక్షలు ఉంటుందని సమాచారం. మొత్తం 460 కిలోల కల్తీ నెయ్యి స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో నిందితుడు జునైద్ హుస్సేన్‌ను అరెస్టు చేశారు.నెయ్యిలా వాసన వచ్చేందుకు : నగరంలో కల్తీ నెయ్యి తయారు చేస్తున్న స్థావరంలో బుధవారం హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు సోదాలు నిర్వహించారు. పామాయిల్, మీగడ, ప్రమాదకరమైన రసాయనాలతో తయారు చేసిన 460 కిలోల నెయ్యిని స్వాధీనం చేసుకున్నారు. నిర్వాహకుడు జునైద్ హుస్సేన్ (26)ను అరెస్ట్ చేశారు. బంజారాహిల్స్ భోలానగర్‌కు చెందిన జునైద్ ఫ్రైడ్ డెయిరీ పేరుతో అనుమతి తీసుకొని ఇంటినే అడ్డాగా మార్చుకున్నజునైద్ హుస్సేన్, గేదె, ఆవు, పాల నుంచి మీగడ సేకరించి దానిలో పామాయిల్, వనస్పతిలను, ఇతర రసాయనాలతో దీనిని తయారు చేస్తున్నట్లుగా పోలీసులు గుర్తించారు. నెయ్యిలా వాసన వచ్చేందుకు రసాయనాలను ఉపయోగించేవాడు. వీటిని ప్యాకెట్లుగా మార్చి నాణ్యమైన నెయ్యిగా చెబుతూ తక్కువ ధరకు శుభకార్యాలకు, హోటళ్లకు భారీ ఎత్తున విక్రయించేవాడు.కల్తీ నెయ్యి, తయారీ యంత్రాలు సీజ్ : కొద్దినెలలుగా సాగుతున్న ఈ కల్తీపై టాస్క్‌ఫోర్స్ డీసీపీ అందె శ్రీనివాసరావుకు సమాచారం అందింది. ఆయన నేతృత్వంలో ఇన్‌స్పెక్టర్లు వెంకటేశ్, ప్రవీణ్‌కుమార్, ఎస్సైలు విజయానంద్, చందన, సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. రూ.18.26 లక్షల విలువైన 460 కిలోల కల్తీ నెయ్యి, 70 కేజీల కల్తీ మిశ్రమం, సుమారు 3,260 కేజీల మీగడ, 28 డబ్బాల వనస్పతిని స్వాధీనం చేసుకున్న పోలీసులు కల్తీ నెయ్యి, తయారీ యంత్రాలు సీజ్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఇంట్లో వాడే నెయ్యి నాణ్యమైనదో లేదో కొన్ని పద్ధతుల ద్వారా తెలుసుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. నెయ్యి స్వచ్ఛతను నిర్ధారించేందుకు స్టవ్?పై ఉంచి వేడిచేస్తే సువాసన వచ్చినట్లయితే అది నాణ్యమైన నెయ్యి అని అర్థం. స్వచ్ఛమైన నెయ్యి వేడి చేస్తే అంతగా పొగరాదు. కల్తీది అయితే మాత్రం పొగ ఎక్కువగా వస్తుంది. కాలిన వాసన వస్తుంది. ఇలా వచ్చిందంటే ఆ నెయ్యిలో ఏదైనా పదార్థాలు కలిపినట్లుగా అర్థం చేసుకోవాలి.నెయ్యి స్వచ్ఛతను పరీక్షించేందుకు ఓ గ్లాసు గోరువెచ్చని నీటిని తీసుకోవాలి. అందులో కొంత నెయ్యి వేసి బాగా కలపాలి. నాణ్యమైన నెయ్యి అయితే ఆ ద్రావణంలో పూర్తిగా కరిగిపోతుంది. కల్తీ నెయ్యి అయితే మాత్రం నీటిపై తేలిపోయి విడిపోయినట్లుగా ఉంటుంది. మలినాలు కనిపిస్తాయి.పైన వివరించిన రెండు పద్ధతులే కాకుండా మరికొన్ని విధాలుగా కూడా నెయ్యి నాణ్యతను పరీక్షించవచ్చు. ఇందుకోసం తెల్లటి గుడ్డపై కొద్ది పరిమాణంలో నెయ్యిను వేయండి. కొన్ని సమయం పాటు అలా ఉంచండి. నాణ్యమైన నెయ్యి అయితే అది ఎండిపోయిన తర్వాత మరకలు లాంటివి ఏవీ కనిపించవు. ఒక వేళ గుడ్డపై ఏవైనా అవశేషాలు, మరకలు లాంటివి కనిపించినా అది కల్తీ అయ్యిందని తెలుసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

## ఒకట్రెండు రోజుల్లో లొంగిపోనున్న మావోయిస్టులు జాబితాలో 100 మందికిపైగా




**కరీంనగర్ జిల్లా :** సాయుధ మావోయిస్టులు పెద్ద సంఖ్యలో ఒకట్రెండు రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందు లొంగిపోనున్నారు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే ఇది అతి పెద్ద లొంగుబాటు కానుందని సమాచారం. 100 మందికి పైగా మావోయిస్టులు జనజీవనస్రవంతిలో కలవనుండగా వారిలో పీఎల్?జీఏ కేడర్‌తో పాటు అగ్రనేతల అంగరక్షకులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది.దాదాపు వంద మందికి పైగా సాయుధులు పోలీసులు సమక్షంలో జనజీవన స్రవంతిలో కలవడంతో పాటు 60కి పైగా ఆయుధాలను అప్ప గించనున్నట్లు సమాచారం. 2002 లో ఉమ్మడి రాష్ట్రంలో జనశక్తి కరీంనగర్ జిల్లా కార్యదర్శి రణధీర్ నేతృత్వంలో 46 మంది నక్సలైట్లు లొంగిపోవడమే ఇప్పటివరకు ఉన్న రికార్డు. గతంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పదుల సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోయినా వారంతా మిలిటెంట్లు, సానుభూతిపరులు మాత్రమే ప్రస్తుతం లొంగిపోనున్నది. మావోయిస్టు పార్టీలో కీలకమైన మిలిటరీ శిక్షణ పొందిన పీఎల్?జీఏ కేడరే కావడంతో ప్రాధాన్యం సంతరించుకొంది.ఇటీవలే మావోయిస్టు సెంట్రల్ మిలిటరీ కమిషన్ కార్యదర్శి తిప్పిరి తిరుపతి ఎలియాస్ దేవ్‌జీతో పాటు అగ్రనేతలు మల్లా రాజిరెడ్డి ఎలియాస్ సంగ్రామ్, బడే చొక్కారావు ఎలియాస్ దామోదర్, నూనె నర్సింహారెడ్డి ఎలియాస్ గంగన్నల లొంగుబాటు ద్వారా మావోయిస్టు కార్యకలాపాల నియంత్రణలో పట్టు నిరూపించుకున్న తెలంగాణ పోలీసులు తాజాగా జరగనున్న లొంగుబాటుతో తమదైన ముద్రను సొంతం చేసుకోనున్నారు. లొంగిపోనున్న సాయుధ మావోయిస్టుల్లో పై నలుగురు అగ్రనేతలకు అంగరక్షకులుగా వ్యవహరించిన సాయుధులతో పాటు కీలకమైన పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ కేడర్ ఉన్నారు. తెలంగాణ, చత్తీస్‌గఢ్ రాష్ట్ర కమిటీ సౌత్‌బస్తర్ కమిటీలకు నేతృత్వం వహించిన వారూ ఉన్నారు. వీరిలో సింహభాగం చత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందినవారే ఉన్నారు.ఆపరేషన్ కగార్ ఉద్ధృతమైన నేపథ్యంలో 2024 ఆగస్టులో మావోయిస్టు పార్టీ అగ్ర నేతలు గణపతి, బస్వరాజ్, దేవీ సహా అందుబాటులో ఉన్న కేంద్రకమిటీ సభ్యులు సమావేశమై కీలక తీర్మానం చేసుకున్నారు. చత్తీస్‌గఢ్ అడవుల్లో ఉన్న మావోయిస్టు కేడర్ అర్బన్ షెల్టర్లకు వెళ్లి తలదాచుకోవాలని నిర్ణయించుకున్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా విధించిన 2026 మార్చి 31 డెడ్లైన్ గడువు ముగిసిన తర్వాత దండకారణ్యానికి తిరిగి వచ్చి తదుపరి కార్యాచరణపై సమీక్షించుకోవాలనే నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలోనే పలువురు మావోయిస్టులు ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లి తలదాచుకున్నారు. అనంతర పరిణామాల్లో అక్కడి పోలీసులు వారిని అరెస్ట్ చేశారు.మరోవైపు తెలంగాణాలోని ములుగు, ఆసిఫాబాద్ అడవుల్లోనూ పలువురు మావోయిస్టులు రోజుల తరబడి మకాం వేశారు. ఈ నేపథ్యంలో కొద్దిరోజుల క్రితం ఆసిఫాబాద్ అడవుల్లో 20మందికి పైగా మావోయిస్టుల కదలికలు గుర్తించిన నిఘావర్గాలు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. గ్రేహౌండ్స్ దళాలతో కలిసి కూంబింగ్ చేసిన క్రమంలో.. మావోయిస్టుల ఆచూకీ లభించడంతో గంటల పాటు సంప్రదింపులు జరిపిన అనంతరం వారిని లొంగిపోయేలా చేశారు. తాజాగా వారి లొంగుబాటు చూపించనున్నట్లు తెలిసింది. 591 మంది మావోయిస్టులు : కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సమావేశం అయ్యారు.

## పంచాయతీల్లో కొత్త సర్పంచ్ పాత సర్పంచ్ పెండింగ్ బిల్లులపై లొల్లి రంగంలోకి మంత్రి సీతక్క




**హైదరాబాద్ :** తెలంగాణలో దాదాపు 2 ఏళ్ల ఆలస్యంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. జనవరి నెలలోనే గ్రామాల్లో కొత్త పాలక వర్గాలు ఏర్పడి.. సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లతో పాలన సాగుతోంది. తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికలు ఆలస్యం చేయడంతో.. కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేయకుండా పెండింగ్‌లో ఉంచింది. ఎన్నికలు పూర్తి అయిన తర్వాత మాత్రమే వాటిని రిలీజ్ చేస్తామని తేల్చి చెప్పింది. దీంతో ఇటీవల ఎన్నికలు పూర్తై గ్రామాల్లో కొత్త సర్పంచ్‌లు వచ్చిన తర్వాత.. దశల వారీగా 15వ ఆర్థిక సంఘం నిధులను కేంద్రం విడుదల చేస్తోంది. అదే సమయంలో గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధులను కేటాయిస్తోంది. ఇక్కడే ఇప్పుడు అసలు సమస్య మొదలైంది.పలు విడతల్లో కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు సుమారు రూ. 1,034 కోట్ల నిధులను ఇటీవలె విడుదల చేసింది. ఇప్పుడు ఈ నిధుల గురించే.. కొత్త సర్పంచ్‌లు, పాత సర్పంచ్‌లకు మధ్య తీవ్ర గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. తాము గతంలో సర్పంచ్ హోదాలో గ్రామాల్లో చేపట్టిన మౌలిక సదుపాయాలు కల్పించామని.. వైకుంఠధామాలు, డ్రైనేజీలు, క్రీడా ప్రాంగణాలు వంటి అభివృద్ధి పనులు చేసినట్లు పాత సర్పంచులు చెబుతున్నారు. ఆ పనులకు అప్పట్లో బిల్లులు రాకపోవడంతో తీసుకొచ్చిన అప్పులకు వడ్డీలు పెరుగుపోతున్నాయని పాత సర్పంచ్‌లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పెండింగ్‌లో ఉన్న దాదాపు రూ.1,000 కోట్లకు పైగా పాత బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం విడుదలైన నిధులపై తమకే హక్కు ఉంటుందని తేల్చి చెబుతున్నారు. ఇక.. కొత్త సర్పంచ్‌లు మాత్రం వాటికి ససేమిరా అనడంతో అసలు వివాదం మొదలైంది. తాము పంచాయతీ ఎన్నికల్లో ఎన్నో హామీలు ఇచ్చి, గ్రామాలను డెవలప్ చేస్తామని ప్రజలకు మాట ఇచ్చామని.. ఇప్పటివరకు వచ్చిన నిధులు మొత్తాన్ని పాత బకాయిలకే చెల్లిస్తే.. ఇక గ్రామాల్లో అభివృద్ధి ఎలా చేయాలంటూ ప్రశ్నిస్తున్నారు.తాము అధికారంలోకి వచ్చీ రాగానే.. కేంద్రం నుంచి విడుదలైన నిధులను ఇవ్వకపోతే.. ఇక గ్రామ పంచాయతీలను ఎలా నడపాలంటూ ప్రశ్నిస్తున్నారు. చకుండా కేవలం పెండింగ్ బకాయిలు తీర్చడానికే తాము కొత్తగా పదవుల్లోకి వచ్చామా అంటూ కొత్త సర్పంచ్‌లు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.పెండింగ్ నిధుల్లో కేంద్రం కొంత మాత్రమే విడుదల చేయడం.. నిధుల విషయంలో కొత్త, పాత సర్పంచ్‌ల విషయంలో ఈ ఉద్రిక్తత తలెత్తడంతో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క స్పందించారు. గతంలో గ్రామాల్లో చేపట్టిన తాగునీరు, పారిశుద్ధ్య పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను.. తాజాగా విడుదలైన నిధుల నుంచి చెల్లించాలని మంత్రి సీతక్క స్పష్టం చేసింది. అదే సమయంలో పంచాయతీల్లో అందుబాటులో ఉన్న నిధుల్లో నుంచి గ్రామ పంచాయతీ సిబ్బందికి వేతనాలు ఇవ్వాలని సూచించారు.

## మావోయిస్టు అగ్రనేత గణపతి స్వగ్రామంలో టెన్షన్



**బీర్‌పూర్(జగిత్యాల):** మావోయిస్టు అగ్రనేత గణపతి స్వగ్రామం బీర్‌పూర్ బుధవారం రాత్రి టెన్షన్ వాతావరణం నెలకొంది. మావోయిస్టు అగ్రనేత ఢిల్లీలో లొంగిపోతున్నాడని వార్తలు రావడంతో గ్రామంలో ఒకేసారిగా టెన్షన్ వాతావరణం నెలకొంది. గ్రామంలోని వృద్ధులు, యువకులు, మహిళలు ఆసక్తితో టీవీల వద్ద కూర్చొని ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకుంటున్నారు. ఉపాధ్యాయుడిగా ఉండి ఉద్యమాల్లోకి వెళ్లిన గణపతి ఇప్పుడు ఎలా ఉన్నాడో చూడాలనే ఆత్రుతతో బీర్ పూర్ ప్రజలు ఎదురుచూస్తున్నారు.లొంగిపోవాలని గతంలోనే 'అంతర్మథనం'ముపాల లక్ష్మన్‌రావ్ అలియాస్ గణపతి లొంగిపోవాలని 2013లో బీర్‌పూర్ గ్రామంలో అప్పటి ఎస్పీ శివకుమార్ ఆధ్వ ర్యంలో అంతర్మథనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసం దర్భంగా గ్రామంలో ఎస్పీ శివకుమార్ బస చేశారు. వేదికపై గణపతి లొంగిపోవాలని జనస్రవంతిలో కలవాలని ఎస్పీ ఆహ్వానించారు.

## హైదరాబాద్‌లో ఘోర ప్రమాదం.. భవనంపై నుంచి పడి ముగ్గురు మృతి.



**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలోని టోలీచౌక్ ప్రాంతంలో గురువారం ఒక ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. నిర్మాణంలో ఉన్న ఒక భవనంపై పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడి నలుగురు భవన నిర్మాణ కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. భవనం ఐదో అంతస్తులో పనులు చేస్తున్న సమయంలో అదుపు తప్పి కింద పడటమే ఈ ప్రమాదానికి కారణమని తెలుస్తోంది.ఈ ప్రమాదంలో ముగ్గురు కార్మికులు ప్రాణాలు వదలగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి గాయపడిన వారిని చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి అత్యవసర చికిత్స అందుతోంది. మృతుల వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని, పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారని సమాచారం.నిర్మాణ రంగంలో తగిన భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్మికులు ఎంతో ఎత్తులో పనిచేసేటప్పుడు కనీస జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల ఇలాంటి ప్రాణనష్టం సంభవిస్తోంది. ఈ

## తెలంగాణ మహిళలకు సర్కార్ శుభవార్త.. ఉచితంగా 30 రకాల వైద్య పరీక్షలు, ఫ్రీ హెల్త్ చెకప్‌లు



**హైదరాబాద్ :** తెలంగాణలో మహిళా శక్తికి ఆరోగ్య భరోసా కల్పించేందుకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ కీలక కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నేతృత్వంలో తయారు చేసిన హెల్త్ మిషన్-100 (100 రోజుల ఆరోగ్య మిషన్) కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళల దినోత్సవాన్ని పురస్కరించుకుని.. ఆ రోజు నుంచి ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఈ హెల్త్ మిషన్-100లో భాగంగా ప్రధానంగా మహిళలు, పిల్లలు, వృద్ధుల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యతను ఇవ్వనున్నారు. మహిళా దినోత్సవం నాడు ప్రత్యేకంగా మహిళలకు హెల్త్ స్క్రీనింగ్ పరీక్షలను ప్రారంభించేందుకు రంగం సిద్ధం చేశారు.మరీ ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పేద మహిళలు పడే ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకున్న ప్రభుత్వం.. వారికి ఎలాంటి ఖర్చు లేకుండా అత్యాధునిక డయాగ్నోస్టిక్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని రేవంత్ రెడ్డి సర్కార్ లక్ష్యంగా పెట్టుకుంది. కాగా ఈ వైద్య పరీక్షలను వచ్చే 6 నెలల పాటు కొనసాగించనున్నట్లు వైద్యారోగ్య శాఖ అధికారులు తెలిపారు.రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలు, డ్వాక్రా మహిళలే ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. సెర్ప్ గణాంకాల ప్రకారం రాష్ట్రంలో ఉన్న సుమారు 42 లక్షల నుంచి 46 లక్షల మంది మహిళలకు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి కల్పించనున్నారు. ప్రతి మహిళకు టీ-డయాగ్నస్టిక్స్ నెట్‌వర్క్ ద్వారా దాదాపు 30 రకాల ముఖ్యమైన మెడికల్ టెస్ట్‌లను ప్రభుత్వం ఫ్రీగా చేయనుంది. కేవలం సాధారణ వైద్య పరీక్షలకే పరిమితం కాకుండా.. మహిళలకు వచ్చే ప్రాణాంతక క్యాన్సర్ వ్యాధిని ముందుగానే గుర్తించేందుకు క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్‌లను కూడా ఈ మెడికల్ టెస్టుల్లో చేర్చారు. ఈ మొత్తం స్క్రీనింగ్ ప్రక్రియను 4 దశల్లో విభజించి.. రానున్న 6 నెలల కాలంలో పూర్తి చేయాలని మంత్రి దామోదర రాజనర్సింహ వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# రాజ్యసభకు నీతీశ్ కుమార్- బిహార్ సీఎం పదవి నుంచి వైదొలగనున్నట్లు ప్రకటన

**బిహార్ :** బిహార్ సీఎం నీతీశ్ కుమార్(75) సంచలన ప్రకటన చేశారు. ఈసారి రాజ్యసభ ఎన్నికల కోసం తాను నామినేషన్ దాఖలు చేస్తానని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో ఏర్పడబోయే కొత్త ప్రభుత్వానికి తన పూర్తి సహకారాన్ని అందిస్తానని తెలిపారు. నీతీశ్ చేసిన ఈ ప్రకటనతో, ఆయన సీఎం పదవి నుంచి వైదొలగనున్నట్లు క్లారిటీ వచ్చింది. 2005 నుంచి నాన్ స్టాప్‌గా బిహార్ ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్న నీతీశ్, త్వరలోనే దేశంలోని పెద్దల సభలోకి ఎంట్రీ ఇవ్వనున్నారు. దీంతో బిహార్ రాజకీయ చరిత్రలోనే తొలిసారిగా ఒక బీజేపీ నేతకు ముఖ్యమంత్రి పదవి దక్కేందుకు లైన్ క్లియర్ అయిందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.ప్రజావిశ్వాసపు శక్తి వల్లే బిహార్‌కు సేవలను అందించగలిగాను"గత రెండు దశాబ్దాలకుపైగా బిహార్ ప్రజలు నన్ను ఎంతో విశ్వసించారు. నాకు ఎంతో సహకరించారు. ప్రజల సహకారం వల్లే నేను పూర్తి అంకితభావంతో బిహార్‌కు సేవలను అందించగలిగాను. బిహార్ ఇప్పుడు అభివృద్ధి బాటలో పయనిస్తోందంటే, దేశంలో గౌరవాన్ని పొందుతోందంటే అందుకు ప్రధాన కారణం ప్రజావిశ్వాసపు శక్తే. నేను గతంలోనూ చాలాసార్లు బిహార్ ప్రజలకు కృతజ్ఞతలు చెప్పాను. ఇప్పుడు మరోసారి చెబుతున్నాను. ఎందుకంటే వారి నుంచి నాకు లభించిన మద్దతు అలాంటిది" అని బిహార్ సీఎం నీతీశ్ కుమార్ తెలిపారు.నా కోరిక.. అందుకే రాజ్యసభకు వెళు తున్నా"పార్లమెంటరీ జీవితాన్ని ప్రారంభించిన తొలినాళ్లలో నా మనసులో ఒక కోరిక ఉండేది. బిహార్‌లోని అసెంబ్లీ, శాసన మండలితో పాటు దేశంలోని లోక్‌సభ, రాజ్యసభల్లోనూ సభ్యుడిగా కావాలి అని నేను అనుకునే వాడిని. ఈ ఆశయాన్ని నెరవేర్చుకునేందుకు నేను రాజ్యసభకు వెళ్లాలని అనుకుంటున్నాను. అందుకే ఈసారి జరగనున్న రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేయాలని భావిస్తున్నాను. నేను రాజ్యసభకు వెళ్లినా, బిహార్ ప్రజలతో నా అనుబంధం అలాగే ఉంటుంది. ఈ విషయాన్ని



నేను బిహార్ ప్రజలకు పూర్తి నిజాయితీతో చెబుతున్నాను. బిహార్‌ను వికాస పథంలో ముున్ముందుకు తీసుకెళ్లే విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదు. ఇందుకు నావంతు పూర్తి సహకారాన్ని అందిస్తూనే ఉంటాను. తదుపరిగా బిహార్‌లో ఏర్పడబోయే కొత్త ప్రభుత్వానికి నా తరఫున పూర్తి సహకారాన్ని అందిస్తాను" అని సీఎం నీతీశ్ వెల్లడించారు.రాజ్యసభకు నీతీశ్ ఎన్నిక లాంఛనమేబిహార్‌లోని 5 రాజ్యసభ సీట్లకు మార్చి 16న ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలకు నామినేషన్ దాఖలు కోసం గురువారమే లాస్ట్ డేట్. నామినేషన్ దాఖలు చేయడానికి కొన్ని గంటల ముందు, ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలకు తెలుపుతూ సీఎం నీతీశ్ కీలక ప్రకటనను విడుదల చేశారు. రాష్ట్ర అసెంబ్లీలో అధికార ఎన్‌డీఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ ఉంది. సరిపడా సంఖ్యలో ఎమ్మెల్యేలు ఉన్నారు. దీంతో రాజ్యసభకు నీతీశ్ ఎన్నిక అనేది లాంఛనమే. 2025లో జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో నీతీశ్ సారథ్యంలో ఎన్‌డీఏ కూటమి అఖండ విజయాన్ని సాధించింది. ఆ వెంటనే పదోసారి సీఎంగా నీతీశ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ పరిణామం జరిగిన ఏడాదిలోనే సీఎం పదవిని వదిలేసి, రాజ్యసభకు వెళ్లాలని ఆయన నిర్ణయించుకోవడం గమనార్హం.జనతాదళ్ పార్టీతో మొదలైన నీతీశ్ ప్రస్థానం తొలిసారిగా 1985లో జనతాదళ్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా నీతీశ్ కుమార్ గెలిచారు. అనంతరం నీతీశ్, జార్జ్ ఫెర్నాండేజ్ కలిసి 1994లో సమతా పార్టీని స్థాపించారు. 1996లో నీతీశ్ తొలిసారి లోక్‌సభకు ఎన్నికయ్యారు. వాజ్‌పేయి ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా ఆయనకు అవకాశం లభించింది. 2005లో బిహార్ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి ఘన విజయాన్ని సాధించింది. దీంతో తొలిసారిగా సీఎం అయ్యే అవకాశం నీతీశ్‌కు దక్కింది. అప్పట్లో నీతీశ్‌కు చెందిన జేడీయూ, బీజేపీ కలిసి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. 2010 ఎన్నికల్లోనూ మళ్లీ ఎన్‌డీఏ కూటమే నెగ్గింది. కానీ 2013 జూన్‌లో నీతీశ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. బీజేపీతో దోస్తీకి కటీఫ్ చెప్పి, లాలూ ప్రసాద్ యాదవ్‌కు చెందిన ఆర్‌జేడీ, కాంగ్రెస్‌లతో చేతులు కలిపారు. ఈ పరిణామంతో రాష్ట్రంలోని ఎన్‌డీఏ కూటమి సర్కారు కొత్త సీఎంగా జితన్ రాం మాంఝీని నియమించారు.ఆకస్మిక జంప్‌లతో రాజకీయ సంచలనాలు2015లో జరిగిన ఎన్నికల్లో జేడీయూ, ఆర్‌జేడీ, కాంగ్రెస్‌లతో కూడిన కూటమి విజయాన్ని సాధించింది. అయితే 2017లో నీతీశ్ కీలక నిర్ణయాన్ని తీసుకున్నారు. ఆర్‌జేడీ, కాంగ్రెస్‌లకు కటీఫ్ చెప్పి, మళ్లీ ఎన్‌డీఏ కూటమిలో చేరిపోయారు. ఈనేపథ్యంలో 2020లో జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీతో కలిసి నీతీశ్ పార్టీ జేడీయూ పోటీ చేసింది. ఈ ఎన్నికల్లోనూ ఎన్‌డీఏ కూటమిని విజయమే వరించింది. కానీ 2022 ఆగస్టులో నీతీశ్ సంచలన ట్విస్ట్ ఇచ్చారు. ఆయన అకస్మాత్తుగా ఎన్‌డీఏ కూటమిని వదిలేసి, ఆర్‌జేడీ, కాంగ్రెస్‌లతో చేతులు కలిపారు. ఈ దోస్తీ రెండేళ్లే కొనసాగింది. 2024 జనవరిలో నీతీశ్ మరోసారి ఎన్‌డీఏ కూటమిలో జాయిన్ అయ్యారు. 2025లో జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇంకోసారి ఎన్‌డీఏ కూటమి విజయఢంకా మోగించింది. వరుసగా 10వసారి సీఎం అయ్యే అవకాశాన్ని నీతీశ్ పొందారు.

## 'ఆయన అకౌంట్ హైజాక్ చేసి ఉండొచ్చు'- నీతీశ్ రాజ్యసభకు వెళ్లడంపై జేడీయూ కార్యకర్తల నిరసనలు




**బిహార్ :** బిహార్ సీఎం పదవిని వదిలి నీతీశ్ కుమార్ రాజ్యసభకు వెళ్లడాన్ని జేడీయూ పార్టీ నేతలు, కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారు. నీతీశ్ రాజ్యసభకు వెళ్లొద్దని, బిహార్ సీఎంగానే కొనసాగాలని కోరుతున్నారు. ఈ క్రమంలో పట్నాలోని నీతీశ్ నివాసం వెలుపల నిరసన చేపట్టారు. బిహార్‌కు మరెవరూ సీఎంగా వద్దని, నీతీశే ఉండాలని నినాదాలు చేశారు. ఆయన అకౌంట్‌ను ఎవ్వైనా హైజాక్ చేసి ఉండొచ్చని అంటున్నారు. దీంతో బిహార్‌లో మరోసారి రాజకీయ వేడి రాజు కుంది.నీతీశ్ కుమారుడు నిశాంత్ రాజ్యసభకు వెళ్లాలి : జేడీయూ నేతజేడీయూ నాయకుడు రాజీవ్ రంజన్ పటేల్, పార్టీ కార్యకర్తలు పట్నాలోని నీతీశ్ కుమార్ నివాసం ఎదుట నిరసన చేపట్టారు. నీతీశ్ నాయకత్వానికి మద్దతుగా నినాదాలు చేశారు. నీతీశ్ రాజ్యసభకు వెళ్లడాన్ని వ్యతిరేకించారు. బిహార్ ముఖ్యమంత్రిగా నీతీశే ఉండాలని కోరుతున్నారు. ఈ క్రమంలో జేడీయూ నేత రాజీవ్ రంజన్ పటేల్ కీలక వ్యాఖ్యలు చేశారు. "మేము నీతీశ్ కుమార్‌ను బిహార్ ముఖ్యమంత్రిగా మాత్రమే చూడాలనుకుంటున్నాం. నీతీశ్ రాజ్యసభకు వెళ్లడాన్ని మేము వ్యతిరేకిస్తున్నాం. ఆయన కుమారుడు నిశాంత్ కుమార్ రాజ్యసభకు వెళ్లాలని కోరుకుంటున్నాం" అని రాజీవ్ రంజన్ పటేల్ తెలిపారు.
'నీతీశ్ నిర్ణయాన్ని వ్యతిరేకించం'అయితే నీతీశ్ కుమార్ ఏదైనా నిర్ణయం తీసుకుంటే పార్టీ నాయకులు, కార్యకర్తలు దాన్ని వ్యతిరేకించరని జేడీయూ నేత సంజయ్ సింగ్ అన్నారు. "రాజ్య సభకు వెళ్లాలని నీతీశ్ నిర్ణయం తీసుకుని ఉంటే మేము ఆ నిర్ణయాన్ని వ్యతిరేకించలేం. కానీ రాష్ట్ర ప్రజలు నీతీశ్ ముఖ్యమంత్రిగా కొనసాగాలని కోరుకుంటున్నారు. " అని సంజయ్ సింగ్ పేర్కొన్నారు.

## చెంపపై కొట్టిన పోలీస్.. బిల్డింగ్ పైనుంచి దూకి యువకుడు మృతి



**ఇండోర్:** రాత్రి వేళ ఇంటి నుంచి బయటకు వచ్చిన యువకుడు, సెక్యూరిటీ గార్డు మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో అక్కడకు చేరుకున్న పోలీస్ అతడి చెంపపై కొట్టాడు. భయాందోళన చెందిన ఆ వ్యక్తి బిల్డింగ్ పైనుంచి దూకి మరణించాడు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఈ సంఘటన జరిగింది. ఒక అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో నివసిస్తున్న 23 ఏళ్ల రాజ్ మక్వానా గురువారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో తన ఫ్లాట్ నుంచి బయటకు వచ్చాడు. ఆ కాంపెక్స్ బయట నడుస్తున్నాడు.కాగా, రాజ్‌ను సెక్యూరిటీ గార్డు అడ్డుకున్నాడు. అర్ధరాత్రి వేళ ఇంటి నుంచి బయటకు ఎందుకు వచ్చావని ప్రశ్నించాడు. ఉక్కపోత వల్ల శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కారణంగా స్వచ్ఛమైన గాలి, వాకింగ్ కోసం బయటకు వచ్చినట్లు అతడు చెప్పాడు. వారిద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో సెక్యూరిటీ గార్డు పోలీసులకు సమాచారం ఇచ్చాడు.మరోవైపు అక్కడకు చేరుకున్న పోలీస్ సిబ్బంది రాజ్‌ను ప్రశ్నించారు.

## భారత్ పోర్టులు అమెరికా వాడుతోందంటూ దుష్ప్రచారం అవాస్తవాలని విదేశాంగ శాఖ స్పష్టం



**న్యూ ఢిల్లీ :** ఇరాన్‌పై దాడులు చేయడానికి అమెరికా తమ నౌకాశ్రయాలను వాడుకుంటోందంటూ వస్తున్న వార్త లను భారత్ తీవ్రంగా ఖండి ంచింది. అమెరికాకు చెందిన వన్ అమెరికా న్యూస్ నెట్‌వర్క్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంట ర్వ్యూలో అమెరికా ఆర్మీ మాజీ కల్నల్ డగ్లస్ మాక్‌గ్రెగర్ చేసిన వ్యాఖ్యలపై భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ దీటుగా స్పంది ంచింది. ఆ ఇంటర్వ్యూలో డగ్లస్ మాక్‌గ్రెగర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ స్థావరాలన్నీ ధ్వంసమయ్యాయమని, తమ హార్బర్లన్నీ నాశన మయ్యాయని తాము ఇప్పుడు భారత్, భారతీయ నౌకాశ్రయాలపై ఆధారపడాల్సి వస్తోందని, ఇది ఏమాత్రం ఆదర్శప్రాయం కాదని పేర్కొన్నారు.మరోవైపు దీనిపై భారత విదేశాంగ శాఖ ఫ్యాక్ట్‌చెక్ ఖాతా ఎక్స్ వేదికగా స్పందించింది. ఈ వాదనలు పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేసింది. ఇలాంటి నిరాధారమైన, కల్పిత వ్యాఖ్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని నెటిజన్లను హెచ్చరించింది. మధ్య ప్రాచ్యంలో నెలకొన్న ఘర్షణల పట్ల భారత్ ఇప్పటికే తీవ్ర విచారం వ్యక్తం చేసింది. సంయమనం పాటించాలని, ఉద్రిక్తతలను పెంచవద్దని, పౌరుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్ని పక్షాలను కోరింది.శనివారం ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన దాడుల్లో 86 ఏళ్ల సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించడంతో మధ్యప్రాచ్యం అల్లకల్లోలంగా మారి ంది. దీనికి ప్రతీకారంగా ఇరాన్ ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై క్షిపణులతో దాడులు చేసింది. మంగళవారం రాత్రి హిందూ మహాసముద్రంలో అమెరికా జలాంతర్గామి ప్రయోగించిన టార్పెడో దాడిలో ఇరాన్ యుద్ధనౌక మునిగిపోయి 80 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. భారత్‌లో స్నేహపూర్వక పర్యటన అనంతరం తిరిగి వెళ్తున్న ఇరాన్‌కు చెందిన ఐఆర్ఐఎస్ దేనా నౌక ఈ దాడికి గురైంది. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత అమెరికా జలాంతర్గామి ఒక ఉపరితల నౌకపై దాడి చేయడం ఇదే తొలిసారి. గల్ఫ్‌లో జరగాల్సిన యుద్ధం శ్రీలంక తీరానికి సమీపంలోకి రావడం భారత్, బంగ్లాదేశ్, పాకిస్థాన్ వంటి ప్రాంతీయ దేశాల భద్రతకు ముప్పు అని, ఈ జాతీయ భద్రతాంశంపై దక్షిణాసియా దేశాలన్నీ కలిసి చర్చించాల్సిన అవసరం ఉందని శ్రీలంక ఎంపీ ఒకరు అభిప్రాయపడ్డారు.


## కాంగ్రెస్ సీట్ల సర్దుబాటు కొలిక్కి గత ఎన్నికల కంటే 3 స్థానాలు ఎక్కువ



**చెన్నై:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల వేళ అధికార డీఎంకే - కాంగ్రెస్ మధ్య సీట్ల సర్దుబాటుపై క్లారిటీ వచ్చేసింది. పొత్తులో భాగంగా మిత్రపక్షం కాంగ్రెస్‌కు డీఎంకే 28 సీట్లు కేటాయించింది. అలాగే ఒక రాజ్యసభ సీటును కేటాయించింది. 2021లో ఎన్నికలతో పోలిస్తే, ఈసారి కాంగ్రెస్‌కు 3 సీట్లు పెరిగాయి. గత ఎన్నికల్లో కాంగ్రెస్ తమిళనాడులో 25 స్థానాల్లోనే పోటీ చేసింది. అయితే ఈ సీట్ల పంపకంపై తాము సంతృప్తిగా ఉన్నట్లు టీఎన్‌సీసీ చీఫ్ సెల్వపెరుంతగై అన్నారు.సీట్ల పంపకాల కోసం చర్చించేందుకు బుధవారం సమావేశం జరిగిందని పార్టీ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ' 2026 అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి సీట్ల పంపకాల కోసం సమావేశం జరిగింది . ఈ సమావేశంలో డీఎంకే అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, తమిళనాడు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కే సెల్వపెరుంతగై మధ్య చర్చలు జరిగాయి. సెక్యులర్ ప్రోగ్రెసివ్ అల యన్స్ భాగమైన కాంగ్రెస్ పార్టీ తమిళనాడులో 28 అసెంబ్లీ స్థానాలకు పోటీ చేయాలని నిర్ణయించారు. అలాగే రాబోయే రాజ్యసభ ఎన్నికలో ఒక సీటు కాంగ్రెస్‌కు కేటాయించాలని కూడా అంగీకరించారు' అని ప్రకటనలో పేర్కొన్నారు.బుధవారం డీఎంకే ప్రధాన కార్యాలయం అన్నా అరివాలయంలో జరిగిన రెండవ రౌండ్ సీట్ల పంపకాల చర్చల తర్వాత ఈ ప్రకటన వెలువడింది. ఈ చర్చలకు కాంగ్రెస్ వైపు నుంచి ఏఐసీసీ ఎన్నికల ఇన్‌ఛార్జ్ గిరీశ్ చోదంకర్, కాంగ్రెస్ శాసనసభా పక్ష నాయ కుడు రాజేశ్ కుమార్, ఏఐసీసీ కార్యదర్శి నివేదిత్ ఆల్వా సహా సీనియర్ నాయకులు హాజరయ్యారు. డీఎంకే వైపు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ కనిమొళి కరుణానిధి కూడా హాజరయ్యారు.ఈ సమావేశం తర్వాత కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు సెల్వపెరుంథగై మీడియా మాట్లాడారు. 'డీఎంకే కూటమిలోని కాంగ్రెస్?కు 28 అసెంబ్లీ సీట్లు, ఒక రాజ్య సభ సీటును కేటాయించారు. రాజ్యసభ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో హై కమాండ్ తర్వలోనే ప్రటిస్తుంది. ఇక డీఎంకేతో పొత్తు చర్చలలో ఎటువంటి ఆలస్యం లేదు. మేం రెండు లేదా మూడు సార్లు చర్చలు జరిపాం. ఇతర పార్టీలు కూడా రెండు లేదా మూడు సార్లు పొత్తు చర్చలు జరిపాయి. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకున్నాం. అందుకు తగ్గట్టుగానే ఒప్పందంపై సంతకం చేశాం. మేం సంతృప్తి చెందాం. అలాగే సంతోషంగా ఉన్నాం' అని సెల్వపెరుంథగై తెలిపారు.త్రిముఖ పోరుకాగా, 234 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్న తమిళనాడు రాష్ట్రంలో త్వరలోనే శాసనసభ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో అధికార డీఎంకే- కాంగ్రెస్ పొత్తుతో పోటీ చేయనున్నాయి. బీజేపీ- అన్నాడీఎంకే కలిసి పోటీ చేస్తున్నాయి. నటుడు విజయ్ కూడా బరిలోకి దిగడంతో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో త్రిముఖ పోరు నెలకొంది. ఎన్నికల నేపథ్యంలో ఇప్పటికే రాష్ట్ర రాజకీయ పార్టీలతో ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ కీలక సమావేశం నిర్వహించారు. ఎన్నికల తేదీల నిర్ణయంలో పం డుగల తేదీలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని రాజకీయ పార్టీలు కోరాయి. దీనిని పరిశీలిస్తామని సీఈసీ హామీ ఇచ్చారు. ఇక త్వరలోనే ఎన్నికల జాబితాను ఈసీ విడుదల చేయనుంది2021 అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే 133 స్థానాల్లో గెలుపొందింది. కాంగ్రెస్ 18 సీట్లు, పీఎంకే 5 సీట్లు, వీసీకే 4, ఇతరులు 8 స్థానాల్లో గెలుచుకున్నాయి. డీఎంకే నేతృ కూటమి మొత్తం 159 సీట్లు సాధించింది. ఎన్‌డీఏ 75 సీట్లు గెలుచుకుంది, అందులో అన్నాడీఎంకే 66 స్థానాల్లో విజయం సాధించింది.


## భారత్ పొరుగుదేశాలకు పశ్చిమాసియా ఉద్రిక్తతలు- అయినా మోదీ మౌనమే వహిస్తారా?

**న్యూ ఢిల్లీ :** పశ్చిమాసియా సైనిక ఘర్షణ చివరకు భారత్ పొరుగుదేశం దాకా చేరుకుందని, అయినా ప్రధాని మోదీ మౌనంగా ఉండటాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు. శ్రీలంక సమీపంలోని హిందూ మహాసముద్రంలో ఇరాన్‌కు చెందిన ఐఆర్ఐఎస్ దేనా యుద్ధనౌకను అమె రికా జలాంతర్గామి ముంచేసినా మోదీ మాట్లాడకపోవడం సరికాదన్నారు. ఇరాన్‌కు చెందిన ఆ యుద్ధనౌక విశాఖపట్నంలో జరిగిన మిలన్ 2026, ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ 2026 (ఐఎఫ్ఆర్) సైనిక విన్యాసాల్లో పాల్గొనేందుకే భారత్‌కు వచ్చిందని రాహుల్ తెలిపారు. ఆ నౌక భారత్ నుంచి ఇరాన్‌కు తిరిగి వెళ్తుండగా మార్గం మధ్యలో అమెరికా జలాంతర్గా మి ముంచేసిందని చెప్పారు. ఈమేరకు గురువారం ఆయన ఒక ట్వీట్ చేశారు.'మోదీ వ్యూహాత్మక స్వతంత్రను సరెండర్ చేశారు'ఈ క్లిష్ట పరిస్థితుల్లో మన దేశం తరపున ధైర్యంగా నిలువగలిగే, మాట్లాడగలిగే నాయకుడు కావాలని రాహుల్ పేర్కొన్నారు. కానీ భారతదేశ వ్యూహాత్మక స్వతంత్రతను ప్రధాని మోదీ ఇతర దేశాలకు సరెండర్ చేసి రాజీకి వచ్చా రని మండిపడ్డారు. ఇరాన్ నౌకను అమెరికా ముంచేసిన అంశంపై ఇప్ప టిదాకా భారత ప్రధాని ఒక్కమాట కూడా మాట్లాడలేదన్నారు. గల్ఫ్ ప్రాం తంలో జరుగుతున్న సైనిక ఘర్షణ వల్ల భారత్‌కు జరిగే ముడి చమురు సప్లైలకూ ముప్పు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. భారత్ వినియోగించే ముడి చమురులో 40 శాతానికిపైగా ఇరాన్‌కు చెందిన హోర్ముజ్ జలసంధి మీదుగానే వస్తుంటుందని గుర్తుచేశారు. ఈ పరిణామాలు ముడి చమురు, సహజ వాయువు విభాగాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయని రాహుల్ హెచ్చరించారు. ప్రస్తుతం యావత్ ప్రపంచం అనిశ్చితిలో ఉందని, రాబోయేది కష్టకాలమని ఆయన వ్యాఖ్యానించారు.'ప్రభుత్వం ఎన్నడూ ఇంత పిరికిగా వ్యవహరించలేదు'భారత ప్రభుత్వం గతంలో ఎన్నడూ ఇంత పిరికిగా, భయంగా వ్యవహరించలేదని కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ విమర్శించారు. శ్రీలంక తీరంలో ఇరాన్ యుద్ధనౌకను అమెరికా ముంచేసిన ఘటనపై మాట్లాడేందుకూ ప్రధాని మోదీ సాహసించడం లేదని ఆయన మండిపడ్డారు. ఇరాన్ సుప్రీం లీడర్



ఖమేనీని అమెరికా హత్య చేసిన ఘటనపై స్పందించని మోదీ, ఇరాన్ యుద్ధ నౌక ఘటనపై మాట్లాడకపోవడంలో పెద్ద విడ్డూరమేం లేదన్నారు. ఈమేరకు జైరామ్ రమేశ్ ఒక ట్వీట్ చేశారు. భారత నౌకాదళం మిలన్ సైనిక విన్యాసాలు తొలిసారిగా 1995లో జరిగాయని, 13వసారి ఈ కార్యక్రమాన్ని 2026 ఫిబ్రవరి 19 నుంచి 25 వరకు విశాఖపట్నంలో నిర్వహించారని ఆయన చెప్పారు. ఈ విన్యాసాలను స్వయంగా భారత రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారని తెలిపారు. ఆ ఇరాన్ సైనికులు భారత రాష్ట్రపతి ఎదుట పరేడ్ కూడా చేశారు. విశాఖలో జరిగిన సైనిక విన్యాసాలకు రావడం లేదని చివరి నిమిషంలో అమెరికా ప్రకటించింది. ఈనేపథ్యంలో ఇరాన్ యుద్ధనౌక కదలికలపై ముందస్తు అవగాహనతోనే అమెరికా ఈ దాడి చేసి ఉండొచ్చు. భారత్ వైపు నుంచి ఆ నౌక వస్తోందనే విషయాన్ని కూడా మర్చిపోయి అమెరికా ఈ ఎటాక్ చేసింది. అమెరికా దాడితో భారత్‌కు రాజకీయ, సైనిక సంబంధాలు లేనే లేవు. మనదేశానికి అతిథులుగా వచ్చి తిరిగి వెళ్తున్న ఇరాన్ సైనికులు చనిపోయినందుకు కనీసం నివాళులు అర్పించాల్సిన నైతిక బాధ్యత భారత నేవీపై ఉంది' అని కన్వల్ సిబ్బల్ తెలిపారు.

## ఇరాన్ నౌకను అమెరికా కూలిస్తే ఇండియాకు ఏం సంబంధం.. ఈ ఘటనలో మన బాధ్యత ఎంత..?



**శ్రీలంక :** శ్రీలంక తీరంలో ఇరాన్ యుద్ధ నౌకను అమెరికన్ సబ్‌మెరైన్ కూల్చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటన ఇండియన్ ఓషన్ (హిందూ మహాసముద్రం)లో జరిగింది. పైగా ఇరాన్ నౌక ఇండియా నుంచి తిరిగి వెళ్తుండగా ఈ దాడి జరిగింది. దీంతో ఈ ఘటనలో ఇండియాపై కొందరు విమర్శలు చేస్తున్నారు. ఇండియాకు చెందిన జలాల్లో నౌకను అమెరికా కూల్చేస్తుంటే ఇండియా ఏం చేసిందని ప్రశ్నిస్తున్నారు. పైగా ఆ నౌక ఇండియా నుంచి వెళ్తుండగా ఈ ఘటన జరగడంతో మరింత వివాదంగా మారింది. కేంద్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి.భారత చేతగానితనం వల్లే మన సరిహద్దు ప్రాంతాల్లో అమెరికా వచ్చి దాడులు చేస్తోందని విమర్శిస్తున్నారు. అయితే, ఈ అంశంపై నిపుణులు క్లారిటీ ఇస్తున్నారు. ఈ ఘటనకు, ఇండియాకు ఏం సంబంధం లేదని, ఇండియా భాధ్యత ఎంతమాత్రం లేదని అంటున్నారు. ఇరాన్ యుద్ధ నౌక ఐరిస్ దేనా గత నెలలో విశాఖపట్నం వచ్చింది. 74 దేశాలకు చెందిన యుద్ధ నౌకలు ఇక్కడికొచ్చాయి. అమెరికా మాత్రం ఈ నావికా విన్యాసాల్లో పాల్గొనలేదు. ఇక్కడ జరిగిన నావికా విన్యాసాల్లో ఇరాన్ నౌక పాల్గొని, తిరిగి వెళ్తుండగా అమెరికన్ సబ్‌మెరైన్ కూల్చేసింది. ఇది జరిగింది ఇండియన్ ఓషన్‌లోనే అయినా.. అది భారత ప్రాదేశిక జలాలకు సంబంధించింది కాదు. శ్రీలంక నుంచి 40 నాటికల్ మైళ్ల దూరంలో నౌకను అమెరికా పేల్చింది. కారణం.. ఈ ప్రదేశం భారత సముద్ర భాగానికి సంబంధించినది కాదు. అది అంతర్జాతీయ జలమార్గం. ఇక్కడ ఇండియాకు ఎలాంటి హక్కూ ఉండదు. ఈ సముద్రానికి మన ఇండియా పేరే పెట్టినప్పటికీ, దీనిపై మనకు పూర్తి ఆధిపత్యం ఉండదు.అంటే ఘటన జరిగిన జలాల్లో నిబంధనల ప్రకారమే మనకు హక్కు ఉంటుంది. ఈ సముద్రం 70 మిలియన్ల చదరపు కిలోమీటర్ల వైశాల్యం కలిగి ఉంది. ఇందులో ఇండియా ఒక్కటే కాకుండా ఆసియా, ఆఫ్రికా, ఆస్ట్రేలియా ఖండాలు వ్యాపించి ఉన్నాయి. అందువల్ల ఇండియా మాత్రమే ఈ సముద్ర జలాలకు యజమాని కాదు. అంతర్జాతీయ నిబంధనల్ని అనుసరించి మాత్రమే ఇండియా వ్యవహరిస్తుంది. శ్రీలంకకు సమీపంలో, ఆ దేశ ఆర్థిక జోన్‌లో జరిగిన ఘటన ఇది. అందువల్ల భారత్‌కు ఏం సంబంధం లేదనేది నిపుణుల మాట. పైగా ఈ నౌకకు సంబంధించి ఎలాంటి రక్షణా సాయాన్ని ఇరాన్ కోరలేదు. ఒకపక్క యుద్ధం జరుగుతున్న సమయంలో ఆ నౌక ఇండియా జలాలను వదలాల్సింది కాదనేది మరికొందరి వాదన. ఇండియా తీరంలోనే ఉండుంటే ఈ దాడి తప్పే అవకాశం ఉండేదని కొందరి అభిప్రాయం.

## 3 వేల కోట్ల ఖర్చుతో మరో 5 ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ కొనుగోలు



**న్యూఢిల్లీ:** భారత అమ్ములపొదిలోకి మరిన్ని ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ రానున్నాయి. రష్యా తయారీకి చెందిన మిస్సైల్ రక్షణ వ్యవస్థను రెట్టింపు చేసుకోవాలని భారత్ యోచిస్తున్నది. దీనిలో భాగంగా మరో అయిదు కొత్త ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్‌ను కొనుగోలు చేసేందుకు భారత్ ఆసక్తిగా ఉన్నది. సుమారు 63 వేల కోట్ల ఖర్చుతో 5 ఎస్-400 డిఫెన్స్ సిస్టమ్స్‌ను కొనే ప్రతిపాదనకు రక్షణ శాఖ కార్యదర్శి ఓకే చెప్పినట్లు తెలుస్తోంది. డిఫెన్స్ ప్రొక్యూర్మెంట్ బోర్డు నేతృత్వంలో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అదనపు 5 ఎస్-400 డిఫెన్స్ సిస్టమ్స్‌తో.. భారత్ వాటి సంఖ్యను రెట్టింపు చేసుకోనున్నది.2018లో సుమారు 5.4 బిలియన్ల డాలర్లతో 5 ఎస్-400 సిస్టమ్స్‌కు భారత్ ఆర్డర్ ఇచ్చింది. ఇప్పటి వరకు మూడు సిస్టమ్స్ డెలివరీ అయ్యాయి. ఈ ఏడాది చివరి వరకు మరో రెండు సిస్టమ్స్ భారత్‌కు అందనున్నాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వల్ల ఎస్-400 సిస్టమ్స్ అప్పగింత ఆలస్యం అవుతున్నది. ఆపరేషన్ సింధూర్ సమయంలో ఎస్-400 సిస్టమ్ కీలకంగా వ్యవహరించిన విషయం తెలిసిందే.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక



# ప్రజలను ముంచే ..మూసీ అభివృద్ధి తగదు !

అభివృద్ధి పేరిట అరాచకాలు, దాని వెనక సంపాదన లక్ష్యాలు..తప్ప ప్రజల పక్షాన ఆలోచించే ప్రభుత్వాలు కానరావడం లేదు. ప్రజలకు ఏం చేస్తే బాగుపడతారన్న ఆలోచనలు చేయడం లేదు., తాయిలాలతో ఓట్లు దండుకుని పాలన చేసే రోజులు పోవాలి. స్వాతంత్ర్యం లభించి 79 ఏళ్లు పూర్తి కావస్తున్న వేళ .. ఇంకా పేదరికం తాండవించ డానికి పాలకుల దూరదృష్టి, చిత్తశుద్ధి లోపమే ప్రధాన కారణం. ప్రజల నుంచి పన్నుల రూపంలో వస్తున్న డబ్బును సమర్థంగా నిర్వహించడం లేదు. నేటికీ కిలో రూపాయి బియ్యం అందించడం ప్రజలను అవమాన పర్చడమే. పేదరికం పేరుతో నాలుగు రాళ్లు విదిలించి తమ పబ్బం గడుపుకోవడం, దాని వెనక ఉన్న అధికారదాహం గుర్తించాలి. పథకం ఏదైనా ప్రజలను మభ్య పెట్టడం ఒకటయితే..అధికారం అంటిపెట్టు కోవడం దాని లక్ష్యంగా మారింది. అన్నింటికి మించి తెలంగాణ రావాలని, కావాలని కొట్లాడిన ప్రజలంతా దగాపడ్డారు. మోసపోయారు. కానీ తెలంగాణ పేరుతో తీపికబుర్లు చెప్పిన వారంతా అందలం ఎక్కారు. కెసిఆర్ కుటుంబం ఇందులో ముందున్నది. లక్షల కోట్ల అప్పు మన నెత్తిన పెట్టి, అధికారం పోయినా తామే అభివృద్ధి చేశామని నంగనాచి కబుర్లు చెబుతోంది. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ వంటి ప్రాజెక్టుల పేరుతో ఊర్లు ఖాళీ చేయించారు. భూములు గుంజుకున్నారు. వారిని రోడ్డు పడేశారు. ఊళ్లకు ఊళ్లు మాయమయ్యాయి. ఆ ప్రాజెక్టుల్లో మా ఊరు ఉందని చూసుకుని మురిసేలా ..వారి జీవితాలను మాత్రం బాగు చేయాలేదు. ఏనాడు కూడా ఆ ప్రజల గురించి కెసిఆర్ ఆలోచించలేదు. ఫార్మాసిటీ పేరుతో కూడా అలాగే భూములను లాగేసుకున్నారు. ఇక కెసిఆర్‌ను తిట్టి, ఆయన తెలంగాణను అడ్డంగా దోచుకున్నాడని చెప్పి, ప్రజల మద్దతు పొంది అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి చేస్తున్నదేమిటి? ఆయన కూడా అదే దారిలో పాలన సాగిస్తున్నాడు. అన్నీ మంచే చేస్తున్నానని చెప్పే ప్రచార క్రమంలో ప్రజలను విస్మరిస్తున్నారు. ప్రజలను విస్మరించి, వారిని గోసపెట్టి చేపట్టే పనులతో ఏం బావరుకుందామని అనుకుంటున్నారో చెప్పాలి. హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంలో కానీ, మూసీ నుంచి మురికిని తరిమి వేయడంలో కానీ ప్రజలకు అభ్యంతరం ఉండదు. ఎక్కడో సర్దార్ సరోవర్ ప్రాజెక్టులో అత్యంత ఎత్తయిన పటేల్ విగ్రహాన్ని కట్టారని, హైదరాబాద్‌లో అంతకు మించి గాంధీ విగ్రహం కట్టడం లక్ష్యంగా చేస్తున్న ప్రయత్నంలో ఆంతర్యం బోధపడనిది కాదు. మూసీ అభివృద్ధి వరకు బాగానే ఉంది. కానీ భారీ విగ్రహాలతో సాధించేదేముంది. గాంధీకి భారీ విగ్రహం లేకుంటే ఆ మహాత్ముడికి వచ్చే నష్టం ఏమీ లేదు. కానీ ఈ విగ్రహం పేరుతో, మూసీ ప్రక్షాళన పేరుతో వేలాదిమంది ప్రజలను నిరాశ్రయులను చేయాలన్న కుటిల యత్నాలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిందే. మూసీ పరివాహక ప్రాంతంలో తరలించా లనుకుంటున్న ప్రజలకు ముందుగా ఎక్కడ ఇళ్లు నిర్మిస్తారో చెప్పండి. ఉన్న భూములను వేలం వేస్తూ పోతున్న రేవంత్ ప్రభుత్వం ఈ పేదలకు ఎక్కడ భూములు ఇస్తుందో ముందు చెప్పాలి. హైదరాబాద్ నగర అభివృద్ధిలో భాగంగా పేరుతో మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో చేపడుతున్న మూసీ నది అభివృద్ధి ప్రణాళిక కారణంగా ఎన్నివేల కుటుంటంబాలు రోడ్డున పడతాయో చెప్పాలి. ఖమ్మం జిల్లాలో రాత్రికి రాత్రి భూదాన్ భూముల పేరుతో ప్రజలను రోడ్డున పడేశారు. ఉన్న జాగాల్లోనే వారిని ఎందుకు ఉండనీయడం లేదు. కొత్తగా ఇందిరమ్మ ఇళ్లను కట్టిస్తామని చెప్పడం దగా చేయడం తప్ప మరోటి కాదు. ఉన్న భూములను అమ్ముకోవడం, ఉన్నావారిని ఖాళీ చేయించడం ద్వారా తెలంగాణ ప్రజలను రాచి రంపాన పెడుతున్న ఈ ప్రభుత్వ చర్యలను ప్రజలు నిలదీయాల్సిందే. నగరంలో మూసీ ప్రక్షాళన పేరుతో గాంధీ సరోవర్ ప్రాజెక్టు ప్రత్యేక ఆకర్షణగా ప్రచారం చేస్తున్నారు. మూసీ నదిని శుద్ధి చేసి, రివర్ ఫ్రంట్‌గా తీర్చిదిద్ది, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న ప్రభుత్వం సంకల్పం మంచిదే అయితే ప్రజలు కూడా స్వాగతిస్తారు. కానీ అభివృద్ధి పేరుతో వారి గూడును చెదరగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. నిజంగానే వారిని ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యం చేస్తే ప్రణాళిక గొప్పగా ముందుకు సాగుతుంది. మూసీ అభివృద్ధి మంచి సంకల్పమే అయితే ఖాళీ చేయించే వారికి భూమికి భూమి, ఇల్లుకు ఇల్లు, ఫ్లాట్‌కు ఫ్లాట్ ఎక్కడ ఇస్తారో ముందుగా ప్రకటించాలి. అక్కడ కాలనీలు అన్ని వసతులతో నిర్మించాలి. మీరు ఇవ్వాలను కుంటున్న పిచ్చుక గూడు ఇందిరమ్మ ఇళ్లతో ప్రజలను మభ్య పెట్టరాదు. మూసీ నదిని శుద్ధి చేయాల్సిందే. ఈకంపును దూరం చేయాల్సిందే. పర్యావరణ పునరుద్ధరణ జరగల్సిందే. వరద నియంత్రణ చేయల్సిందే. పర్యాటకాభివృద్ధి కూడా రావాల్సిందే. ఇవన్నీ నగర ప్రజలు కోరుకుంటున్నవే. మీరు చేస్తానంటే వద్దని అనడం లేదు. కానీ ప్రజలను ఏమార్చి వారిని తరిమి కొట్టి ఇదంతా చేయడం ద్వారా



వచ్చే ప్రయోజనాలను పొందాలన్న యత్నం మాత్రం సరికాదు. గత కొన్ని దశాబ్దాలుగా మూసీ కాలుష్యానికి గురైందన్నది కళ్లకు కనిపిస్తున్న నిజం. ప్రభుత్వం ప్రకటిస్తున్న మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి కేవలం కార్పోరేట్ ప్రయోజనాలకే అన్న అపోహ ఉంది. అయితే మూసీ వెంట ఉన్న ప్రజల నివాస హక్కులు, జీవనోపాధి, భద్రత గాలికి వదిలేసి ముందుకు సాగాలన్న నిరంకుశ విధానమే సరికాదు. దీనినే ప్రతి ఒక్కరు ప్రశ్నిస్తున్నారు. అభివృద్ధి పేరుతో ప్రజల గూడును, ఇంటితో వారికున్న అనుబంధాన్ని నిరంకుశంగా తొలగిస్తామంటే కుదరదు. హైదరాబాద్ నగరంలో మొత్తం 55 కిలోమీటర్ల పరిధిలో మూసీని శుభ్రపరిచి పునరుద్ధరించాలన్న సంకల్పాన్ని అక్కడ నివసిస్తున్న ప్రజలు కూడా స్వాగతించేలా కార్యాచరణ ఉండాలి. వారిని కూడా ఈ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలి. ఇక్కడ నివసిస్తున్న వారిని తరలిస్తే..మూసీ కంపు నుంచి బయట పడ్డామన్న భావన ప్రజల్లో రావాలి. అంతకన్నా మంచి ప్రాంతంలో వారికి ఇల్లు కట్టించి ఇవ్వాలి. ఆకర్షణీయమైన మూసీ ప్రాజెక్టులో ప్రజలను ఇబ్బందులకు గురిచేయకుండా కాపాడే ప్రణాళిక ఉండాలి. పునరావాసం అన్నది మూసీ ప్రక్షాళనకు మించిన ప్రాజెక్టులా ఉండాలి. ఇక్కడినుంచి తరలించిన వారు నివసించే ప్రాంతం మరో ప్రత్యేక పర్యాటక ప్రాంతంగా మారాలి. ఒక నివాసాన్ని కూల్చడం సులభం. కానీ ఒక సమాజాన్ని మళ్లీ నిర్మించడం కష్టసాధ్యం. పునరావాసం అంటే కేవలం కొత్త ఇల్లు కట్టివ్వడం కాదు. అదే పరిసరాల్లో ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం, రవాణా సౌకర్యాలు కల్పించడం కూడా అంతే అవసరం. లేకపోతే ప్రజలు మానసికంగా కృంగి కృశించి పోతారు. గతంలో జరిగిన అనుభవాల దృష్ట్యా మూసీ పరివాహకంలో ప్రజలను తరలించే ప్రక్రియ పారదర్శకంగా సాగాలి. వారికి ఉత్తేజాన్ని కలిగించేలా ఉండాలి. ఈ ప్రాజెక్టులో భాగమైనందుకు వారంతా ఆనందించేలా ఉండాలి. అంతేకానీ రోడ్డున పడేసే కార్యక్రమం కారాదు. అప్పుడు కెసిఆర్ పాలనకు, రేవంత్ పాలనకు తేడాలేదన్న భావన కలుగుతుంది. ఆ ఒక్కటి చాలు చితి పెట్టడానికి అని గుర్తించాలి.

---

## ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ

**• దిగుమతుల సుంకాలను తిరిగి చెల్లించాల్సిందే • అమెరికన్ ట్రేడ్ కోర్టు తీర్పు**



**వాషింగ్టన్,మార్చి5:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. దిగుమతులపై విధించిన సుంకాలను తిరిగి చెల్లించాల్సిందేనని ట్రేడ్ కోర్టు తీర్పు ఇచ్చింది. ఇటీవల 1977 అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం కింద ట్రంప్ విధించిన భారీ టారిఫ్‌లను సుప్రీం కోర్టు రద్దు చేసింది. ఇకపై ఈ టారిఫ్‌ల వసూళ్లు నిలిపివేయాలని కోర్టు అధికారులకు ఆదేశించింది. అయితే, ఇప్పటికే వసూలు చేసిన సుంకాలను తిరిగి ఇవ్వాలా లేదా అన్న అంశంపై స్పష్టత ఇవ్వలేదు. తాజాగా ట్రేడ్ కోర్టు తీర్పుతో ఆ విషయంపై స్పష్టత వచ్చింది. అట్మస్ ఫిల్ట్రేషన్ అనే సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయమూర్తి రిచర్డ్ ఈటన్, ఈ సుంకాలు చెల్లించిన దిగుమతిదారులు రీఫండ్ పొందేందుకు అర్హులని పేర్కొన్నారు. అలాగే టారిఫ్‌ల రీఫండ్‌కు సంబంధించిన కేసులను తానే పర్యవేక్షిస్తానని తెలిపారు. అమెరికాలోకి దిగుమతయ్యే వస్తువులపై విధించిన సుంకాలు సాధారణంగా 'లిక్విడేషన్' అనే పక్రియ ద్వారా ఖరారు అవుతాయి. ఈ పక్రియలో కస్టమ్స్ అధికారులు నిర్ణయించిన సుంకాలపై దిగుమతిదారులు అభ్యంతరం వ్యక్తం చేయడానికి 180 రోజుల గడువు ఉంటుంది. ఆ గడువు దాటితే నిర్ణయించిన మొత్తాన్ని చెల్లించాల్సిందే. ఇప్పటికే లిక్విడేషన్ పక్రియ పూర్తయిన దిగుమతుల విషయంలో కూడా టారిఫ్‌లు లేకుండా కొత్తగా లెక్కలు చేయాలని సూచించింది. ఇదిలా ఉండగా, ప్రపంచ దేశాలపై సుమారు 15 శాతం వరకు కొత్త సుంకాలను విధించే ప్రతిపాదన ఈ వారం అమల్లోకి రావొచ్చని అమెరికా ఆర్థిక శాఖ కార్యదర్శి స్కాట్ బెసెంట్ తెలిపారు.

## మరోమారు సోనూసూద్ ఉదారత



**ముంబై,మార్చి5:** కరోనా కష్టకాలంలో నటుడు సోనూసూద్ దేశవ్యాప్తంగా ప్రజలను ఎంతగా ఆదుకున్నారో తెలిసిందే! వలస కార్మికులకు అండగా నిలిచారు. ఎంతో మందికి ఉపాధి చూపించారు. విదేశాల్లో చిక్కుకున్న వారిని ప్రత్యేక విమానాల ద్వారా తమ ఇళ్లకు చేర్చారు. ఇలా ఆపదలో ఉన్న వారికి 'నేనున్నా' అంటూ అండగా నిలుస్తూ.. తనలోని మానవత్వాన్ని చాటుకున్నారు. ఇప్పుడు యుద్ధ పరిస్థితుల కారణంగా విమాన సర్వీసులు రద్దు కావడంతో దుబాయ్‌లో చిక్కుకుపోయిన ప్రయాణికులకు ఆయన సాయం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అక్కడ ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఉచితంగా వసతి కల్పిస్తామని ప్రకటన చేశారు. ఏ దేశస్థులైనా సరే, ఎలాంటి షరతులు లేకుండా ఈ సదుపాయం ఉపయోగించుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేశారు. 'కష్ట సమయంలో మనసున్న మనిషిగా ముందుకు రావడం ఎంతో అవసరం. సహాయం అవసరమైనవారు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా డిటైల్స్‌తో మెసేజ్ చేయండి. మా టీమ్ తక్షణమే స్పందిస్తారు' అని ఆయన పోస్ట్‌లో పేర్కొన్నారు. తనను సంప్రదిస్తే వారికి అక్కడే ఉచిత వసతిని సమకూరుస్తానని ప్రకటించారు.

## తగ్గేదే లేదంటున్న ఇరాన్


**ఇజ్రాయిల్, అమెరికాలకు దీటుగా జవాబు**

**మిస్సైళ్లు, డ్రోన్‌లతో విరుచుకు పడుతున్న ఇరాన్**

**చైనా సహకారంతోనే అంటూ..అంతర్జాతీయ కథనాలు**



**టెహ్రాన్,మార్చి5:** ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడుల నేపథ్యంలో ఇరాన్ ఇటీవల దీటుగా బదులిస్తోంది. దాడుల్లో ఎక్కడా తగ్గడం లేదు. తమ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీ మృతి అనంతరం మధ్య ప్రాచ్య దేశాలపై ఇరాన్ భీకర దాడులు చేపట్టింది. భారీ ఆయుధాలతో విరుచుకుపడుతూ పశ్చిమాసియా దేశాలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఓవైపు ఇరాన్ వద్ద ఆయుధ నిల్వలు తగ్గిపోతున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. మరోవైపు.. ఇజ్రాయెల్, అమెరికా ఆస్తులే కాకుండా యూఏఈ, ఒమన్, బహ్రెయిన్, సౌదీ అరేబియా వంటి 10 దేశాలపై ఇరాన్ ఏకధాటిగా దాడిచేస్తున్న విధానాన్ని చూస్తే ఆ దేశం వద్ద భారీ క్షిపణులు, డ్రోన్లు ఉన్నాయనే సందేహం తలెత్తకమానదు. అయితే.. దశాబ్దాలుగా ఆ దేశం ఎంతో కృషిచేసి ఇంత భారీఎత్తున ఆయుధ సామగ్రిని నిర్మించుకుంది. మరి ఆ దేశం ఆయుధగారాన్ని పెంచుకోవడంలో చైనా హస్తం ఉందని అంతర్జాతీయ మీడియా కథనాల ద్వారా స్పష్టమవుతోంది. ఆ మీడియా నివేదికల ప్రకారం.. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు ముందే ఇరాన్‌కు చైనా ఆయుధాలను సరఫరా చేసినట్టు తెలుస్తోంది. వీటిలో ఆయుధాల్లో షాహిద్ క్లాస్ కామికేజ్ డ్రోన్ల నుంచి ఫత్తాహ్ క్లాస్ హైపర్‌సోనిక్ మిసైల్స్ వరకు ఇరాన్ భద్రతా వ్యూహంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. సుదూర ప్రాంతాల నుంచి శత్రు దేశాలపై దాడిచేయగల సామర్థ్యాన్ని ఇవి కలిగి ఉంటాయి. అయితే.. ఇరాన్ ఈ ఆయుధాలను అభివృద్ధి చేసుకోవడంలో చైనా పాత్ర ఎంతమేర ఉందనేదానిపై స్పష్టత లేదు. ఇక.. గత శుక్రవారం ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికాలు దాడిచేసి.. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీని హతమార్చిన సంగతి తెలిసిందే. ఆ ఘటన తర్వాత ఇరాన్‌కు ప్రమాదకర ఆయుధాలను, అదనపు రక్షణ ఎలా పొందాలో చైనా వివరించిందని మధ్యప్రాచ్యంలోని ఓ మీడియా సంస్థ నివేదించింది. ఇదిలా ఉండగా.. చైనా తయారుచేసిన సీఎం 302 యాంటీ షిప్ క్షిపణుల కొనుగోలుపై ఇరాన్-చైనా ఒప్పందం



చేసుకోవాలనుకున్నట్టు రాయిటర్స్ తన కథనంలో రాసుకొచ్చింది. ఇక.. ఇరాన్ ప్రస్తుతం ఉపయోగిస్తున్న ఆయుధాలలో ఎక్కువ భాగం ఆ దేశంలోనే ఉత్పత్తి అయినవే అయినప్పటికీ.. వాటిలో చాలావరకు చైనా పాత డిజైన్ల ఉత్పత్తులు లేదా చైనా తయారీ భాగాలపై ఆధారపడి ఇరాన్ రూపొందించుకుని ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే.. కొన్నేళ్లుగా ఇరాన్ ఆయుధగార నిర్మాణంలో చైనా కీలకంగా వ్యవహరి స్తోంది. ఈ నేపథ్యంలో డ్రాగన్ దేశం సాయంలేకుండా.. ఇరాన్ ఇంత పెద్దఎత్తున క్షిపణులు, డ్రోన్ల సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం అసాధ్యమని అంతర్జాతీయ నిపుణులు భావిస్తున్నారు. కాగా.. ఇరాన్‌కు1979-1989 కాలంలో తొలిసారి ఆయుధా లు సరఫరా చేసింది చైనా. పశ్చిమ దేశాలు విధించిన ఆయుధ నిషేధాల నడుమ 1986లో హై 2, సీ 801 యాంటీ షిప్ వ్యవస్థలను నాడు చైనా సరఫరా చేసింది. ఇరాన్‌కు చైనా అతిపెద్ద ఆయుధ సరఫరాదారుల్లో ఒకటని స్టాక్‌హోమ్ పీస్ ఇన్‌స్టిట్యూట్ తెలిపింది. విమానాలు, క్షిపణులు, తుపాకీ వ్యవస్థలు సహా రక్షణ పరికరాలను అందించిందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. 2005లో ఇంటర్నేషనల్ ఆటోమిక్ ఎనర్జీ ఏజెన్సీ ఇరాన్ అణు వ్యాప్తి నిరోధక ఒప్పందం పాటించలేదనే కారణంగా ఇరాన్‌కు చైనా ఆయుధ సామగ్రి సరఫరాను నిలిపివేసింది. అమెరికా ఆంక్షలు చైనాఆయుధవిక్రయాలను మరింత నియంత్రించాయి.

# డికాక్ చేసిన ఒకే ఒక్క తప్పు వరల్డ్ కప్ నుంచి సౌతాఫ్రికా అవుట్




కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన టీ20 వరల్డ్ కప్ 2026 మొదటి సెమీఫైనల్ పోరులో న్యూజిలాండ్ జట్టు సంచలన విజయం సాధించింది. సౌతాఫ్రికాను 9 వికెట్ల తేడాతో మట్టికరిపించి దర్జాగా ఫైనల్లో అడుగుపెట్టింది. అయితే, ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా ఓటమికి ఆ జట్టు స్టార్ వికెట్ కీపర్ క్వింటన్ డికాక్ చేసిన ఒక చిన్న పొరపాటే ప్రధాన కారణమని విశ్లేషకులు భావిస్తున్నారు. మ్యాచ్ ఆరంభంలోనే డికాక్ తీసుకున్న ఒక తప్పుడు నిర్ణయం ఆ జట్టును టోర్నీ నుంచే బయటకు పంపేసింది.టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా 20 ఓవర్లలో 8 వికెట్లకు 169 పరుగులు చేసింది. అనంతరం టార్గెట్ ఛేదనలో న్యూజిలాండ్ ఓపెనర్లు ఫిన్ అలెన్, టిమ్ సీఫెర్ట్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. అయితే కివీస్ ఇన్నింగ్స్ రెండో ఓవర్లోనే ఒక ఆసక్తికర ఘట్టం చోటుచేసుకుంది. కగిసో రబడా వేసిన మొదటి బంతిని సీఫెర్ట్ భారీ షాట్ ఆడబోగా, అది టాప్ ఎడ్జ్ తీసుకుని గాల్లోకి లేచింది. ఆ సమయంలో డీప్ ఫైన్ లెగ్ వద్ద ఉన్న డెవాల్డ్ బ్రెవిస్ ఆ క్యాచ్ పట్టేందుకు సిద్ధమయ్యాడు. కానీ వికెట్ల వెనుక ఉన్న డికాక్ నేను పడతాను అంటూ అరుస్తూ వెనక్కి పరుగెత్తాడు. తీరా బంతి దగ్గరకు వెళ్లేసరికి దానిని అందుకోలేక క్యాచ్ వదిలేశాడు.నిజానికి ఆ క్యాచ్ బ్రెవిస్‌కు చాలా సులభం అయ్యేది. కానీ డికాక్ అనవసరంగా జోక్యం చేసుకోవడం వల్ల ఆ సువర్ణావకాశం చేజారింది. ఆ సమయంలో సీఫెర్ట్ కేవలం 11 పరుగుల వద్దే ఉన్నాడు. దొరికిన లైఫ్ లైన్ సీఫెర్ట్ వృధా చేయలేదు. ఆ తర్వాత రెచ్చిపోయి ఆడి 33 బంతుల్లోనే 58 పరుగులు బాదాడు. అటు ఫిన్ అలెన్ కూడా 33 బంతుల్లోనే అజేయ సెంచరీ (100లి) సాధించడంతో న్యూజిలాండ్ కేవలం 12.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. ఒకవేళ ఆ క్యాచ్ పట్టి ఉంటే కివీస్ ఒత్తిడిలో పడేదని, ఫలితం మరోలా ఉండేదని దక్షిణాఫ్రికా ఫ్యాన్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విజయంతో న్యూజిలాండ్ రెండోసారి టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరుకుంది. మార్చి 8న అహ్మదాబాద్‌లో జరిగే ఫైనల్ పోరులో భారత్ లేదా ఇంగ్లాండ్‌తో కివీస్ తలపడనుంది. సౌతాఫ్రికా మాత్రం మరోసారి సెమీస్ గండం దాటలేక చోకర్స్ ముద్రను అలాగే ఉంచుకుంది. ఒక క్యాచ్ మ్యాచ్‌ను ఎలా మారుస్తుందో చెప్పడానికి ఈ ఘటనే ఒక నిదర్శనం.నిజానికి ఆ క్యాచ్ బ్రెవిస్‌కు చాలా సులభం అయ్యేది. కానీ డికాక్ అనవసరంగా జోక్యం పరుగుల వద్దే ఉన్నాడు. దొరికిన లైఫ్ లైన్ సీఫెర్ట్ వృధా చేయలేదు. ఆ తర్వాత రెచ్చిపోయి ఆడి 33 బంతుల్లోనే 58 పరుగులు బాదాడు. అటు ఫిన్ అలెన్ కూడా 33 బంతుల్లోనే అజేయ సెంచరీ (100లి) సాధించడంతో న్యూజిలాండ్ కేవలం 12.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. ఒకవేళ ఆ క్యాచ్ పట్టి ఉంటే కివీస్ ఒత్తిడిలో పడేదని, ఫలితం మరోలా ఉండేదని దక్షిణాఫ్రికా ఫ్యాన్స్ ఆవేదన వ్యక్తరేస్తున్నారు.

## : 33 బంతులు.. 10 ఫోర్లు.. 8 సిక్సర్లు..కేవలం 4 డాట్ బాల్స్.. అలెన్ కొట్టిన కొట్టుడికి రికార్డులన్నీ బద్దలు




టీ20 వరల్డ్ కప్ 2026 క్లైమాక్స్‌కు చేరుకున్న వేళ క్రికెట్ ప్రపంచం ఊహించని ఒక విధ్వంసకర ఇన్నింగ్స్‌ను చూసింది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన మొదటి సెమీఫైనల్‌లో న్యూజిలాండ్ ఓపెనర్ ఫిన్ అలెన్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. కేవలం 33 బంతుల్లోనే సెంచరీ బాది టీ20 వరల్డ్ కప్ చరిత్రలోనే ఫాస్టెస్ట్ సెంచరీ రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఈ మెరుపు ఇన్నింగ్స్‌తో అలెన్ తన జట్టును దర్జాగా ఫైనల్‌కు చేర్చడమే కాకుండా, ఎన్నో ఏళ్ల రికార్డులను తుడిచిపెట్టేశాడు.ఫిన్ అలెన్ విధ్వంసం ఏ రేంజ్‌లో సాగిందంటే.. తన ఇన్నింగ్స్‌లో మొత్తం 10 ఫోర్లు, 8 భారీ సిక్సర్లు బాదాడు. అయితే ఈ ఇన్నింగ్స్‌లో మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. అలెన్ కేవలం బౌండరీలపైనే కాకుండా సింగిల్స్, డబుల్స్ తీయడంలోనూ చాలా చురుగ్గా వ్యవహరించాడు. తను ఆడిన 33 బంతుల్లో కేవలం 4 బంతులు మాత్రమే డాట్ బాల్స్ కావడం విశేషం. అలెన్ లాంటి హిట్టర్ ఇంత తక్కువ డాట్ బాల్స్ ఆడటం ఒక రికార్డుగా చెప్పుకోవచ్చు. అయితే, ఈ విషయంలో టీమిండియా రన్ మెషీన్ విరాట్ కోహ్లీ నెలకొల్పిన ఒక అరుదైన రికార్డును మాత్రం అలెన్ అందుకోలేకపోయాడు.గణాంకాల ప్రకారం.. టీ20 వరల్డ్ కప్ సెమీఫైనల్ లేదా ఫైనల్ మ్యాచుల్లో కనీసం 30 బంతులు ఆడిన బ్యాటర్లలో అత్యంత తక్కువ డాట్ బాల్స్ ఆడిన రికార్డు విరాట్ కోహ్లీ పేరిట ఉంది. 2014 సెమీఫైనల్‌లో సౌతాఫ్రికా పైనే కోహ్లీ 44 బంతుల్లో 72 పరుగులు చేసినప్పుడు, కేవలం 3 డాట్ బాల్స్ మాత్రమే ఆడాడు. ఫిన్ అలెన్ 4 డాట్ బాల్స్ ఆడటంతో కేవలం ఒక్క బంతి తేడాతో విరాట్ రికార్డును సమం చేసే అవకాశాన్ని త్రుటిలో కోల్పోయాడు. అయినప్పటికీ వరల్డ్ కప్ నాకౌట్ మ్యాచుల్లో అత్యంత ప్రభావవంతమైన ఇన్నింగ్స్‌ల జాబితాలో అలెన్ రెండో స్థానానికి చేరుకున్నాడు.మ్యాచ్ విషయానికి వస్తే.. మార్చి 4న జరిగిన ఈ పోరులో సౌతాఫ్రికా నిర్దేశించిన 170 పరుగుల లక్ష్యాన్ని న్యూజిలాండ్ కేవలం 12.5 ఓవర్లలోనే ఊదేసింది. ఫిన్ అలెన్ సెంచరీకి తోడు మరో ఓపెనర్ టిమ్ సీఫెర్ట్ (58) కూడా చెలరేగడంతో కివీస్ 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ విజయంతో న్యూజిలాండ్ రెండోసారి టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌కు అర్హత సాధించింది. ఈ రికార్డుల సెంచరీతో ఫిన్ అలెన్ ఇప్పుడు క్రికెట్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారాడు.

## వాంఖడే వార్..







ముంబైలోని వాంఖడే స్టేడియం నేడు ఒక హై-వోల్టేజ్ పోరాటానికి సిద్ధమైంది. టీ20 వరల్డ్ కప్ 2026 రెండో సెమీఫైనల్‌లో భారత్, ఇంగ్లాండ్ జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. బ్యాటర్లకు స్వర్గధామం లాంటి ఈ పిచ్‌పై భారీ స్కోర్లు నమోదయ్యే అవకాశం ఉన్నప్పటికీ, అసలు మ్యాచ్ ఫలితాన్ని నిర్ణయించేది మాత్రం బౌలర్లే. భారత్-ఇంగ్లాండ్ మధ్య జరిగిన గత టీ20 రికార్డులను పరిశీలిస్తే, ఇరు జట్ల బ్యాటర్లను వణికించిన ఐదుగురు బౌలర్లు ఈ మ్యాచ్‌లో కీలకం కానున్నారు. వీరిలో ఎవరి మ్యాజిక్ వాంఖడేలో పండుతుందో అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. 1. క్రిస్ జోర్డాన్ ఇంగ్లాండ్ స్టార్ పేసర్ క్రిస్ జోర్డాన్ పేరు వింటే భారత బ్యాటర్లకు కొంచెం వణుకు పుట్టడం ఖాయం. ముఖ్యంగా డెత్ ఓవర్లలో ఇతను వేసే ఖచ్చితమైన యార్కర్లు, తెలివైన స్లోయర్ బంతులు వికెట్లను టార్గెట్ చేస్తాయి. 2017 నుంచి 2024 వరకు భారత్‌పై 16 మ్యాచ్‌ల్లో ఏకంగా 24 వికెట్లు పడగొట్టాడు. అద్భుతంగా బౌలింగ్ చేయగలడు. వాంఖడే వంటి చిన్న మైదానంలో జోర్డాన్ బౌలింగ్ ఇంగ్లాండ్‌కు ప్రధాన బలం. 2. హార్దిక్ పాండ్యా టీమిండియా గబ్బర్ సింగ్ హార్దిక్ పాండ్యా కేవలం బ్యాట్‌తోనే కాదు, బంతితోనూ ఇంగ్లాండ్‌ను ముప్పుతిప్పలు పెడుతుంటాడు. కీలకమైన బ్రేక్-త్రూలు అందించడంలో హార్దిక్ తర్వాతే ఎవరైనా. ఇంగ్లాండ్‌పై ఇప్పటివరకు 19 ఇన్నింగ్స్‌ల్లో 19 వికెట్లు తీశాడు. బంతిని రెండు వైపులా స్వింగ్ చేయగలగడం, ఇబ్బంది పెట్టడం ఇతని శైలి. సెమీస్ లాంటి బిగ్ మ్యాచ్‌లో హార్దిక్ స్పెల్ టీమిండియాకు చాలా ముఖ్యం. 3. వరుణ్ చక్రవర్తి ప్రస్తుతం అదిరిపోయే ఫామ్‌లో ఉన్న వరుణ్ చక్రవర్తి, తన మిస్టరీ స్పిన్‌తో ఇంగ్లాండ్ బ్యాటర్లకు చుక్కలు చూపించేందుకు సిద్ధమయ్యాడు. బంతిని ఏ వైపు తిప్పుతాడో తెలియక ఇంగ్లీష్ ప్లేయర్లు తలలు పట్టుకుంటున్నారు. కేవలం 5 మ్యాచ్‌ల్లోనే 14 వికెట్లు తీసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. తన వేరియేషన్స్‌తో బ్యాటర్లను బురిడీ కొట్టించగలడు. వాంఖడే పిచ్‌పై స్పిన్ తిరిగితే వరుణ్ ఆపడం ఎవరితరం కాదు. 4. ఆదిల్ రషీద్ లెగ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ ఇంగ్లాండ్ జట్టుకు ఒక నమ్మకమైన బౌలర్. మిడిల్ ఓవర్లలో పరుగుల వేగాన్ని తగ్గించడంలో ఇతను దిట్ట. భారత్‌పై ఇప్పటివరకు 14 వికెట్లు పడగొట్టాడు. వికెట్ తీయకపోయినా, డాట్ బాల్స్ వేస్తూ బ్యాటర్లపై ఒత్తిడి పెంచుతాడు. భారత బ్యాటర్లు రషీద్‌ను ఎలా ఎదుర్కొంటారనే దానిపైనే మన గెలుపు ఆధారపడి ఉంటుంది. 5. యుజ్వేంద్ర చాహల్ ప్రస్తుత జట్టులో లేకపోయినా, ఇంగ్లాండ్‌పై యుజ్వేంద్ర చాహల్ రికార్డు చూస్తే ఎవరైనా షాక్ అవ్వాల్సిందే. చారిత్రక 6 వికెట్ల స్పెల్ ఇంగ్లాండ్‌ను ఇప్పటికీ వెంటాడుతూనే ఉంటుంది. ఇంగ్లాండ్‌పై 16 వికెట్లు తీశాడు. ఒకే మ్యాచ్‌లో 25 పరుగులిచ్చి 6 వికెట్లు తీసిన రికార్డు ఇతని సొంతం. గాల్లో బంతిని ఫ్లైట్ చేస్తూ బ్యాటర్లను షాట్లకు ప్రేరేపించి వికెట్లు తీయడం చాహల్ స్టైల్.

# ఆదాయపు పన్నులో ఈ 8 రకాల నోటీసుల గురించి మీకు తెలుసా మీకు కూడా వచ్చిందా





: భారతదేశంలో ఆదాయపు పన్ను రిటర్న్లు (దాఖలు చేసే వ్యక్తులకు తరచుగా ఆదాయపు పన్ను శాఖ నుండి నోటీసులు అందుతాయి. ఈ నోటీసులను వివిధ కారణాల వల్ల పంపవచ్చు. ప్రతి నోటీసుకు వేరే అర్థం ఉంటుంది. అందువల్ల భయపడాల్సిన అవసరం లేదు. అదనపు సమాచారం లేదా స్పష్టత కోసం ఆదాయపు పన్ను శాఖ కూడా చాలా నోటీసులను పంపుతుంది. అందుకే ప్రతి నోటీసు ఉద్దేశ్యం భిన్నంగా ఉంటుంది.ఆదాయపు పన్ను సెక్షన్ 142(1) నోటీసు: మీ రిటర్న్‌లో చేసిన క్లెయిమ్‌లకు మద్దతుగా పన్ను అధికారి అదనపు సమాచారం లేదా పత్రాలను కోరినప్పుడు ఆదాయపు పన్ను సెక్షన్ 142(1) నోటీసు పంపుతుంది. మీరు దాఖలు చేసిన రిటర్న్‌కు సంబంధించి శాఖ అదనపు సమాచారం కోరినప్పుడు ఈ పరిస్థితి తలెత్తుతుంది. అదనంగా ×= దాఖలు చేయడంలో విఫలమైనందుకు కూడా ఈ నోటీసు పంపుతుంది.ఆదాయపు పన్ను సెక్షన్ 133(6) నోటీసు: మీ ఆదాయం ప్రాథమిక మినహాయింపు పరిమితిని మించిపోయినప్పుడు, మీరు ఇంకా మీ ఐటీఆర్ దాఖలు చేయనప్పుడు ఆదాయపు పన్ను విభాగం 133(6) నోటీసు పంపుతుంది. మీ ఐటీఆర్‌లో మీ ఆదాయం సరిగ్గా నివేదించబడనప్పుడు లేదా మీ ఖర్చులు మీ ఆదాయం కంటే గణనీయంగా ఎక్కువగా ఉన్నట్లు కనిపించినప్పుడు కూడా నోటీసు రావచ్చు.మీరు ఇలా చేశారంటే ప్రతి నెల మీ అకౌంట్లో రూ.5000 జమ.ఆదాయపు పన్ను సెక్షన్ 143(1) నోటీసు: ఆదాయపు పన్ను సెక్షన్ 143(1) నోటీసులో మీరు దాఖలు చేసిన రిటర్న్‌లోని లెక్కలతో దాని ఆదాయ లెక్కలు సరిపోతాయో లేదో శాఖ మీకు తెలియజేస్తుంది. ఈ నోటీసు తరచుగా సమాచారం కోసం మాత్రమే అందజేస్తారు.ఆదాయపు పన్ను సెక్షన్ 143(2) నోటీసు: సెక్షన్ 143(1) నోటీసు తర్వాత ఆదాయపు పన్ను సెక్షన్ 143(2) నోటీసు జారీ చేస్తుంది. మీరు సెక్షన్ 143(1) నోటీసుకు స్పందించనప్పుడు లేదా మీ ప్రతిస్పందన సంతృప్తికరంగా ఉంటే ఈ నోటీసు అందుతుంది. ఈ నోటీసు తరచుగా వివరాలను అభ్యర్థిస్తుంది.ఆదాయపు పన్ను సెక్షన్ 148 నోటీసు: మీరు మీ ఆదాయంలో కొంత భాగాన్ని దాచిపెట్టారని లేదా మీ ఆదాయానికి సంబంధించి తప్పుడు సమాచారాన్ని అందించారని డిపార్ట్‌మెంట్ విశ్వసించినప్పుడు ఆదాయపు పన్ను సెక్షన్ 148 నోటీసు పంపుతుంది.ఆదాయపు పన్ను సెక్షన్ 245 నోటీసు: ఆదాయపు పన్ను విభాగం 245 నోటీసును కేవలం సమాచారం కోసం శాఖ జారీ చేస్తుంది. ఉదాహరణకు మీరు ఒక సంవత్సరంలో వాపసు అందుకుంటే, మరొక సంవత్సరంలో పన్ను చెల్లించాల్సి ఉంటే ఆ పెండింగ్ పన్నుకు వ్యతిరేకంగా శాఖ మీ వాపసును సర్దుబాటు చేయవచ్చు. దీని గురించి మీకు తెలియజేయడానికి శాఖ ఈ నోటీసును జారీ చేస్తుంది.ఆదాయపు పన్ను సెక్షన్ 156 నోటీసు: అసెస్‌మెంట్ సంవత్సరం పూర్తయిన తర్వాత పన్ను, వడ్డీ లేదా జరిమానా మొత్తాలు చెల్లించాల్సి ఉంటే మీకు డిమాండ్ నోటీసు పంపుతుంది. ఈ నోటీసు ఆదాయపు పన్ను సెక్షన్ 156 నోటీసు కిందకు వస్తుంది.ఆదాయపు పన్ను సెక్షన్ 139(9) నోటీసు: మీరు దాఖలు చేసిన ఐటీఆర్‌లో ఏదైనా లోపం లేదా లోపం కనిపిస్తే దానిని డిఫెక్టివ్ రిటర్న్ అంటారు. ఈ నోటీసును డిపార్ట్‌మెంట్ పంపుతుంది. దానిని సరిదిద్దడానికి మీకు అవకాశం ఇస్తుంది.

## కాస్త పెట్టుబడి పెట్టగలిగితే లక్షల సంపాదించే బిజినెస్ ఇది! డిమాండ్‌కు కొదవే లేదు



ఈ ఉద్యోగాలు ఏం చేస్తాం.. గొడ్డు జాకిరీ అని ఫీల్ అయ్యే చాలా మందికి ఉండే ఆలోచన ఏంటంటే.. ఒక మంచి బిజినెస్ చేయాలని. కానీ అందరికి దగ్గర పెట్టుబడికి పైసలు ఉండవు. అప్పటి వరకు జాబ్‌తో వారి చుట్టు అల్లుకుపోయిన ఖర్చులు, ఫ్యామిల రీజన్స్‌తో కొత్తగా వ్యాపారం మొదలుపెట్టి రిస్క్ చేయలేరు. అయితే రిస్క్ అయినా పర్లేదు బిజినెస్ చేయాల్సిందే అనే మొండి పట్టుదలతో కొంతమంది ఉంటారు. అలాంటి వారు మీరైతే.. మీ వద్ద కాస్త పెట్టుబడి పెట్టే స్థోమత ఉంటే ఓ సూపర్ బిజినెస్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం..డెయిర్ ఫామ్ బిజినెస్.. చాలా మంది ఇది రైతులు చేసే పాల వ్యాపారం అనుకుంటారు. కానీ, ఇప్పుడు ట్రెండ్ మారింది. డెయిరీ ఫామ్ అంటే ఇప్పుడు లక్షలు కురిపించే ఓ బంగారు బాతు. సరిగ్గా ప్లాన్ చేయాలే కానీ ఇందులో చాలా డబ్బు ఉంది. ఎందుకంటే ప్రస్తుతం ఉన్న జనాభాకు పాలు, పాల ఉత్పత్తులు తీర్చడం ఆల్రెడీ ఈ వ్యాపారంలో ఉన్న వారి వల్ల అవ్వడం లేదు. పాలకు, పాల పదార్థాలకు అంత విపరీతమైన డిమాండ్ ఉంది. ఈ డిమాండ్‌ను కాస్త తీరుస్తూ.. డబ్బు సంపాదించాలంటే డెయిరీ ఫామ్ ఇప్పుడు ఓ గోల్డెన్ ఆపర్చునిటీ.అయితే డెయిరీ ఫామ్‌ను మరీ భారీ ఎత్తున కాకుండా ఓ 20 గేదెలతో స్టార్ట్ చేయడం మంచిది. అలాగే మీరే పూర్తిగా పని చేయాల్సిన అవసరం లేకుండా బీహార్, మహారాష్ట్ర నుంచి ఓ జంటను ఏడాదికి ఇంత అని మాట్లాడుకొని ఫామ్‌లో పనికి పెట్టొచ్చు. వారు నిత్యం అక్కడే ఉండటం వల్ల పని సాఫీగా సాగుతుంది. అయితే ఈ బిజినెస్ స్టార్ట్ చేసేందుకు షెడ్డు నిర్మాణం, గేదెల కొనుగోలు, దాణా, పని వారికి అంతా కలిపి ఓ రూ.10 లక్షలు ఆరంభ పెట్టుబడిగా అవుతుంది. సొంత భూమి ఉంటే ఓకే.. లేదంటే లీజ్‌కు తీసుకునేందుకు మరి కొంత ఖర్చు అవుతుంది. మరి మీ దగ్గర రూ.10 లక్షలు ఉన్నా, లేదా లోన్ తీసుకొని అయినా ఈ బిజినెస్‌ను ప్రారంభించి, అకింతభావంతో కష్టపడి పని చేస్తే మంచి లాభాలు చూడొచ్చు. పైగా ఈ బిజినెస్‌కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఆర్థిక సహాయం అందజేస్తాయి. వాటికి సంబంధించి ముద్రా వంటి లోన్ స్కీమ్స్ కూడా అందుబాటులో ఉన్నాయి.

## లైఫ్ ఇన్సూరెన్స్ ఏ వయసులో తీసుకుంటే ఎక్కువ మేలు!




మీరు లైఫ్ ఇన్సూరెన్స్ తీసుకోవాలని ఆలోచిస్తుంటే ముందుగా ఈ విషయం తెలుసుకోవడం ముఖ్యం. ఇన్సూరెన్స్ అనేది, మీరు లేనప్పుడు మీ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించే ఆర్థిక భద్రతా వలయం. ప్రతి వ్యక్తి జీవిత బీమా తీసుకోవాలి. అయితే ఈ లైఫ్ ఇన్సూరెన్స్ అనేది తీసుకోవడానికి సరైన వయస్సు ఏది? ఏ వయస్సులో లేదా ఎంత వయస్సు వరకు జీవిత బీమా తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది? ఇలాంటి ప్రశ్నలకు నిపుణులు ఇస్తున్న సమాధానం ఏంటో ఇప్పుడు చూద్దాం..తరచుగా 20 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు గల యువకులు లైఫ్ ఇన్సూరెన్స్ తీసుకోరు. ఇది మీ కెరీర్ ప్రారంభం మాత్రమే. ఇప్పుడే ఆదా చేయడం, రుణాలు తీసుకోవడం, తిరిగి చెల్లించడం చాలా ముఖ్యం, కానీ జీవిత బీమా తీసుకోవడానికి ఉత్తమ సమయం దాని అవసరం తక్కువగా ఉన్నప్పుడే. బీమా కంపెనీలు ప్రీమియం నిర్ణయించేటప్పుడు మీ వయస్సు, ఆరోగ్యానికి అత్యంత ప్రాముఖ్యత ఇస్తాయి. మీరు ఎంత చిన్నవారు, ఎంత ఆరోగ్యంగా ఉంటే ప్రీమియం అంత తక్కువగా ఉంటుంది. మరోవైపు మీరు టర్మ్ ప్లాన్ తీసుకుంటే దాని ప్రీమియం మొత్తం పాలసీ కాలానికి దాదాపుగా స్థిరంగా ఉంటుంది.మీరు 21 సంవత్సరాల వయస్సులో రూ.1 కోటి టర్మ్ ప్లాన్ తీసుకుంటే, ప్రీమియం నెలకు దాదాపు రూ.500-600 ఉండవచ్చు. 31 సంవత్సరాల వయస్సులో అదే ప్రీమియం దాదాపు రూ.1,000 కి చేరుకోవచ్చు. అంతేకాకుండా 41 సంవత్సరాల వయస్సులో ఇది రూ.1,900 లేదా అంతకంటే ఎక్కువ కావచ్చు. దీని అర్థం వయస్సుతో పాటు ప్రీమియం అనేక రెట్లు పెరగవచ్చు. అటువంటి పరిస్థితిలో మీరు ముందుగానే బీమా తీసుకోవడం వల్ల ప్రయోజనం ఉండవచ్చు, తద్వారా మీరు తక్కువ ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. 30 సంవత్సరాల వయస్సులో మీకు చాలా బాధ్యతలు ఉండవచ్చు. వీటిలో రుణాలు, పిల్లల చదువు, తల్లిదండ్రుల ఖర్చులు ఉన్నాయి. ఈ పరిస్థితిలో అధిక ప్రీమియంలు మీకు భారంగా మారవచ్చు.చాలా మంది 20, 30 ఏళ్ల ప్రారంభంలో ఆరోగ్యంగా ఉంటారు. ఈ వయస్సులో బీమా పొందడం సులభం, వైద్య పరీక్షలు తక్కువ క్లిష్టంగా ఉంటాయి. తిరస్కరణ ప్రమాదం కూడా తక్కువగా ఉంటుంది. వయస్సుతో పాటు వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది, ఇది ప్రీమియంలను ఖరీదైనదిగా చేస్తుంది.

# ఇది నిధి వేట కాదు.. అంతకుమించి!

ఒళ్లు గగుర్పొడిచేలా నాగచైతన్య 'వృషకర్మ'..

యువసామ్రాట్ నాగచైతన్య కథానాయకుడిగా, 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'వృషకర్మ'. ఈ సినిమాకు సంబంధించిన గ్లింప్స్ ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఒళ్లు గగుర్పొడిచేలా ఉన్న ఈ వీడియో, సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది. ఇది కేవలం నిధి వేట చుట్టూ తిరిగే అడ్వెంచర్ సినిమా మాత్రమే కాదని, దుష్టశక్తులతో కూడిన ఒక మైథలాజికల్ థ్రిల్లర్ అని ఈ గ్లింప్స్ స్పష్టం చేసింది. విడుదలైన వీడియోలో ఒక దుష్టశక్తి ఆవహించిన వ్యక్తి ఒక మనిషి కన్ను పొడిచినట్టు చిత్రపటం గీస్తాడు. అది పూర్తవగానే అతని నోటి నుంచి గబ్బిలం లాంటి భయంకర జీవి బయటకు వచ్చి, ఆ చిత్రపటంలో ఉన్నట్టే ఒక వ్యక్తిని చంపేస్తుంది. "ఒక సాటిలేని శక్తి మేల్కొన్నప్పుడు... సృష్టి దాని గమ్యం తప్పినప్పుడు... విధి తన దారిని తానే ఎంచుకుంటుంది" అనే వాయిస్ ఓవర్ ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ వీడియోలో నాగచైతన్య, మీనాక్షి చౌదరి, జయరాం పాత్రలను కూడా పరిచయం చేశారు.

ఈ సినిమాపై నాగచైతన్య గతంలో చెప్పిన మాటలను ఈ గ్లింప్స్ నిజం చేస్తోంది. "ఇది భారీ వీఎఫ్ఎక్స్‌తో కూడిన మైథలాజికల్ థ్రిల్లర్. నా 15 ఏళ్ల కెరీర్‌లో ఇంత భారీ స్పాన్‌లో సినిమా చేయలేదు" అని చైతన్య గతంలో పేర్కొన్నారు. ఇప్పుడు విడుదలైన వీడియో చూస్తే ఆయన చెప్పింది నిజమేననిపిస్తుంది. ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర (ఎస్వీసీసీ), సుకుమార్ రైటింగ్స్ పతాకాలపై బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. నీల్ డి కున్హా సినిమాటోగ్రఫీ, అజనీశ్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తుండగా, జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్‌గా పనిచేస్తున్నారు.






## వారం ముందే ఉస్తాద్ భగత్ సింగ్

పవర్ స్టార్ పవన్ కల్యాణ్, డైరెక్టర్ హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. ఈ సినిమా కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్న అభిమానులకు చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఒకేసారి రెండు అదిరిపోయే అప్‌డేట్స్ ఇచ్చింది. ముందుగా ప్రకటించిన తేదీ కంటే వారం ముందే ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు ప్రకటించి, ఫ్యాన్స్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని వెల్లడించింది. ముందుగా ఈ నెల 26న విడుదల చేయాలని భావించిన ఈ చిత్రాన్ని, ఇప్పుడు వారం ముందుకు జరిపి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. "మా ఉస్తాద్ బాక్సాఫీస్ వద్ద భారీ సంబరాలు మొదలుపెట్టడానికి వారం ముందే వస్తున్నారు" అంటూ చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. విడుదల తేదీ మార్పునకు ఒకరోజు ముందే ఈ చిత్ర బృందం మరో కీలక ప్రకటన చేసింది. ఈ సినిమాకు సంగీత దర్శకుడిగా దేవిశ్రీ ప్రసాద్ (డీఎస్పీ) పనిచేస్తుండగా, ఇప్పుడు నేపథ్య సంగీతం (దీ+వీ) బాధ్యతలను స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్‌కు అప్పగించినట్లు తెలిపింది. దీంతో ఈ సినిమాకు ఇద్దరు అగ్ర సంగీత దర్శకులు పనిచేయనుండటం విశేషం. ఈ మార్పుపై మైత్రీ మూవీ మేకర్స్ ఒక అధికారిక ప్రకటన విడుదల చేస్తూ స్పష్టతనిచ్చింది. 'ఉస్తాద్ భగత్ సింగ్' నుంచి వచ్చిన పాటలకు అద్భుతమైన స్పందన వచ్చిందని, డీఎస్పీ అద్భుతమైన పాటలు ఇచ్చారని ప్రశంసించింది. అయితే, నేపథ్య సంగీతం కోసం డీఎస్పీకి ఫైనల్ రీల్స్ పంపడంలో తమ వైపు నుంచి ఆలస్యం జరిగిందని నిర్మాణ సంస్థ అంగీకరించింది. దీనివల్ల ఆయన ఇతర కమిట్‌మెంట్ల కారణంగా సమయం కేటాయించలేకపోతున్నారని తెలిపింది. ఈ క్రమంలోనే డీఎస్పీతో చర్చించి, ఇద్దరి పరస్పర అంగీకారంతో నేపథ్య సంగీతం బాధ్యతలను తమన్‌కు అప్పగించినట్లు స్పష్టం చేసింది. ఇకపై ఈ చిత్రానికి పాటలను డీఎస్పీ అందిస్తుండగా, నేపథ్య సంగీతాన్ని తమన్ సమకూర్చనున్నారు. సినిమా నిర్మాణంలో ఎలాంటి జాప్యం జరగకుండా ఉత్తమ ఫలితం అందించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చిత్ర యూనిట్ పేర్కొంది. ఇద్దరు అగ్ర సంగీత దర్శకులు ఒకే సినిమాకు పనిచేయడం అభిమానులకు పండగ లాంటి వార్త అని, థియేటర్లలో ఇది ఒక మర్చిపోలేని అనుభూతిని ఇస్తుందని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేసింది.



## అంచనాలు పెంచుతున్న 'మృత్యుంజయ్'

'మృత్యుంజయ్' .. అంటే మృత్యువును జయించినవాడు అని అర్థం. టైటిల్ పరంగా చూసుకుంటే ఇది చాలా కుతూహలాన్ని రేకెత్తించేదే అని చెప్పాలి. అలాంటి టైటిల్ తో ఇప్పుడు ప్రేక్షకులను పలకరించడానికి శ్రీవిష్ణు రెడీ అవుతున్నాడు. హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా, రేపు థియేటర్లకు రానుంది. సందీప్ గుణ్ణం - వినయ్ చిలకపాటి నిర్మించిన ఈ సినిమాలో, శ్రీవిష్ణుకి జోడీగా రెబా మోనికా జాన్ కనిపించనుంది.

శ్రీ విష్ణు - రెబా మోనికా జాన్ కలిసి చేసిన రెండో సినిమా ఇది. గతంలో వీరి కాంబినేషన్ లో వచ్చిన 'సామజవరగమన' సూపర్ హిట్ గా నిలిచింది. ఆ తరువాత రెబా మోనికా జాన్ ఒకటి రెండు తెలుగు సినిమాలలో అతిథి పాత్రలలో మెరిసింది అంతే. తమిళ .. మలయాళ సినిమాలతో మాత్రం బిజీగానే ఉంది. ఇక ఈ మధ్యనే కన్నడ సినిమాలను లైన్లో పెడుతోంది. ఈ నేపథ్యంలో ఆమె శ్రీవిష్ణుతో కలిసి ఈ సినిమా చేసింది. సస్పెన్స్ తో కూడిన క్రైమ్ థ్రిల్లర్ ఇది. ఒక పాప చుట్టూ కథ తిరుగుతుందని అంటున్నారు. ఆసక్తికరమైన కథాకథనాలతో .. అనూహ్యమైన మలుపులతో ఈ సినిమా కొనసాగుతుందని అంటున్నారు. కాలభైరవ అందించిన నేపథ్య సంగీతం హైలైట్ గా నిలిచిందని చెబుతున్నారు. ఈ సినిమాతో శ్రీవిష్ణు - రెబా జోడీకి మరో హిట్ పడటం ఖాయమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## 'క్రేజీ కల్యాణం'లో బాల్ రాజ్‌గా.




నరేష్ వీకే, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, రాజ్ వెడ్స్ రాంబాయి ఫేమ్ అఖిల్ ఉడ్డెమారి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా క్రేజీ కల్యాణం. ఈ చిత్రాన్ని యారో సినిమాస్ బ్యానర్ పై బూసమ్ జగన్ మోహన్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు బద్రప్ప గాజుల రూపొందిస్తున్నారు. హోలీ పండుగ సందర్భంగా 'క్రేజీ కల్యాణం' మూవీ నుంచి టాలెంటెడ్ యాక్టర్ తరుణ్ భాస్కర్ నటించిన బాల్ రాజ్ క్యారెక్టర్ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో తరుణ్ భాస్కర్ సూపర్ మ్యాన్ లా మంచి జోష్ లో కనిపిస్తున్నారు. పెళ్లి చుట్టూ సాగే ఆసక్తికరమైన కథతో పూర్తి ఎంటర్‌టైన్‌మెంట్‌తో సాగే చిత్రమిది. తెలంగాణలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో 'క్రేజీ కల్యాణం' సినిమా చిత్రీకరణ జరిపారు. సురేష్ బొబ్బిలి ఈ సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నారు.

## తమిళ అమ్మాయి కొరియా టూర్.. మేడ్ ఇన్ కొరియా ట్రైలర్ విడుదల




మీకు అత్యంత సన్నిహితులైన వ్యక్తులే మీ మనసుని ఎక్కువగా పరీక్షిస్తారంటూ తన కలల ప్రపంచంలోని పరిస్థితుల గురించి పంచుకుంటోంది హీరోయిన్ ప్రియాంక అరుళ్ మోహన్. చిన్న గ్రామంలో కలలు కంటూ.. ట్రైన్ ఎక్కైనా కొరియా వెళ్తానంటూ మొదలైన తన ప్రయాణం ఎలా సాగిందో తెలియాలంటే 'మేడ్ ఇన్ కొరియా' చూడాల్సిందే. క్రాస్ కల్చర్ డ్రామా నేపథ్యంలో ఈ చిత్రాన్ని రా.కార్తిక్ తెరకెక్కించారు. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ ఒరిజినల్స్‌లో భాగంగా రూపొందిన ఈ సినిమా ఈ నెల 12 నుంచి ప్రసారం కానుంది. ఈ సందర్భంగా అధికారిక ట్రైలర్‌ను ఆవిష్కరించింది నెట్‌ఫ్లిక్స్. 'కొన్నిసార్లు మీరు ఊహించని వ్యక్తుల నుంచి ప్రేమని పొందుతారు.. కొరియా పట్ల నాకున్న ప్రేమ నన్ను నేను తెలుసుకునేలా చేసింది' లాంటి ఆసక్తికరమైన డైలాగులు.. కొరియాలో ఎదురైన చేదు అనుభవాల ప్రియాంక సన్నివేశాలతో ఆకట్టుకునేలా ఉందీ ట్రైలర్. ఈ సినిమాలో దక్షిణ కొరియా నటుడు పార్క్ హై జిన్ కీలకపాత్ర పోషిస్తున్నాడు. ఓ తమిళ అమ్మాయి కొరియా వెళ్లిన నేపథ్యంతో రూపొందిందీ చిత్రం.



## పెళ్లి ప్రయత్నాల్లో పూజా తల్లితండ్రులు!

బుట్టబొమ్మ పూజాహెగ్డే వృత్తిగత జీవితం గురించి చెప్పాల్సిన పనిలేదు. బాలీవుడ్ నుంచి సౌత్ కి మళ్లీ కంబ్యాక్ అయిన తర్వాత ఒక్కొక్కటిగా అవకాశాలు అందుకుంటుంది. టాలీవుడ్ పక్కన బెట్టినా కోలీవుడ్ మాత్రం అక్కున చేర్చుకుని ఆదరిస్తుంది. ఈ క్రమంలోనే పూజాహెగ్డే పేరు మీడియాలో వైరల్ అవుతుంది. లేదంటే? అమ్మడు పేరు కనుమరుగైపోయేది. కోలీవుడ్ అవకాశాలతో మెల్లగా మళ్లీ టాలీవుడ్ లోనూ బిజీ అవ్వాలని చేయని ప్రయత్నం లేదు. పాత పరిచయాలతో మళ్లీ అవకాశాలు అందుకునే చర్యలు చేపట్టింది. ఇదంతా ప్రోఫెషనల్ లైఫ్. మరి అమ్మడి వ్యక్తిగత జీవితం ఎలా ఉంది? అంటే ఓ ఇంట్రెస్టింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. పూజాహెగ్డే కి తల్లిదండ్రులు పెళ్లి కొడుకుని వెతికే పనిలో పడ్డట్లు తెలుస్తోంది. అమ్మడి వయసు ఇప్పటికే 35 ఏళ్లు నిండటంతో పెళ్లి చేసుకోమని ఇంట్లో తల్లిదండ్రులు ఒత్తిడి చేస్తున్నారుట. కొన్ని నెలలలుగా ఈ ఒత్తిడి మొదలైన నేపథ్యంలో తాజాగా పెళ్లి విషయంలో సంబంధాలు చూడండని చెప్పిందిట. డాడ్ మంజునాథ్ హెగ్డే..మామ్ లతా హెగ్డే ఓ పెద్ద వ్యాపారవేత్త కుటుంబం నుండి సంబంధాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ముంబైకి చెందిన బిజినెస్‌మెన్‌తో ఆమె పెళ్లి ఉండవచ్చని వార్తలొస్తున్నాయి. చాశ్రీంశీ =ఘుఁ - నటనకే పరిమితం కాదు.. నిర్మాణ రంగంలో హీరోయిన్ల కొత్త ట్రెండ్ మరి ఈ ప్రచారంలో నిజానిజాలు తేలాల్సి ఉంది. పూజాహెగ్డే మనసులో ఎవరైనా ఉన్నారా? లవ్..రిలేషన్ షిప్ అంటూ కొందరి పేర్లు గతంలోనే తెరపైకి వచ్చాయి. దివంగత నటుడు నవినోద్ మోహ్రా కుమారుడు, నటుడు రోహన్ మెహ్రా సన్నిహితంగా ఉంటుందనే ప్రచారం జరిగింది. వీరిద్దరూ పలుమార్లు ముంబైలో కెమెరా కంటికి చిక్కారు. 2024 ఏప్రిల్‌లో పూజా తల్లిదండ్రులతో కలిసి రోహన్ లంచ్‌కు వెళ్లడం సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీసింది. అటుపై -కిసీకా భాయ్ కిసీకా జాన్- షూటింగ్ సమయంలో సల్మాన్ ఖాన్ తోనూ ప్రేమలో ఉందనే ప్రచారం జరిగింది. పూజాహెగ్డే సోదరుడు రిషబ్ హెగ్డే పెళ్లికి సల్మాన్ అటెండ్ అవ్వడం అప్పట్లో చర్చనీయాంశం అయింది. అలాగే కర్ణాటకకు చెందిన ఓ క్రికెటర్‌ను పెళ్లాడుతుందనే కథనాలు వైరల్ అయ్యాయి. చివరిగా బాలీవుడ్ యువ నటుడు ఇషాన్ క ట్టర్ తోనూ అమ్మడు సన్నిహితంగా దిగిన ఫోటోలు ఎన్నో సందేహాలకు తావిచ్చాయి. ఇద్దరు కలిసి ట్రిప్పులకు వెళ్లడం, సరదాగా గడపడం వంటివి చూసి సంథింగ్ సంథింగ్ నడుస్తుందనే ప్రచారం జరిగింది. అయితే ఈ ప్రచారాలపై పూజాహెగ్డే ఏనాడు స్పందించకపోవడంతో? ఇవన్నీ కల్పిత కథనాలగా బాలీవుడ్ మీడియా తుదిగా పేర్కొంది. ప్రస్తుతం పూజాహెగ్డే తమిళ, హిందీలో కలిపి నాలుగు సినిమాల్లో నటిస్తోంది. వీటిలో దుల్కార్ సల్మాన్ హీరోగా ఓ తెలుగు సినిమా

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888

## మంచిమాట

మనం ఆనందంగా ఉన్న సమయంలో మనతో కలసి నవ్విన మనిషిని మర్చిపోవచ్చు, కానీ కష్టకాలంలో మనతో కలసి ఏడ్చిన మనిషిని మాత్రం ఎప్పటికీ మర్చిపోకూడదు.


# భవిష్యత్ ప్రజాపాలన

తెలుగు దినపత్రిక

## అనుబంధ సంచిక

శుక్రవారం, మార్చి 06, 2026 పేజీలు : 08









## శిధిలావస్థలో తెల్కపల్లి తహసీల్దార్ కార్యాలయం, టాయిలెట్స్ లేక ఇబ్బంది పడుతున్న ఉద్యోగులు



భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక



## రంగారెడ్డి



# శ్రామిక మహిళల ఉపాధిపై పాలకుల దాడి

## పీఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి వై. గీత

**వికారాబాద్ జిల్లా**

దేశంలో శ్రామిక మహిళల ఉపాధిపై పాలకులు విచ్చలవిడిగా దాడులు చేస్తున్నారని, మహిళల హక్కుల రక్షణ కోసం ఐక్యంగా పోరాడాలని ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) రాష్ట్ర కార్యదర్శి వై. గీత పిలుపునిచ్చారు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద మార్చి 8 అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవ పోస్టర్లను ఆమె ఆవిష్కరించారు గీత మాట్లాడుతూ మోదీ ప్రభుత్వంలో మహిళలపై లైంగిక దాడులు పెరిగాయని నేరస్థులకు పాలకపక్షం వత్తాసు పలకడం సిగ్గుచేటని విమర్శించార

అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రకటించి 51 ఏళ్లు గడుస్తున్నా, నేటికీ మహిళలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు.




# భారత్ కనెక్ట్ ట్రాఫిక్ ఈ-చలాన్‌కు భారీ స్పందన.. ఏపీలో 4.5 లక్షలు, తెలంగాణలో 1.3 లక్షల చెల్లింపులు



**హైదరాబాద్** ట్రాఫిక్ చలాన్లకు సంబంధించి.. భారత్ కనెక్ట్ ప్లాట్‌ఫామ్‌ను తెలుగు రాష్ట్రాల వాహనదారులు బాగా వినియోగిస్తున్నారు. ఈ ప్లాట్‌ఫామ్ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు లక్షల సంఖ్యలో చెల్లింపులు చేస్తూ.. సరికొత్త రికార్డులు సృష్టిస్తున్నారు. వాహనదారులు తమ వాహనంపై ఉన్న ట్రాఫిక్ ఉల్లంఘనలకు సంబంధించిన చలాన్ల వివరాలను ఈ భారత్ కనెక్ట్ ప్లాట్‌ఫామ్‌పై చెక్ చేసుకుని.. అక్కడి నుంచే పేమెంట్లు చేస్తున్నారు. ఇక భారత్ కనెక్ట్ ప్లాట్‌ఫామ్‌లో ట్రాఫిక్ ఈ-చలాన్ల చెల్లింపులకు సంబంధించిన సేవలు అందుబాటులోకి తీసుకురాగా.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో మంచి స్పందన లభిస్తోంది.

గతేడాది అక్టోబర్ నుంచి ఆంధ్రప్రదేశ్ ట్రాఫిక్ పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో 4.5 లక్షలకు పైగా ట్రాఫిక్ చలాన్ల ట్రాన్సాక్షన్లు నమోదయ్యాయి. తెలంగాణ ట్రాఫిక్ పోలీస్ విభాగంలో 1.3 లక్షలకు పైగా ట్రాన్సాక్షన్లు నమోదయ్యాయి. ఇక ఈ ఏడాది ఒక్క ఫిబ్రవరి నెలలోనే ఆంధ్రప్రదేశ్‌లో 1.02 లక్షలు.. తెలంగాణలో 22,882 లావాదేవీలు జరిగినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ట్రాఫిక్ చలాన్లకు సంబంధించి సమాచారాన్ని తెలుసుకుని డిజిటల్‌గా చెల్లింపులు జరిపే సౌకర్యాన్ని భారత్ కనెక్ట్ అందిస్తోంది. ఈ క్రమంలోనే ఈ భారత్ కనెక్ట్ పేమెంట్లకు సంబంధించి వాహనదారుల్లో అవగాహన కల్పించేందుకు హైదరాబాద్‌లో డ్రోన్ల ద్వారా ప్రచారం కూడా చేశారు. మెయిన్ ట్రాఫిక్ జంక్షన్ల వద్ద ఇంటరాక్టివ్ స్క్రీన్‌లను డ్రోన్‌ల ద్వారా ప్రదర్శించారు. ఈ ట్రాఫిక్ ఈ-చలాన్ సేవల గురించి యాడ్స్ చేశారు. ప్రస్తుతం 700కు పైచేశారు. ప్రస్తుతం 700కు పైగా యాప్‌లు.. బ్యాంకుల ద్వారా ఈ గా యాప్‌లు.. బ్యాంకుల ద్వారా ఈ భారత్ కనెక్ట్ సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో మాత్రమే కాకుండా.. ఢిల్లీ, గుజరాత్ రాష్ట్రాల్లో కూడా ఈ కేటగిరీ అందుబాటులో ఉంది. త్వరలోనే మిగిలిన రాష్ట్రాల్లోనూ అందుబాటులోకి తీసుకురానున్నారు.

ఎన్‌బీబీఎల్ ఎండీ అండ్ సీఈఓ నూపూర్ చతుర్వేది ఈ భారత్ కనెక్ట్‌లోని ఈ-చలాన్ సర్వీసుల గురించి స్పందించారు. ఇది కేవలం ఒక డిజిటల్ అప్‌గ్రేడ్ మాత్రమే కాదని.. ప్రభుత్వ సంస్థలు, టెక్నాలజీ సంస్థలు కలిసి పని చేస్తే ప్రజలకు మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకురావచ్చు అని చెప్పేందుకు ఇది ఒక శక్తివంతమైన ఉదాహరణగా ఆయన అభివర్ణించారు. తాము చేసిన ఈ ప్రయత్నానికి సహకరించిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ట్రాఫిక్ పోలీస్ శాఖలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు అవసరమైన పేమెంట్లను డిజిటల్ రూపంలో అందించడంలో ఇది కీలక అడుగు అని తెలిపారు.

# నిరుద్యోగులకు గుడ్‌న్యూస్ - నైపుణ్యాలపై ఉచిత శిక్షణ ఇస్తూ, ఉపాధి కల్పన



**హైదరాబాద్** పట్టభద్రులయ్యాక ఉద్యోగం సాధించడం అందరి కల. అయితే చాలా మందికి ఉద్యోగాన్వేషణలోనే పుణ్యకాలం గడిచిపోతుంది. ఉద్యోగాలు లేక చాలా మంది యువత ఇంటర్వ్యూలకు హాజరవుతూ కళ్లల్లో ఒత్తులేసుకుని చూస్తున్నారు. అటువంటి యువతకు అండగా నిలుస్తోంది హైదరాబాద్‌లోని టాటా స్ట్రైవ్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్. పదో తరగతి నుంచి బీటెక్ వరకు ఎవరి అర్హతకు తగ్గట్టుగా వారికి శిక్షణ ఇస్తూ, ఉపాధి మార్గాలు చూపిస్తోంది. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం. దశాబ్ద కాలంగా వేల మందికి ఉపాధి : ఉద్యోగం సంపాదించుకుని, గౌరవంగా బతుకుతూ, నాలుగు రాళ్లు వెనకేసుకోవాలని అందరికీ ఉంటుంది. కానీ నైపుణ్యాలు లేకపోవడం వల్లనో, లేదా అవకాశాలు దొరక్కపోవడం వల్లో నిరుద్యోగిత పెరిగి పోతుంది. ఇలాంటి పరిస్థితుల్లో తెలుగు రాష్ట్రాల ప్రజలకు అవకాశాలు కల్పించి, నైపుణ్యాభివృద్ధి చేసేందుకు పని చేస్తోంది టాటా స్ట్రైవ్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్. దశాబ్ద కాలంగా వేల మందికి ఉపాధి కల్పించింది. 12 విభాగాల్లో ఉచిత శిక్షణ : ఇది సికింద్రాబాద్ వెస్ట్‌మారేడ్‌పల్లిలో ఉన్న టాటా స్ట్రైవ్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్. 4 రంగాలకు సంబంధించి 12 విభాగాల్లో ఉచిత శిక్షణ ఇస్తూ ఉద్యోగాలు కల్పిస్తున్నారు. పదో తరగతి నుంచి ఇంటర్, డిగ్రీ, బీటెక్ పూర్తి చేసినోళ్ల వరకు విద్యార్హత బట్టి శిక్షణ, ఉద్యోగ అవకాశాలు అందిస్తున్నారు. “టాటా స్ట్రైవ్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో మేము వివిధ కోర్సుల్లో ట్రైనింగ్ ఇచ్చి, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాము. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్?లోని నిరుద్యోగ యువతకు వారి విద్యార్హత ఆధారంగా పదో తరగతి నుంచి బీటెక్ క్వాలిఫికేషన్ ఉన్నవారికి కోర్సులు ఉన్నాయి. టెక్నీషియన్, సర్వీస్ ఓరియంటెడ్, హాస్పిటాలిటీ కోర్సులను ఉచితంగా అందిస్తున్నాం.”- వై. అంజిరెడ్డి, సెంటర్ మేనేజర్, టీసీసీడీసీనెలరోజుల పాటు ఆన్‌జాబ్ ట్రైనింగ్ : టెక్నికల్ కోర్సులకు సంబంధించి పదో తరగతి, ఐటీఐ డిప్లొమా చేసిన వారికి అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, పదో తరగతి అర్హతతో బైక్ రిపేరింగ్, ఇంటర్ అర్హతతో ఈవీ అసెంబ్లింగ్, రిపేరింగ్?లో శిక్షణ ఇస్తున్నారు. సర్వీస్ ఓరియంటెడ్ కోర్సుల్లో గ్రాడ్యుయేషన్‌తో బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్, పదో తరగతితో రిటైల్ సేల్స్ అసోసియేట్, ఇంటర్ అర్హతతో కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్, పదో తరగతి అర్హతతో జనరల్ డ్యూటీ అసిస్టెంట్ శిక్షణ ఇస్తున్నారు. ఇందుకోసం 2 నుంచి 3 నెలలు ఉచిత శిక్షణతో మరో నెల ఆన్‌జాబ్ ట్రైనింగ్ ఉంటుంది. ఉద్యోగంలో రాణించేలా శిక్షణ : హాస్పిటాలిటీ సర్వీసెస్‌లో భాగంగా ఇంటర్మీడియట్ అర్హతతో ఫ్రంట్ ఆఫీస్ అసోసియేట్, పదో తరగతితో ఫుడ్ అండ్ బేవరేజెస్ సర్వీస్ స్టీవార్డ్, క్విక్ సర్వీస్ రెస్టారెంట్ అసోసియేట్‌గా అవకాశాలు ఉన్నాయని వాటికి ఉచిత హాస్టల్, భోజన వసతితో శిక్షణిస్తున్నారు. ఈ శిక్షణ తమకు చాలా బాగా నచ్చిందని, తాము మంచి ఉద్యోగిగా రాణించడానికి ఉపయోగకరంగా ఉంటుందని చెబుతున్నారు అక్కడి ట్రైనీలు. “ఇక్కడకు వచ్చి నెల రోజులు పూర్తయింది. ఇప్పుడు కాఫీ మేకింగ్?, హోటళ్ల గురించి చాలా విషయాలు నేర్చుకున్నాం. ప్లేస్?మెంట్? స్టార్?బక్స్ సంస్థలో వచ్చేలా చేస్తారు. తరగతుల్లో థియరీతో పాటు ప్రాక్టికల్?గా నేర్పుతారు.” - తరుణ్ కుమార్, ఫుడ్ అండ్ బేవరేజెస్ శిక్షణార్థిపలు అంశాలపై శిక్షణ : బైక్ అసెంబ్లింగ్?తో పాటు ఎలక్ట్రిక్ వెహికిల్?కి సంబంధించిన పూర్తి అంశాలపై శిక్షణ అందిస్తున్నారు. అందుకు అవసరమైన ప్రతీ అంశం థియరిటికల్, ప్రాక్టికల్‌గా బోధిస్తున్నారు. అంతేకాదు ఐటీ, నాన్ ఐటీకి సంబంధించి పలు విభాగాల్లో శిక్షణ ఇస్తున్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా నేర్పుతున్నారు. “టూ వీలర్ ఈవీ చేతక్?కు సంబంధించి శిక్షణ పొందుతున్నాను. ఈవీ వల్ల లాభాలు, దీనిని ఎలా

“ఇక్కడకు వచ్చి నెల రోజులు పూర్తయింది. ఇప్పుడు కాఫీ మేకింగ్?, హోటళ్ల గురించి చాలా విషయాలు నేర్చుకున్నాం. ప్లేస్?మెంట్? స్టార్?బక్స్ సంస్థలో వచ్చేలా చేస్తారు. తరగతుల్లో థియరీతో పాటు ప్రాక్టికల్?గా నేర్పుతారు.” - తరుణ్ కుమార్, ఫుడ్ అండ్ బేవరేజెస్ శిక్షణార్థిపలు అంశాలపై శిక్షణ : బైక్
అసెంబ్లింగ్వినియోగించుకోవాలి? కస్టమర్? సమస్యలను ఎలా పరిష్కరించాలి? వాటిని ఏ విధంగా గుర్తించాలి? అనే విషయాలు నేర్పుతున్నారు. మొదటిలో కొంత కష్టంగా అనిపించినా తర్వాత అలవాటైపోయింది.” - మేఘన, ట్రైనీ, టాటా స్ట్రైవ్‌సందేహాల నివృత్తికి : పదేళ్లుగా 5 వేల మందికి ఉపాధి కల్పించిన టాటా స్ట్రైవ్‌కు హైదరాబాద్‌లోని వెస్ట్ మారేడ్‌పల్లి, ఆటోనగర్‌తో పాటు జగిత్యాల జిల్లాలోనూ బ్రాంచ్‌లు ఉన్నాయి. ఆసక్తి గల యువత లో దరఖాస్తు చేసుకోవచ్చని చెబుతున్నారు. సందేహాల నివృత్తి కోసం 80743 06410, 83283 68554, 93473 12434, 91007 72269 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక

# జీహెచ్ఎంసీకి తప్పనున్న అప్పుల భారం.. రూ.4780 కోట్ల రుణాలు చెల్లించనున్న రేవంత్ సర్కార్




**హైదరాబాద్** నగర అభివృద్ధిలో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ( జీహెచ్ఎంసీ )ను ఇటీవలె మూడు కార్పొరేషన్లుగా విభజించిన రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్.. అప్పుల విషయంలో కూడా కీలక నిర్ణయం తీసుకుంది. బల్దియాకు ఉన్న అప్పులను టేకోవర్ చేసేందుకు రేవంత్ సర్కార్ సిద్ధమైంది. జీహెచ్ఎంసీకి రూ.4,780 కోట్ల అప్పులు ఉండగా.. వాటిని రాష్ట్ర ప్రభుత్వమే తీసుకుని చెల్లించేందుకు కసరత్తులు చేస్తోంది. జీహెచ్ఎంసీ 3 కార్పొరేషన్లుగా విడిపోవడంతో.. అప్పులను ఎలా విభజించాలి అనే దాని కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక టాస్క్‌ఫోర్స్ కమిటీని కూడా ఏర్పాటు చేసింది.అయితే కొత్తగా ఏర్పడిన 3 కార్పొరేషన్లకు జీహెచ్ఎంసీ చేసిన అప్పులను పంచితే.. ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉన్నాయని టాస్క్‌ఫోర్స్ కమిటీ తేల్చినట్లు సమాచారం. అందుకే ఆ అప్పులన్నింటికీ బాధ్యతను ప్రభుత్వమే తీసుకుని చెల్లించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలుస్తోంది.హైదరాబాద్ నగరం రోజురోజుకూ భారీగా విస్తరిస్తుండటంతో పెరిగిన అవసరాల మేరకు మౌలిక వసతులను కల్పించడంలో గత కొంత కాలంగా జీహెచ్ఎంసీకి తలకు మించిన భారంగా మారింది. మరీ ముఖ్యంగా 2014లో రాష్ట్రం విడిపోయిన తర్వాతి నుంచి హైదరాబాద్ మహా నగరంగా అభివృద్ధి చెందుతోంది. ఈ క్రమంలోనే చాలా ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లు, కొత్త డ్రైనేజీ నాలాలు వంటి మౌలిక వసతుల నిర్మాణానికి జీహెచ్ఎంసీ సుమారు రూ.7 వేల కోట్ల వరకు రుణాలు తీసుకుంది.ఈ రూ.7000 కోట్ల అప్పులపై గత 2 ఏళ్లుగా ప్రతీ నెల జీహెచ్ఎంసీ దాదాపుగా రూ.100 కోట్ల వరకు వడ్డీలను చెల్లిస్తూ.. తీవ్ర ఆర్థిక భారాన్ని మోస్తోంది. ఆ అప్పులు వాటికి వడ్డీలకు తోడు రాష్ట్ర ప్రభుత్వం నుంచి జీహెచ్ఎంసీకి రావాల్సిన పలు నిధులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న అప్పులను బల్దియాలోని కొత్త కార్పొరేషన్లకు పంచడం కంటే.. రాష్ట్ర ప్రభుత్వమే వాటిని టేకోవర్ చేసి వాటిపై ఆర్థిక భారం లేకుండా చూడాలని సంబంధిత అధికారులు రేవంత్ రెడ్డి సర్కార్‌కు సూచించినట్లు తెలుస్తోంది.

# రాజ్యసభ అభ్యర్థులుగా అభిషేక్ సింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి నామినేషన్లు.. పోటీకి దిగని బీఆర్ఎస్.. 2 స్థానాలు కాంగ్రెస్‌కేనా?




తెలంగాణలో ఖాళీ కానున్న రెండు రాజ్యసభ స్థానాలు కాంగ్రెస్ పార్టీ ఖాతాలోకి వెళ్లే సూచనలు కనిపిస్తున్నాయి. నామినేషన్ల దాఖలుకు చివరి రోజైన గురువారం నాటికి కాంగ్రెస్ పార్టీ నుంచి ఇద్దరు అభ్యర్థులు, ఒక ఇండిపెండెంట్ అభ్యర్థి మాత్రమే నామినేషన్లు వేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి తెలంగాణ నుంచి రాజ్యసభ అభ్యర్థులుగా అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డిలు తమ నామినేషన్లను ఎన్నికల అధికారి ఉపేందర్‌రెడ్డికి నామ పత్రాలు అందించారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు భారీగా అసెంబ్లీకి చేరుకున్నారు.ఇక ఈ రెండు రాజ్యసభ స్థానాల్లో ఒకటి కాంగ్రెస్ పార్టీది కాగా.. మరొకటి బీఆర్ఎస్ సిట్టింగ్ సీటు. అయితే ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ తరఫున రాజ్యసభ సభ్యుడిగా ఉన్న అభిషేక్ మను సింఘ్వీ కి మరోసారి అవకాశం కల్పించారు. మరో స్థానానికి ఇప్పటివరకు ప్రభుత్వ సలహాదారుగా ఉన్న వేం నరేందర్ రెడ్డి .. ఇవాళే రాజీనామా చేసి.. మరో స్థానం కోసం పోటీ చేస్తున్నారు. ఇక అభిషేక్ మను సింఘ్వీ సిట్టింగ్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ ఎలాంటి ఇబ్బంది లేకుండా తిరిగి దక్కించుకోనుంది. కానీ మరో స్థానం కోసం.. కాంగ్రెస్ పార్టీ ఎంఐఎం పార్టీ మద్దతు కోరనుంది.ఈ సందర్భంగా తెలంగాణ నుంచి వరుసగా రెండోసారి రాజ్యసభకు వెళ్లడం అదృష్టంగా భావిస్తున్నానని అభిషేక్ మను సింఘ్వీ వెల్లడించారు. సిట్టింగ్ సీటును ఆయనకే ఇస్తారనే ప్రచారంతో బుధవారం రోజున సాయంత్రమే ఆయన హైదరాబాద్ చేరుకున్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే.. అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు అభిషేక్ మను సింఘ్వీ ధన్యవాదాలు చెప్పారు.అభిషేక్ సింఘ్వీకి సీటు ముందే ఖరారు కాగా రెండో రాజ్యసభ స్థానం కోసం కాంగ్రెస్ పార్టీలో తీవ్ర పోటీ నెలకొంది. చాలా మంది ఆశావహులు అనేక ప్రయత్నాలు చేయడం, ఢిల్లీ పెద్దలను కలవడం, తమకు అవకాశం ఇవ్వాలని కోరడం సహా సర్వశక్తులు ఒడ్డారు. ఇక అర్ధరాత్రి వరకు చర్చలు, సంప్రదింపులు జరిపిన తర్వాత వేం నరేందర్ రెడ్డికి అవకాశం ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డికి సన్నిహితుడిగా పేరున్న వేం నరేందర్ రెడ్డికి.. రాజ్యసభ సీటు ఇవ్వాలని ఆయన కోరం.. అందరితో మంచి సంబంధాలు ఉన్న వేం నరేందర్ రెడ్డికి ఇవ్వడంపై ఎవరి నుంచీ అభ్యంతరాలు రాకపోవడంతో కాంగ్రెస్ హైకమాండ్ కూడా చివరికి అంగీకరించింది.ఇక రెండో సీటుకు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని రంగంలోకి దింపితే పోటీ ఉండేది. కానీ ఆ పార్టీ రాజ్యసభ ఎన్నికలపై మౌనం వహించింది. అదే సమయంలో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన వ్యక్తికి కనీసం 10 మంది ఎమ్మెల్యేల సంతకాలు లేకుండా నామినేషన్ వేయడంతో అది స్క్రూటినీలో రిజెక్ట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. దీంతో అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డిలు పెద్దల సభలో అడుగుపెట్టడం ఇక లాంఛనం కానుంది.దేశంలోని 15 రాష్ట్రాల్లో 37 రాజ్యసభ స్థానాల భర్తీ కోసం గత నెల 26వ తేదీన నామినేషన్ల దాఖలు ప్రక్రియ మొదలైంది. నేటితో నామినేషన్ల దాఖలుకు చివరి రోజు కాగా.. రేపు (మార్చి 6వ తేదీన) వాటిని అధికారులు పరిశీలించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు మార్చి 9వ తేదీ వరకు అవకాశం కల్పించారు. ఇక మార్చి 16వ తేదీన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుండగా.. అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటించనున్నారు.

## హైదరాబాద్



# సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఏసీబీ దాడులు



**సికింద్రాబాద్..**ఫైనాన్స్ విభాగంలో ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ అధికారి సంతోష్ ను రెడ్ హ్యాండ్ గా పట్టుకున్న ఏసీబీ బృందం35 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులురిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం దరఖాస్తు ను పెన్షన్ ఆఫీస్ లోని పై అధికారికి పంపే క్రమంలో లంచం అడిగిన సంతోష్ కుమార్ఆడిట్ విభాగంలో పనిచేస్తున్న సంతోష్ కుమార్

# హైదరాబాద్: టోలీచౌకీలో ఘోర ప్రమాదం.. 5 అంతస్థుల భవనం కూలి నలుగురు మృతి



**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో మరో విషాదకరమైన ఘటన జరిగింది. టోలీచౌకీ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న భవనం కూలిపోవడంతో అక్కడే పనిచేస్తున్న నలుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఇక ఈ ఘటనలో మరింత మంది కార్మికులకు కూడా తీవ్ర గాయాలు కావడంతో.. వారిని హుటాహుటిన దగ్గర్లో ఉన్న ఆస్పత్రికి తరలించి ట్రీట్‌మెంట్ ఇప్పిస్తున్నారు. టోలీచౌకీ అల్ హస్నాత్ కాలనీలో నిర్మాణంలో ఉన్న 5 అంతస్థుల భవనం కూలిపోవడంతో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. గాయపడిన వారిలో కొందరు కార్మికుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం.ఐదు అంతస్థుల భవనం కూలిపోయింది. ఈ ఘటనలో నలుగురు కార్మికులు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. ఈ ప్రమాదంలో మరికొంత మంది కార్మికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. విషయం తెలిసిన పోలీసులు, అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ఇక భవనం కూలిన ఘటనకు సంబంధించిన విషయం తెలిసిన వెంటనే పోలీసులు, సంబంధిత అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని హుటాహుటిన సహాయక చర్యలు మొదలుపెట్టారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు.. దర్యాప్తు చేపట్టారు. కొత్త భవనానికి గోవా కర్రలు కట్టి.. వాటిపై నిలబడి కార్మికులు పనులు చేస్తుండగా.. అకస్మాత్తుగా ఆ కట్టెలు కూలిపోవడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మృతులు ఎవరు, వారి వివరాలు ఏంటి అనేది ఇంకా తెలియాల్సి ఉంది.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక



## మేడ్చల్ మల్కాజ్ గిరి



# మార్చురీలో శవాలను పిక్కు తింటున్న కుక్కలు కొర్ర సింధుచందు నాయక్

**జడ్చర్ల భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి**

ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి నీ నియోజకవర్గం లో శవాలను పిక్కని తింటున్నా కుక్కలు అవి పట్టించుకోకుండా పక్క రాష్ట్రాల నాయకుల గురించి మాట్లాడడం సిగ్గుచేటు జడ్చర్ల నియోజకవర్గం అభివృద్ధి చేసుకోవాలని సోయి లేదు సిగ్గుపడు అనిరుద్ రెడ్డి సిగ్గుపడు జనసేన పార్టీ వీర మహిళ నాయకురాలు కొర్ర సింధుచందు నాయక్దేవరకొండ నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయం సింధుచందు నాయక్ మాట్లాడుతూ.. జడ్చర్ల నియోజవర్గ ప్రజలకు జనసేన పార్టీ విజ్ఞప్తి కోరుతూ.. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డిగారికి ఓట్లు వేసి గెలిపించుకున్నారు కానీ ఈ అనిరుద్ రెడ్డికి పక్క రాష్ట్రంలో పక్క దేశంలో ఉన్న నాయకుల గురించి మాట్లాడుతారు తప్ప జడ్చర్ల నియోజకవర్గంలో జడ్చర్లకు అభివృద్ధి చేసుకునే బాటలో సోయి లేకుండా ఉన్నారని తీవ్రంగా ఖండిస్తున్నాను, నిన్న ఏదైతే ప్రభుత్వ ఆసుపత్రిలో నాగశాలకు చెందిన భీమేష్ ప్రమాదవశాత్తులో చెరువులో పడి చనిపోయాడు జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ రూమ్లో శవాన్ని కుక్కలు పిక్కుతినే దృశ్యం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పరిపాలనలో చూడాల్సి వస్తుందని, ఈ సందర్భంలో జనసేన పార్టీ అనిరుద్ రెడ్డికి నిలదీస్తుంది ఈ దృశ్యం చూసి జడ్చర్ల ప్రజలు సిగ్గుతోటి తలదించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది, ఇలాంటి నాయకులకు మేము ఓటు వేసి గెలిపించుకున్నాం . ఇలాంటి నాయకుడా మంచి పరిపాలన చేస్తాడని అనుకోని నమ్మినాం, అంత పెద్ద ప్రభుత్వ ఆసుపత్రిలో కనీసం ఫ్రిడ్జ్ బెడ్డు ఒక సిబ్బంది కూడా లేకుండా అలాంటి దృశ్యాలు ప్రజలు చూస్తుంటే నీకు పేడతో కొట్టాలా చెప్పుతో కొట్టాలా ప్రజలు వాపోతున్నారు, అనిరుద్ రెడ్డి నీకు చిత్తశుద్ధి ఉంటే జడ్చర్ల నియోజవర్గ ప్రభుత్వ ఆసుపత్రి ప్రభుత్వ పాఠశాలలు ప్రజల నిర్ణయం ప్రకారంగా




అభివృద్ధి అయ్యేవిధంగా కార్యక్రమాలు పెట్టుకోవాలని జనసేన పార్టీ వీర మహిళ నాయకురాలు కొర్ర సింధుచందు నాయక్ హెచ్చరించారు మరొకసారి నియోజకవర్గ అభివృద్ధి పక్కన పెట్టి పక్క రాష్ట్రాల నాయకుల గురించి మాట్లాడితే తెలంగాణ ప్రజలు జడ్చర్ల ప్రజలు ఊరుకో పోరని హెచ్చరిస్తా ఉన్నాను ఖబర్దార్ అని అన్నారు

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలకు 20 ప్లాస్టిక్ కుర్చీల పంపిణీ.. ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు హామీ






**రాయపోల్, మార్చి 5 :** విద్యార్థులు చదువుపైనే పూర్తి దృష్టి పెట్టి కష్టపడి చదివితే భవిష్యత్తు బంగారుమయం అవుతుందని గజ్వేల్ రోటరీ క్లబ్ గవర్నర్ రాం ప్రసాద్ సూచించారు. గురువారం రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు గజ్వేల్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాల కంప్యూటర్ ల్యాబ్కు 20 ప్లాస్టిక్ కుర్చీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే జీవితాంతం సుఖంగా జీవించవచ్చని అన్నారు. విద్య అనది ప్రతి ఒక్కరి జీవితాన్ని మార్చే గొప్ప ఆయుధమని, సమయాన్ని వృథా చేయకుండా చదువుపైనే దృష్టి సారించాలని విద్యార్థులకు రోటరీ క్లబ్ గవర్నర్ రాం ప్రసాద్ సూచించారు. లక్ష్యాన్ని నిర్ణయించుకొని పట్టుదలతో ముందుకు సాగితే ఎవరైనా ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని ఆయన చెప్పారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు మంచి నీటి కొరత ఉందని నీటి శు ద్దీకరణ యంత్రం కావాలని కోరారు. దీంతో రాం ప్రసాద్ రెండు నెలల్లో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఆర్వో ప్లాంట్ ఏర్పాటు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాసంపల్లి రాజు, ఉపసర్పంచ్ హనుమంతు రాజు, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ జగదీశ్వర్, జిల్లా ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్, సెక్రెటరీ సాయి రెడ్డి, బాలకృష్ణ, రోటరీ క్లబ్ సభ్యులు కరుణాకర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాసంపల్లి రాజు, ఉపసర్పంచ్ హనుమంతు రాజు, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ జగదీశ్వర్, జిల్లా ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్, సెక్రెటరీ సాయి రెడ్డి, బాలకృష్ణ, రోటరీ క్లబ్ సభ్యులు కరుణాకర్ రెడ్డి, నరసింహా రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు మహేందర్ రెడ్డి, పుట్టరాజు, ఉషనగల్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. నరసింహా రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు మహేందర్ రెడ్డి, పుట్టరాజు, ఉషనగల్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శిధిలావస్థలో తెల్కపల్లి తహసీల్దార్ కార్యాలయం, టాయిలెట్స్ లేక ఇబ్బంది పడుతున్న ఉద్యోగులు

**తెలకపల్లి : భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :**

తెల్కపల్లి తహసిల్దార్ కార్యాలయం పైపెచ్చులు అన్నీ ఊడిపోయి అప్పుడో...ఇప్పుడో... అన్నట్లు ఉంది, వర్షాకాలంలో స్లాబ్ నుండి నీరు రావడం వలన కొన్ని కొన్ని సార్లు గోడ కూడా షాక్ వస్తుంది, తహసిల్దార్ కార్యాలయంలో టాయిలెట్స్ లేక రోజులు కాదు,నెలలు కాదు, సంవత్సరాలు అవుతుంది, కార్యాలయంలో ఉద్యోగులు టాయిలెట్స్ లేక చాలా ఇబ్బంది పడుతున్నారు, ఫర్నిచర్ తుక్కుతుక్కుగా అయిపోయాయి, రికార్డు గదిలో రికార్డులు వెతుక్కోవాలంటే రోజులు పడుతుంది, నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపననే లేదు, కనీసం టాయిలెట్స్ అయినా కట్టించండని ఉద్యోగులు కోరుకుంటున్నారు, రాష్ట్ర ఆదాయానికి దిక్సూచి రెవిన్యూ కార్యాలయాలు అటువంటి కార్యాలయాలే శిథిలావస్థకు గురవుతున్నాయి, ఎప్పుడు కూలి నెత్తిన పడతాయా అన్నట్టు బిక్కుబిక్కుగా ప్రజలు రైతులు భయపడుతున్నారు, ఆదాయం ఒక్కటే కాదు కార్యాలయాలు అంటే ఆదర్శంగా కూడా నిలవాలి అంటున్నారు , ప్రజా సంక్షేమం కోసమే పనిచేస్తున్న ప్రభుత్వాలు కొంచమైనా ప్రజల గురించి పట్టించుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు, భవన నిర్మాణం ఎప్పుడైనా చేయండి కానీ ముందుగా మాత్రం టాయిలెట్స్ కట్టించాలని ప్రజలు




కూడా కోరుకుంటున్నారు,

# వాహన తనిఖీలో అక్రమంగా నాటు సారా సరఫరా

**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి**

దేవరకొండ ఎక్సైజ్ అధికారులు మరియు సిబ్బంది దేవరకొండ మండలంలోని దుబ్బు తండాలో నిర్వహించిన వాహన తనిఖీలో అక్రమంగా నాటు సారా సరఫరా చేస్తున్న ఒక వ్యక్తిని, ఒక ద్విచక్ర వాహనాన్ని మరియు 8 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ తనిఖీలో ఎస్సై నరసింహా, వీరబాబు, కానిస్టేబుళ్లు భాస్కర్, భాను, రాము, కృష్ణలు పాల్గొన్నారు.



భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక

# ప్రకృతి సంపదల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**వీపనగండ్ల తూముకుంట వాగు వద్ద 9 ట్రాక్టర్లు సీజ్ నిందితులపై కేసులు నమోదు**

**జిల్లాలో 3 రోజుల్లో 30 ఇసుక ట్రాక్టర్లపై కేసులు నమోదు**

**అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు**





**భవిష్యత్తు ప్రజాపాలన ప్రతినిధి అవినాష్:** వనపర్తి జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకం, రవాణా చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష లేదు ఇసుక అక్రమ రవాణా చేసే వాహనాలను సీజ్ చేసి ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అణిచివేస్తామని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి అన్నారు.వనపర్తి జిల్లా వీపనగండ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. తూముకుంట వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు అందిన సమాచారంతో, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వనపర్తి సీఐ సుగంధ రత్నం, వీపనగండ్ల ఎస్సై రాణి, పోలీసులతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 9 ట్రాక్టర్లను పోలీసులు పట్టుకొని స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, తెలిపారు. గత మూడు రోజుల వ్యవధిలోనే జిల్లాలో 30 కేసులు నమోదు ఒక వీప నగండ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఇసుక 15 ట్రాక్టర్లపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ గారు వెల్లడించారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక అక్రమ తవ్వకం లేదా రవాణాకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు గుర్తిస్తే ట్రాక్టర్లు, వాహనాలను తక్షణమే స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేసి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇసుక అక్రమ రవాణాలో పాల్గొనే వారు వాహనాలు సీజ్ కావడం, కేసులు నమోదు కావడం వంటి తీవ్ర పరిణామాలు తప్పవని గుర్తుంచుకోవాలని సూచించారు. అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అరికట్టేందుకు పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తున్నామని, ఎవరు చట్టాన్ని అతిక్రమించినా కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు.ప్రకృతి సంపదలను అక్రమంగా దోచుకోవడం వల్ల పర్యావరణ సమతుల్యతకు తీవ్ర భంగం కలుగుతుందని, భవిష్యత్ తరాలకు ప్రమాదకర పరిస్థితులు ఏర్పడే అవకాశముందని అందువల్ల ప్రజలు చట్టాలను గౌరవిస్తూ ఇసుక అక్రమ తవ్వకం, రవాణా వంటి అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు.జిల్లాలో ఎక్కడైనా అక్రమ ఇసుక తవ్వకం లేదా రవాణా జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని, చట్ట అమలులో ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు. ప్రజల సహకారంతోనే అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అరికట్టగలమని ఆమె పేర్కొన్నారు.

# కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే సమ్మెకు పిలుపు : ఏఐటీయూసీ కేంద్ర కమిటీ




**రుద్రంపూర్, మార్చి 5:** సింగరేణి లో కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే సమ్మెకు పిలుపునిస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు అన్నారు. గురువారం గోదావరిఖనిలో జరిగిన ఏఐటియుసి కేంద్ర కమిటి సమావేశంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ....సింగరేణి యాజమాన్యం గుర్తింపు సంఘం ఏఐటియుసితో నవంబర్ 2024 , మార్చి 2025లో జరిగిన స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో పలు డిమాండ్ లను అంగీకరించి అమలు చేయడం లేదని ఆరోపించారు. ముఖ్యంగా స్వంత ఇంటి పథకాన్ని, పెర్క్స్ పై ఇన్ కం టాక్స్ చెల్లింపులపై సర్క్యులర్లను జారీ చేయకుండా కార్మికులను మోసం చేస్తుందని ఆరోపించారు. ఏసీబీ కేసుతో సంబంధం లేకుండా మెడికల్ బోర్డును వెంటనే నిర్వహించాలి. మెడికల్ బోర్డు ను ఏసీబీ విచారణ పేరుతో నిలిపి వేశారని వారు ఆరోపించారు. అనారోగ్యం వల్ల కార్మికులు చాలా మంది మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకొని సంవత్సరాలు గడిచినా ఇప్పటి వరకు మెడికల్ బోర్డు కు పిలువ కుండా కాలయాపన చేస్తూ కార్మికులను యాజమాన్యం ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. మారుపేర్లు విజిలెన్స్ కేసుల కార్మికుల డిపెండెంట్లకు ఉద్యోగాలు ఇవ్వకుండా యాజమాన్యం సమస్య రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉందని పరిష్కారం చూపకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల వారికి ఉద్యోగాలు రావడం లేదని వారు ఆరోపించారు. జనరల్ సమ్మెలో పాల్గొన్న కాంట్రాక్టు కార్మికుల నుంచి జీతం రికవరీ చేస్తామని యాజమాన్యం ఆదేశాలు జారీ చేసిందని, దానిని వెంటనే రద్దు చేసి రికవరీ చేయొద్దని డిమాండ్ చేశారు.కొత్త గనులను సింగరేణికి కేటాయించాలని కేంద్ర ప్రభుత్వంపై ఆందోళనలు..కేంద్ర ప్రభుత్వం సింగరేణి కి కొత్త గనులు ఇవ్వకుండా తెలంగాణ లో ఉన్న సింగరేణి సంస్థ ను నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. వేలంతో సంబంధం లేకుండా తెలంగాణ లో ఉన్న కొత్త గనులు సింగరేణి కి కేటాయించాలని డిమాండ్ చేశారు. సింగరేణి లో మైనింగ్, క్లరికల్, ట్రేడ్స్ మెన్ ల సమస్యల ను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, లేకుంటే సమ్మె కు పిలుపునిస్తామని వారు పేర్కొన్నారు.ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, ఉప ప్రధాన కార్యదర్శులు కే.సారయ్య, వై.వి.రావు, ముస్కె సమ్మయ్య, మడ్డి ఎల్లా గౌడ్, కే.వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు అక్బర్ అలీ, కవ్వంపల్లి స్వామి, కందుకూరి రాజారత్నం, బ్రాంచ్ కార్యదర్శులు బాజీ సైదా, మల్లికార్జున్, రాంగోపాల్, రమేశ్, తిరుపతి, మల్లేష్, జీగురు రవిందర్, ఎం.ఆర్.సి రెడ్డి, రంగు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జనగాం




# పంచాయతీల్లో కొత్త సర్పంచ్ ఎం పాత సర్పంచ్.. పెండింగ్ బిల్లులపై లొల్లి.. రంగంలోకి మంత్రి సీతక్క




తెలంగాణలో దాదాపు 2 ఏళ్ల ఆలస్యంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. జనవరి నెలలోనే గ్రామాల్లో కొత్త పాలక వర్గాలు ఏర్పడి.. సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లతో పాలన సాగుతోంది. తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికలు ఆలస్యం చేయడంతో.. కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేయకుండా పెండింగ్‌లో ఉంచింది. ఎన్నికలు పూర్తి అయిన తర్వాత మాత్రమే వాటిని రిలీజ్ చేస్తామని తేల్చి చెప్పింది. దీంతో ఇటీవల ఎన్నికలు పూర్తై గ్రామాల్లో కొత్త సర్పంచ్‌లు వచ్చిన తర్వాత.. దశల వారీగా 15వ ఆర్థిక సంఘం నిధులను కేంద్రం విడుదల చేస్తోంది. అదే సమయంలో గ్రామాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధులను కేటాయిస్తోంది. ఇక్కడే ఇప్పుడు అసలు సమస్య మొదలైంది.పలు విడతల్లో కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు సుమారు రూ. 1,034 కోట్ల నిధులను ఇటీవలె విడుదల చేసింది. ఇప్పుడు ఈ నిధుల గురించే.. కొత్త సర్పంచ్‌లు, పాత సర్పంచ్‌లకు మధ్య తీవ్ర గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. తాము గతంలో సర్పంచ్ హోదాలో గ్రామాల్లో చేపట్టిన మౌలిక సదుపాయాలు కల్పించామని.. వైకుంఠధామాలు, డ్రైనేజీలు, క్రీడా ప్రాంగణాలు వంటి అభివృద్ధి పనులు చేసినట్లు పాత సర్పంచులు చెబుతున్నారు. ఆ పనులకు అప్పట్లో బిల్లులు రాకపోవడంతో తీసుకొచ్చిన అప్పులకు వడ్డీలు పెరుగుపోతున్నాయని పాత సర్పంచ్‌లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పెండింగ్‌లో ఉన్న దాదాపు రూ.1,000 కోట్లకు పైగా పాత బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం విడుదలైన నిధులపై తమకే హక్కు ఉంటుందని తేల్చి చెబుతున్నారు. ఇక.. కొత్త సర్పంచ్‌లు మాత్రం వాటికి ససేమిరా అనడంతో అసలు వివాదం మొదలైంది. తాము పంచాయతీ ఎన్నికల్లో ఎన్నో హామీలు ఇచ్చి, గ్రామాలను డెవలప్ చేస్తామని ప్రజలకు మాట ఇచ్చామని.. ఇప్పటివరకు వచ్చిన నిధులు మొత్తాన్ని పాత బకాయిలకే చెల్లిస్తే.. ఇక గ్రామాల్లో అభివృద్ధి ఎలా చేయాలంటూ ప్రశ్నిస్తున్నారు.తాము అధికారంలోకి వచ్చీ రాగానే.. కేంద్రం నుంచి విడుదలైన నిధులను ఇవ్వకపోతే.. ఇక గ్రామ పంచాయతీలను ఎలా నడపాలంటూ ప్రశ్నిస్తున్నారు. గ్రామాలను అభివృద్ధి చేయడం కోసం కొత్త పనులు ప్రారంభించకుండా కేవలం పెండింగ్ బకాయిలు తీర్చడానికే తాము కొత్తగా పదవుల్లోకి వచ్చామా అంటూ కొత్త సర్పంచ్‌లు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.పెండింగ్ నిధుల్లో కేంద్రం కొంత మాత్రమే విడుదల చేయడం.. అందులో చాలా వరకు పాత బకాయిలు చెల్లించడానికే ఉపయోగించడం వల్ల.. గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, స్ట్రీట్ లైట్స్ వంటి అత్యవసర పనులు చేసేందుకు కూడా నిధులు లేకుండా పోతున్నాయని కొత్త సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని.. కేంద్రం నుంచి పెండింగ్‌లో ఉన్న మిగతా నిధులను కూడా త్వరగా విడుదలయ్యేలా చూడాలని తెలంగాణ గ్రామ సర్పంచుల సంఘం విజ్ఞప్తి చేస్తోంది.


నిధుల విషయంలో కొత్త, పాత సర్పంచ్‌ల విషయంలో ఈ ఉద్రిక్తత తలెత్తడంతో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క స్పందించారు. గతంలో గ్రామాల్లో చేపట్టిన తాగునీరు, పారిశుద్ధ్య పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను.. తాజాగా విడుదలైన నిధుల నుంచి చెల్లించాలని మంత్రి సీతక్క స్పష్టం చేసింది. అదే సమయంలో పంచాయతీల్లో అందుబాటులో ఉన్న నిధుల్లో నుంచి గ్రామ పంచాయతీ సిబ్బందికి వేతనాలు ఇవ్వాలని సూచించారు.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక





## మొదటి హామీమంజు నాయక్ కళ్యాణ లక్ష్మి నీ అమలు చేసిన కౌన్సిలర్



**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి**

ఈ రోజు 16 వార్డ్ కౌన్సిలర్ గారి మొదటి హామీ మేరకు మంజు నాయక్ కళ్యాణ లక్ష్మి అనే హామీ నీ అందజేశారు నక్క భాస్కర్ గారి కూతురి వివాహానికి మన16వ వార్డు కౌన్సిలర్ కేతావత్ రుప్లా నాయక్ గారు 10,116 రూ చెక్కును అందజేశారు మాట్లాడుతూ నేను హామీ ఇచ్చిన ఒక్కొక్కటిగా నెరవేరుస్తా ఇచ్చిన మాట ప్రకారం మంజు నాయక్ కళ్యాణ లక్ష్మి నీ అందజేశారు రూప్లా నాయక్

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మంజూరైన సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ రాంసింగ్ నాయక్



**దేవరకొండ :** దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ గారి ఆధ్వర్యంలో యం. (జి,యన్,ఆర్,ఈ,జి,ఎస్) నిధుల నుంచి మైనంపల్లి గ్రామంలో మంజూరైన 5 లక్షల వ్యయంతో కూడిన సీసీ రోడ్డు పనులను బీచ్యతాండ లో మైనంపల్లి సర్పంచ్. మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్ గారు అధికారులు. పాలకవర్గ సభ్యులతో కలిసి పనులను ప్రారంభించారు ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ లాలూ నాయక్.పంచాయతీ రాజ్ డీఈ లింగారెడ్డి. ఏ ఈ.శంకర్. వార్డు సభ్యులు కిషన్.లక్ష్మీ ప్రశాంత్. సంతోష వెంకట్.గ్రామస్తులు పాల్గొన్నారు

# బకాయిలు తక్షణమే విడుదల చేయాలి: నేషనల్ ప్రెసిడెంట్ కేతవత్ బాబురామ్ నాయక్

**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి**

16 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును తాకట్టు పెడతారా? ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి: నేషనల్ ప్రెసిడెంట్ కేతవత్ బాబురామ్ నాయక్ డిమాండ్

హైదరాబాద్: రాష్ట్రంలో విద్యార్థుల పాలిట శాపంగా మారిన ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్ బకాయిల అంశంపై రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు మరియు జాతీయ అధ్యక్షులు కేతవత్ బాబురామ్ నాయక్ తీవ్రంగా స్పందించారు. 16 లక్షల మంది నిరుపేద, దళిత, గిరిజన మరియు వెనుకబడిన తరగతుల విద్యార్థుల విద్యను నిలిపివేయడం ప్రభుత్వ వైఫల్యమేనని ఆయన ధ్వజమెత్తారు.

ప్రభుత్వ నిర్లక్ష్యంపై బాబురామ్ నాయక్ లేవనెత్తిన ప్రధానాంశాలు:

1. అంధకారంలో 16 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు

రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 16 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వం అందించే స్కాలర్‌షిప్‌లపై ఆధారపడి ఉన్నత చదువులు చదువుతున్నారు. గత రెండు మూడేళ్లుగా పేరుకుపోయిన బకాయిల వల్ల విద్యార్థులు కాలేజీ ఫీజులు చెల్లించలేక, పరీక్షలు రాయలేక మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. ఇది కేవలం ఆర్థిక సమస్య కాదు, ఒక తరాన్ని విద్యాహీనులుగా మార్చే కుట్ర.

2. నిలిచిపోయిన సర్టిఫికెట్లు – కోల్పోతున్న ఉద్యోగ అవకాశాలు

ఫీజు రీయింబర్స్‌మెంట్ రాకపోవడంతో ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలు విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను వెనక్కి ఇవ్వడం లేదు. దీనివల్ల చదువు పూర్తయిన విద్యార్థులు ఉద్యోగ ఇంటర్వ్యూలకు వెళ్లలేక, ఉన్నత చదువులకు దరఖాస్తు చేసుకోలేక అగమ్యగోచర స్థితిలో ఉన్నారు. ప్రభుత్వం వెంటనే కాలేజీలతో మాట్లాడి విద్యార్థుల సర్టిఫికెట్లు విడుదల చేయించాలి.

3. 'రైట్ టు ఎడ్యుకేషన్' స్ఫూర్తికి విరుద్ధం

రాజ్యాంగం కల్పించిన విద్యా హక్కును కాలరాయడం దుర్మార్గం. స్కాలర్‌షిప్ నిధులు ఇతర పథకాలకు మళ్లించడం వల్ల హాస్టళ్లలో మెస్ బిల్లులు పెండింగ్‌లో పడి విద్యార్థులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి



నెలకొంది. నిధుల మళ్లింపుపై శ్వేతపత్రం విడుదల చేయాలని బాబురామ్ నాయక్ డిమాండ్ చేశారు.

ప్రభుత్వానికి డిమాండ్లు:తక్షణ నిధుల విడుదల: పెండింగ్‌లో ఉన్న సుమారు 5 వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ఒకే విడతలో విడుదల చేయాలి.డైట్ మరియు మెస్ ఛార్జీలు: పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ ఛార్జీలను పెంచి, పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలి.ప్రత్యేక విభాగం: స్కాలర్‌షిప్ పంపిణీలో జాప్యం జరగకుండా ఒక ప్రత్యేక పర్యవేక్షణ విభాగం ఏర్పాటు చేయాలి.

న్యాయ పోరాటం: ప్రభుత్వం స్పందించని పక్షంలో, ఆర్టిఐ చట్టం ద్వారా నిధుల మళ్లింపు వివరాలను బయటపెట్టి, విద్యార్థుల తరపున న్యాయ పోరాటానికి సిద్ధమని హెచ్చరించారు.ఒక విద్యార్థి చదువు ఆగిపోవడం అంటే ఒక కుటుంబం పేదరికంలోకి వెళ్లడమే. ప్రభుత్వం తక్షణమే స్పందించి బకాయిలు విడుదల చేయాలి, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతాం, అని కేతవత్ బాబురామ్ నాయక్ స్పష్టం చేశారు.

# హోలీ పండుగ ఉత్సవల్లో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్రనాయకులు నేనావత్ కిషన్ నాయక్

**- ఘనంగా గిరిజనుల సాంప్రదాయ పండుగ హోలీ వేడుకలు**





**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి మార్చి06**

గన్యతండా గ్రామపంచాయతీ పరిధిలలో జరిగిన గిరిజనుల సాంప్రదాయ పండుగ హోలీ సందర్భంగా వివిధ తండాల ప్రజలు వేలాదిగా తరలి వచ్చారు హోలీ వేడుకల్లో చిన్న పిల్లలు నుండి పెద్దవాళ్ళ వరకు అందరూ సంతోషంగా జరుపుకునే పండుగ మూడు నాలుగు సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఈ పండగ చూడడం కోసం గ్రామ ప్రజలు ఎక్కడున్నా తమ ఉరికి చేరుకుంటారు 20రోజుల ముందే అన్ని తండాలకు వెళ్లి అందర్నీ కలుపుకొని 7రోజులు గా కాళ్లకు గజ్జలు తలకు రుమాలు కట్టుకొని చేతులలో గొడుగుతో చేసే నృత్యాలు అందర్నీ ఆకట్టుకుంటాయి రంగుల పండుగ హోలీ మన జీవితాల్లో సంతోషం, స్నేహం, సమానత్వం, ఐక్యతను నింపాలని ఊరు ప్రజలు కోరుకుంటారు.అసూయ,ద్వేష బాధలను రంగులతో కలిసి ఈ రోజే కడిగేసి, ప్రేమ, ఆనందం ఆశలతో కొత్తజీవితం ప్రారంభించాలని





బిఆర్ఎస్ రాష్ట్రనాయకులు నేనావత్ కిషన్ నాయక్ అన్నారు ఈ సంప్రదాయ వేడుకను గన్య తండా సర్పంచ్ గోపాల్ నాయక్ కూడా బంజారాలకు ప్రతి రంగు మీ జీవితంలో కొత్త ఉత్సవాన్ని, విజయాన్ని శాంతిని తీసుకురావాలని, మీ కుటుంబానికి ఆరోగ్యం, సుఖ సంతోషాలు ఎల్లప్పుడూ నిలిచిపోవాలని కోరుకుంటున్నా మీకు మరియు మీ కుటుంబ సభ్యులకు, దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు అని తెలియజేశారు అనంతరం తండవాసులు అందరూ రంగులతో ఆడిపాడారు

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక
వరంగల్

# ఘనంగా ముగిసిన గిరిజనుల సాంప్రదాయ పండుగ హోలీ వేడుకలు





**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి మార్చి06** జోడుబాయితండా గ్రామపంచాయతీ పరిధిలలో జరిగిన గిరిజనుల సాంప్రదాయ పండుగ హోలీ సందర్భంగా వివిధ తండాల ప్రజలు వేలాదిగా తరలి వచ్చారు హోలీ వేడుకల్లో చిన్న పిల్లలు నుండి పెద్దవాళ్ళ వరకు అందరూ సంతోషంగా జరుపుకున్నారు ఈ పండుగ మూడు నాలుగు సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఈ పండగ చూడడం కోసం గ్రామ ప్రజలు ఎక్కడున్నా తమ ఉరికి చేరుకుంటారు కాళ్లకు గజ్జలు తలకు రుమాలు కట్టుకొని చేతులలో గొడుగుతో చేసే నృత్యాలు అందర్నీ ఆకట్టుకుంటాయి రంగుల పండుగ హోలీ మన జీవితాల్లో సంతోషం, స్నేహం, సమానత్వం, ఐక్యతను నింపాలని ఊరు ప్రజలు కోరుకుంటారు.అసూయ,ద్వేష బాధలను రంగులతో కలిసి ఈ రోజే కడిగేసి, ప్రేమ, ఆనందం ఆశలతో కొత్తజీవితం ప్రారంభిస్తారని తండా వాసులు గట్టిగా నమ్ముతారు ఈ సంప్రదాయ వేడుకలు బంజారాలకు ప్రతి రంగు మీ జీవితంలో కొత్త ఉత్సవాన్ని, విజయాన్ని శాంతిని తీసుకురావాలని, మీ కుటుంబానికి ఆరోగ్యం, సుఖసంతోషాలు ఎల్లప్పుడూ నిలిచిపోవాలని కోరుకుంటున్నారూ మీకు మరియు మీ కుటుంబ సభ్యులకు, దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు జడ్పీటీసీ పోటీ చేసి ఓడిపోయిన రమేష్ నాయక్ అన్నారు అనంతరం తండవాసులు అందరూ రంగులతో ఆడిపాడారు

# నా కుమారుడిని బతికించండి ఓ తండ్రి చేతులెత్తి వేడుకోలు

**- హృదఖర్చులకు అనవసరంగా ఇస్తున్నా దాతలకు నాయకులలకు విన్నపం...**

**- ఓ సామాన్య బాలుడిని కాపాడుకుందాం తలో చేయి వేస్తే బాబు ప్రాణాలు కాపాడుకోవచ్చు**

**ఫోన్ పే నెంబర్ 9951862906**






**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి**
హోలీ పండుగ రోజున జరిగిన రోడ్డు ప్రమాదం హృదయ విధారకమైన సంఘటన దేవరకొండ పట్టణంతోపాటు పరిసర ప్రాంతాల ప్రజలను కంటతడి పెట్టించింది. ప్రమాదంలో కార్తికేయ అనే యువకుడు చనిపోగా అదే రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయపడిన ఇంకో యువకుడు తనీష్ తీవ్ర గాయాలై ఆసుపత్రిలో వెంటిలేటర్ పై చికిత్స పొందుతున్నాడు కుమారుడి వైద్య ఖర్చులకు డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారు అని ముప్పారం రవి తెలియజేశారు. తన కొడుకును బ్రతికించడం కోసం ఆర్థిక సహాయం అందించమని చేతులెత్తి ప్రాధేయ పడుతున్నాడు పదవ తరగతి చదువుతున్న తన కుమారుడు హోలీ పండుగ రోజు ఉప్పు వాగు వద్ద బైక్ పై వెళుతూ ప్రమాదానికి గురయ్యాడని ప్రాణాలను కాపాడడం మీ అందరి చేతుల్లో ఉందంటూ కన్నీటి పర్వంతమవుతూ తోచిన సహాయం అందించాలని వేడుకుంటున్నాడు. సహాయం చేయదలచిన వారు 9951862906 నెంబర్ కు మీ సహాయాన్ని అందించి తన కొడుకు ప్రాణాలను కాపాడాలని ప్రతి ఒక్కరిని ఆసుపత్రి నుండి వేడుకుంటున్నాడు

# దొంగలున్నారు జాగ్రత్త!!!

**- గాంధీనగర్లో దొంగతనం: 10 తులాల బంగారం నగదు అపహరణ.**



**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన ప్రతినిధి**
పట్టణం గాంధీనగర్లో దొంగలు హల్చల్ చేశారు. శతవేలి శ్రీనివాసరావు, లీలారాణి దంపతుల ఇంట్లోకి చొరబడిన దుండగులు.. బీరువాలో ఉన్న 10 తులాల బంగారం రూ. 25,000 నగదును ఎత్తుకెళ్లారు. తమ సొమ్ము పోవడంతో బాధితులు లబోదిబోమంటున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు

# మహిళల సాధికారత సమాజ అభివృద్ధికి కీలకం : కేయూ రిజిస్ట్రార్ వల్లూరి రాంచంద్రం




**హనుమకొండ చౌరస్తా :** మహిళల సాధికారత మాజ అభివృద్ధికి కీలకమని కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్, ప్రొఫెసర్ వల్లూరి రాంచంద్రం ) అన్నారు. యూనివర్సిటీ ఆర్ట్స్??అండ్ సైన్స్?? కాలేజీ మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్య, ఆర్థిక స్వావలంబన, సామాజిక చైతన్యం ద్వారా మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగుతున్నారన్నారు.గౌరవ అతిథిగా హాజరైన కేయూ విశ్రాంత ఆచార్యురాలు వి.శోభ మాట్లాడుతూ మహిళా విద్య ప్రాధాన్యతను వివరించారు. ఆధునిక సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అత్యంత కీలకమని, విద్యావంతులైన మహిళలు కుటుంబం అభివృద్ధికి తోడ్పడటమే కాక సమాజానికి మార్గదర్శకులవుతారని తెలిపారు.ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ విద్యార్థినులు ఆత్మవిశ్వాసం, నైపుణ్యాలు పెంపొందించుకోవడం ద్వారా సమాజంలో నాయకత్వ పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రెహ్మాన్, ఉమెన్ సెల్ కోఆర్డినేటర్ శ్రీలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక



## నాగర్‌కర్నూల్



# ఆరోగ్య మిషన్- 99 రోజుల కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహించాలి

### - జిల్లా డి ఎం హెచ్ ఓ కె .రవికుమార్





**నాగర్ కర్నూల్ జిల్లా భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘుసాగర్ :** 6వ తారీకు మార్చి నుండి 12 తారీకు జూన్ వరకు నిర్వహించే బోయే కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్ ప్రోగ్రాం అధికారులకు డిప్యూటీ డి ఎం హెచ్ వో లకు, వైద్యాధికారులకు పర్యవేక్షణ సిబ్బందికి సూచించారు. తేదీ 05/03/2026, గురువారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో వైద్యాధికారులకు పర్యవేక్షణ సిబ్బందికి సమావేశం నిర్వహించారు. మార్చి 6 నుండి 31ర్ మార్చ్ వరకు (మాతా ,శిశు సంరక్షణ ,కౌమారుల మరియు వయోవృద్ధుల సంరక్షణ)జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో స్పెషలిస్ట్ వైద్య నిపుణులచే ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహిస్తారు. ఈ వైద్య శిబిరంలో స్త్రీవైద్య నిపుణులు, చిన్నపిల్లల, ఎముకల, దంత ,కంటి , జనరల్ మెడిసిన్ వైద్య నిపుణుల సేవలు అందుబాటులో ఉంటాయి. కావున గ్రామాల నుంచి ప్రజలను ఈ వైద్య శిబిరాలకు తరలించి వారి సేవలను తీసుకోవాలి. గ్రామంలోని సర్పంచ్ మరియు ఇతర ప్రజాప్రతినిధుల సహకారం, స్వయం సహాయక బృందాల సహకారం తీసుకోవాలని డిఎంహెచ్వో సిబ్బందికి సూచించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలి. మార్చి 8వ తారీఖున జిల్లా కేంద్ర ఆస్పత్రిలో తాలూకా ఆసుపత్రుల్లో 14 సంవత్సరాల బాలికలకు గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ రాకుండా హెచ్పివి టీకాకరణ కార్యక్రమం ప్రారంభించబడుతు ంది. 1వ తారీకు ఏప్రిల్ నుండి 15 ఓ తారీకు ఏప్రిల్ వరకు 30 సంవత్సరాల పైబడిన అందరికీ అసాంక్రమిక వ్యాధులైన రక్తపోటు మధుమేహము,నోటి క్యాన్సర్, బ్రెస్ట్ మరియు సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారు. 16 వ తారీకు ఏప్రిల్ నుండి 15 వ తారీఖు మే వరకు గ్రామాలలో క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరాలు, హెచ్ఐవి స్క్రీనింగ్ పరీక్షలు, అంటువ్యాధుల నిర్వహణ నివారణ గురించి , వడిదెబ్బ నివారణ గురించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ఈ కార్యక్రమాన్ని పగడ్బందీగా అమలు చేయాలని డి ఎం హెచ్ ఓ డాక్టర్ కె.రవికుమార్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రఫీక్, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ కృష్ణమోహన్, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి, డాక్టర్ భీమా నాయక్ ,డాక్టర్ తారా సింగ్, ఉప జిల్లా మాస్ మీడియా అధికారి రాజగోపాల చారి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆర్ బి ఎస్ కే వైద్యాధికారులు ,ఎం పి హెచ్ ఈ ఓ లు విజయ్ కుమార్, కోట్ర నిరంజన్, సి హెచ్ ఓ మిన్హాజ్, డి పి ఎం ఓ మధుమోహన్, డి డి ఎం సందీప్, పర్యవేక్షణ సిబ్బంది, ఎస్ పి ఎస్ ఆరిఫ్, శ్రీనివాసులు తదితర సిబ్బంది పాల్గొన్నారు

# నాగోల్‌లో కేటీఆర్ పర్యటన.. అలర్ట్ అయిన రాష్ట్ర సర్కార్



**హైదరాబాద్ :** నేడు నాగోల్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అలర్ట్ అయింది. కేటీఆర్ వ స్తు న్నా ర ని నే వియషయం తెలియడంతో రంగంలోకి దిగిన జీహెచ్ఎంసీ సిబ్బంది నాగోల్ మూసీ పరీవాహక ప్రాంతాన్ని కార్మికులతో శుభ్రం చేయించారు. మొక్కలకు నీళ్లు పడుతుండటం విశేషం. కాగా, ఇండ్లు కూల్చకుండా, భూములు లాక్కోకుండా తక్కువ ఖర్చుతో మూసీని ఎలా సుందరీకరించవచ్చో ఈ పర్యటనలో కేటీఆర్ ప్రజలకు ఫ్తార్ విందుకు హాజరవుతారు. ఆయన వెంట ఎమ్మెల్సీ వాణీ దేవి, ఎమ్మెల్యేలు కాలేరు వంకటేష్, సబితా ఇంద్రారెడ్డి మాజీ మంత్రి మహమూద్ అలీ, బీఆర్ఎస్ నేతలు ఉన్నారు.కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న పనులతో గత రెండు సంవత్సరాల నుంచి మాకు నిద్రపట్టడం లేదంటూ మూసీ బాధితుడు ఆందోళన వ్యక్తం చేశాడు. గత కేసీఆర్ ప్రభుత్వంలో మూసీ సుందరీకరణలో భాగంగా నిర్మించిన నాగోల్ ల్యూని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, సుధీర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, కాలేరు వెంకటేష్, ఎమ్మెల్సీ వాణి దేవి ఇతర నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా సదరు మూసీ బాధితుడు మాట్లాడుతూ.. నాకు తెలిసినప్పుడు వివరిస్తారు.మూసీ మురుగును పారదోలేందుకు చేపట్టే పనుల గురించి చెప్తారు. సాయంత్రం 6 గంటలకు మల్కాజిగిరి నియోజకవర్గంలోని అల్వాల్‌లో ఇవివరిస్తారు.మూసీ మురుగును పారదోలేందుకు చేపట్టే పనుల గురించి చెప్తారు. సాయంత్రం 6 గంటలకు మల్కాజిగిరి నియోజకవర్గంలోని అల్వాల్‌లో ఇనా భార్య 9 నెలల గర్భిణీ. అప్పటి నుంచి నాకు సరిగా నిద్రపట్టడం లేదు. అప్పుడు కూడా నా భార్య ప్రెగ్నెంట్. ఇప్పుడు కాదు.. మా ఇల్లు మేం కష్టపడి కట్టుకున్నం అంటే లేదు.. మీరిక్కడ ఉంటరా.. బయటకు వెళ్లిపోతరా.. మీ ఇల్లు కూల్చేస్తమన్నారు. ప్రెగ్నెంట్ అని చెప్పిన కూడా మమ్మల్ని రూమ్‌ల్లో పెట్టి తాళం వేసి బయటకు రాకుండా చేసి.. మీరు లోపే ఉండండి.. లేదంటే మూసీ పేరు మీద మీ ఇల్లు కూలగొట్టేస్తమని అన్నరు. అప్పుడు సుధీర్ అన్న మా దగ్గరకు వచ్చి మాకు భరోసా ఇచ్చిండు. మమ్మల్ని ఆదుకుంటా అని చెప్పిండు అంటూ కన్నీరు పెట్టుకున్నాడు.నా భార్య గర్భిణి సార్ అని వేడుకున్నా కూడా ఇల్లు కూల్చేస్తామని అన్నారు. అధికారులు నన్ను మెడలు పట్టుకొని బయటకు వెళ్లగొట్టారు. సొంత ఇల్లును కూల్చేస్తామని అంటే గర్భిణీ అయిన నా భార్యను కిరాయి ఇంట్లో పెట్టిన. అన్ని అనుమతులు ఉన్నా కూడా నా ఇంటిని కూల్చేస్తామని అన్నారు. అందుకే పెట్రోల్ పోసుకున్నానంటూ కేటీఆర్ దగ్గర మూసీ బాధితుడు కన్నీటి పర్యంతమయ్యాడు.గత కేసీఆర్ ప్రభుత్వంలో మూసీ సుందరీకరణలో భాగంగా నిర్మించిన నాగోల్ ల్యూని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, సుదీర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, కాలేరు వెంకటేష్, ఎమ్మెల్సీ వాణి దేవి ఇతర నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు బాధితులతో మాట్లాడారు. ఓ అవ్వ తన ఆవేదనను వ్యక్తం చేసింది. నేను కూడా మూసీ బాధితురాలినే.. మొదటిసారి హైడ్రా వచ్చినప్పుడు నా కోడలు నిండు గర్భిణీ. అయినా బయట నిలబెట్టి.. నాకు గుండె దడ ఉండేది. నేను ఇళ్లల్ల పనిచేసుకునేదాన్ని. మా ఆయన 30 ఏళ్ల కిందట చచ్చిపోయిండు. నాకు పెళ్లి కావాల్సిన పిల్ల ఉంది. ఇప్పుడు ఇల్లు కూలుస్తానంటే నేను ఎలా ఓర్చుకునేది.

# నాగర్ కర్నూల్ జిల్లా ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ IHRO కొత్త కమిటీ ఏర్పాటు





**నాగర్ కర్నూల్ జిల్లా: భవిష్యత్ ప్రజా పాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ జిల్లా కమిటీ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ వీ ణ అఫ్జల్ తెలంగాణ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆవంచ సాల్వా చారి ఆధ్వర్యంలో గురువారం రోజు హైదరాబాద్ బంజారాహిల్స్ హెడ్ ఆఫీస్ లో జిల్లా అధ్యక్షులు మంగి ఆంజనేయులు ఉపాధ్యక్షులు వర్కాల భాను ప్రకాష్ మరియు కమిటీ బాడీని ఎన్నుకోవడం జరిగింది. వీరందరికీ నియామక పత్రాలు అందజేయడం జరిగింది అనంతరం తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ వీణ అఫ్జల్ మరియు స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అవంచ సాల్వాచారికి కొత్తగా ఏర్పాటు అయిన కమిటీ సభ్యులు హైదరాబాద్ బంజారాహిల్స్ హెడ్ ఆఫీస్ లో వీరికి శాలువాతో సత్కరించి హర్షం వ్యక్తపరిచారుమానవ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం మరియు ప్రజల హక్కుల కోసం పనిచేయడమే ×ఎ=ా సంస్థ ప్రధాన లక్ష్యమని కమిటీ సభ్యులు అన్నారు సందర్భంగా కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు జిల్లాలో ప్రజలకు మానవ హక్కులపై అవగాహన కల్పించడం, అన్యాయం ఎదుర్కొంటున్న వారికి సహాయం చేయడం, సమాజంలో సమానత్వం మరియు న్యాయం సాధించడానికి కృషి చేయాలని నిర్ణయించుకున్నారు.ఈ సందర్భంగా కొత్తగా ఏర్పాటైన “నాగర్ కర్నూల్ జిల్లాలో మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తూ, ప్రజలకు సేవ చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని అని తెలిపారు.ఈ కార్యక్రమానికి సంస్థ సభ్యులు మరియు స్థానిక ప్రముఖులు హాజరై కొత్త కమిటీకి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ ఎండి అఫ్జల్ గారు ఆవంచ సాల్వాచారికి పర్సనల్ డైరీ జ్ఞాపకంగా అందజేశారు